
ఆంధ్రసచిత్రవారపత్రిక

31-10-75
60 పైసలు







మీ బిడ్డకు 3 నెలలు నిండాయా?
3 నెలలు నిండిన మీ బిడ్డలను కేవలం పాలతోటే సరిపెట్టేయకండి; వాళ్ళకి బలమైన రక్తం కోసం, ఐరన్ తో నిండిన శక్తినిచ్చే (ఘన) ఆహారం అవసరం—అని డాక్టర్లు అంటున్నారు:
ఫారెక్స్‌ను ఇవ్వండి
ఇది ఐరన్ తో నిండినదే కాక, శక్తినిచ్చే (ఘన) ఆహారం కూడా!
ఒక్క ఫారెక్స్ మాత్రమే మీ బిడ్డ పెరుగుదలను బట్టి, అవసరమైన ఆహార పదార్థాలను బిడ్డకు అందివ్వడంలో మీకు తోడ్పడుతుంది.
పెరుగుతూన్న మీ బిడ్డకి ఫారెక్స్ ఏమేమి యిస్తుందో చూడండి:
CMGF-46-234 TEL
Glaxo
FAREX
Baby's first solid food for all-round growth
ఫారెక్స్
3 నెలలు దాటినప్పటినుంచి సంపూర్ణమైన పెరుగుదలకు మీ బిడ్డయొక్క మొట్టమొదటి ఘన ఆహారం.
గ్లాక్సో

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు.17.

దేవి పిలు REGD.
వాడండి ముఖ్యంగా అలసటమైన,
క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన,
లేక ఆగిపోయినబహిష్టకు
SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21

అద్భుతమైన హోమ్ సినిమా
ప్రొజక్టరును పొందండి !



ఉచితంగా ఫిలిం మార్చుకొనవచ్చును

మీ అభిమాన సినీ తారలను, రంగులలో శృంగార, హాస్యదృశ్యాలలోను, ముష్టియుద్ధాలు కార్టూన్లు 4' × 3' స్క్రీన్‌పై ప్రదర్శించి ఆనందించండి. ఉత్సవాలు, ప్రదర్శనలలో సినిమా వేసి బాగా డబ్బుగడించండి. సూపర్ స్పెషల్ ప్రొజక్టరు ధర రు. **55** లు. 65 అడుగుల ఫిలిను, స్క్రీన్, ఫిల్ముజాబితా ఉచితంగా యివ్వబడును. (పోస్టేజి పాకింగురు. 10—) ప్రత్యేక సౌకర్యం. ఆదనంగా 65 అడుగుల ఫిలిం 10 — త్వరగా ఆర్డరుపంపండి.

AMERICAN HOME CINEMA,
2202, Dharmapura, DELHI-6

ఉత్తరాలు

అట్టమీద బొమ్మ

మురిపించే ముద్దుల బంతి
నటనలో చేమంతి
అభిమానులకు నూత్న కాంతి
ముఖచిత్రం జయంతి.
ఆసక్తికరమైన కథలు.
మనోల్లాసాన్ని కలిగించే సీరియల్స్.
విజ్ఞానం, వినోదానికి మొదటిమెట్టు.
ప్రయోజనాత్మకమైన శీర్షికలకు పుట్టినిల్లు.
అందచందాలతో వెలువడే మీ (మా) పత్రిక
ఆంధ్ర సచిత్ర వారపత్రిక.

సిరికొండ వెంకటేశం (కరీంనగర్)

* * *

26.9.75 సంచికనుండి అభిమాన వారపత్రిక విదేశీ పత్రికల గెటప్‌తో వెలువడుతోంది. కాని పత్రిక పేరు, తేది, వెల రంగుల్లో కనుమరుగై పోతున్నాయి. నీలిరంగుపై ముదురు ఆకుపచ్చ రంగుతో పత్రిక పేరు రాయిస్తే ఇంకా ఎంతో బావుండేది. విలువయిన రంగులతోపాటు కవరు పేపరు నాణ్యమైనది వాడితే బావుంటుంది.

కె. రాజేశ్ రెడ్డి (సూర్యాపేట)

* * *

10.10.75 నాడు వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా బాగా ఉన్నందుకు మేము సంతోషించినాము. ముఖచిత్రం "సౌందర్య"గా శోభన్ చాల అందముగా ఉన్నది. "చుట్టు సిరి కంచె" "శ్రీమతి" కథలు కూడ చాలా బాగా ఉన్నవి. డాక్టరు సలహాలు కూడా మాకు చాలా విషయములు తెలియపరచినందులకు అభినందించు చున్నాము. అనంతశంకర్ (నిజాంబాద్)

సీరియల్

మా అభిమాన ఆంధ్రపత్రిక చక్కని సీరియల్స్‌తో ముస్తాబై వచ్చి మా చేతులను అలంకరించుకుంది. రాగవీచికలు సీరియల్ ముగింపు చాలా బాగుంది. ఈ సీరియల్ రచయితగారికి నా కృతజ్ఞతలను తెలుపుకుంటున్నారు.

'గాజువేడ' సీరియల్ చాలా ఇంటరెస్టింగ్‌గా నడుస్తూంది. ప్రభాకర్ వంటి ఉత్తముడ్ని ఉష అర్థము చేసుకోలేకపోయిందంటే ఉషవెంత మూర్ఖురాలు లోకంలో మరెక్కడ ఉండదనిపిస్తుంది. డబ్బు పంపించేస్తే తన ఋణం తీరిపోయిందనుకుంటుంది ఉష. ఉషను ఆ సమయంలో నా ఎదుటే ఉంటే గొంతు నులిమి చంపేసేవాడిని. ఉష ఇంత మూర్ఖంగా ఎందుకు ప్రవర్తిస్తుందో అర్థమగుటలేదు? ఏదీ ఏమైనా గాజువేడ సీరియల్‌ను రచయిత్రి సుఖాంతం చేయాలని కోరుతున్నాను.

ఎస్. బాబి, (అనకాపల్లి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)
శుక్రవారం : 31–10–'75
రాక్షసనామసం. ఆశ్వయుజమాస బ. ఏకాదశి
సంపుటము : 69 సంచిక : 8

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సర చందా – రు. 33–80
ఆరుమాసాల చందా – రు. 16–90
విడిప్రతి వెల 60 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003.

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ:
నటి లత

కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :

మనలో మాట


రచయితలు, పాఠకులూ ఎదురు చూస్తున్న దీపావళి చిన్న సీరియల్ కథ-పోటీ ఫలితాలు పై సంచికలో వెల్లడి కాగలవని అనుకుంటున్నాము. దీపావళి సంచికకు రచనలు పంపే గడువు తీరిపోయింది. కనుక యిక బొమ్మలు, గేయాలు మొదలైనవి ప్రత్యేక సంచికకు పంపవద్దని మనవి చేస్తున్నాము.

* * *

వర్ధమాన రచయిత్రి కుమారి గౌరీదేవి గారి కథలు రేడియోలో 15 దాకా ప్రసారమైనాయి. వివిధ పత్రికలలో ప్రచురితమైనాయి. తల్లిదండ్రుల



ప్రోత్సాహంతో కథలు రాస్తున్న యీమె బి.కామ్. పట్టభద్రురాలు. జననం 1956. పోయినేడాది దీపావళికి ఆంధ్ర మహిళా సభవారు ఏర్పాటు చేసిన రచయిత్రుల సమావేశంలో యీమె పాల్గొన్నారు. "సంస్కృత వాసవదత్త"ను తెనుగులో నృత్య నాటికగా రూపొందించినందుకు యీమె ఎన్నో ప్రశంసలు–బహుమతులుకూడా అందుకున్నారు. కొన్ని సంస్థలు నిర్వహించిన కథల పోటీలో వీరికి ప్రథమ బహుమతులు కూడా వచ్చాయి. "గెలుపు నాదే" హైదరాబాద్‌లో వుంటున్న యీ యువ రచయిత్రి తొలి సీరియల్ రచన. *



మధుమూర్తి :

నేను పెళ్ళిచూపుల కెళ్తున్నానన్న వార్త కాలేజీకి ఎలా పాకిందో తెలియదు. కాలేజీ అంతా ఆశ్చర్యంతో కనుబొమ్మల్ని పైకెత్తింది. నేను ఆజన్మ బ్రహ్మచారిగా వుండిపోతానని అందరి నమ్మకం. అందుకు వాళ్ళకు రకరకాల కారణాలు వుండవచ్చు.

స్టేట్‌వేల్యూయేషన్

కప్పగంతుల మల్లికార్జునరావు

యిన్నేళ్ళుగా నేను పెళ్ళిచూపులకు అంగీకరించనిమాట వాస్తవమే. కాని పెళ్ళి చేసుకోవాలన్న కోరిక లేకకాదు. పెళ్ళిచూపుల తతంగాన్ని వో వ్యతయాగంకింద భావించటం యిష్టంలేక.

నిజానికి నాకూ పెళ్ళిచేసుకోవాలని వుంది. కాని నా అభిరుచులకు అనువైన అమ్మాయిని యెన్నుకోవటం?

చిన్నతనంనుంచి నాకు పుస్తకాం పురుగన్న పేరువుంది. ఆడపిల్లలవైపు కన్నెత్తి చూడని మోటక బ్రహ్మచారినని చుట్టాలు చెప్పుకొనేవారు.

చదువైపోయాక యూనివర్సిటీలో లెక్చరర్. విద్యార్థి విద్యార్థినులకు అతిసన్నిహితంగా నడుచుకోవాల్సిన బాధ్యతగల ఉద్యోగం. అందేత ఆడవాళ్ళని పరిశీలించి తెలుసుకోవాల్సిన అవసరం కలిగింది.

అయినా నాకు నచ్చిన విధంగా నేను నా భార్యకోసం అన్వేషించలేకపోయాను.

పెళ్ళిచూపుల్లో అనవసరపు మర్యాదలు తప్పవని ముందేచెప్పాను. అయినా ఆ యిటీల ప్రకారమే అన్నీ జరిగేయి.

'అమ్మాయ్ వనజా యిలా రావమ్మా సారి'

పైలట్ పోస్ట్‌లా అమ్మా నాన్నా ముందుగా వచ్చారు. అప్పటినుంచి యీ పెళ్ళి కుదిరిపోతుందన్న ధీమాగా వున్నారు. అంత అందంగావున్న ఆ పిల్లకు నేను నచ్చుతానా అన్న నా ప్రశ్నను వాళ్ళు ఖాతరు చేయలేదు.

ఆ అమ్మాయి యింకా పెళ్ళిచూపుల రంగస్థలంపైకి రాలేదు. నాకా వాతావరణం కృత్రిమంగా వుంది. మనసులో అసహనం పెరిగిపోతోంది. అమ్మా నాన్నల ఆనందానికి అడ్డం లేకుండావుంది. కొడుకును గురించిన గొప్పలు చెప్పుకొంటున్నారు.

'నమస్కారమండీ.'

లోపల్నించి వచ్చి ఎదురు కుర్చీలో కూర్చోబోతున్న వనజను చూచాను. అదేసమయంలో ఆమె నావైపు చూచింది.

వనజ! యీమె! యీమేనా?

ఆశ్చర్యం-ఆనందం-విచారం — యింకా ఎన్నెన్నో భావాల సమ్మేళనం!

'ఏరా?' నా మొహంలో మారుతున్న భావాల్ని కనిపెట్టి అన్నాడు నాన్న.

కాని నాన్న మాటకు జవాబుచెప్పే స్థితిలో లేను నేను. దాదాపు సంవత్సరం క్రితం యూనివర్సిటీలో చూచిన దృశ్యాలే నా కళ్లముందు తిరుగుతున్నాయి!

* * *

విద్యార్థుల సమాధాన పత్రాలతో కుస్తీపట్లు పట్టి అలసిపోయి కాన్వొకేషన్ హాలు నుంచి బయటకొచ్చాము.

'యివాళ కేంటిన్‌కు వద్దు. ఏదన్నా మెస్‌కెళ్దాం' అన్నాడు సుబ్బారావు.

కేంటిన్‌లో భోజనం బాగుండదని కాదు. కాని మొదటిరోజు సినిమా టిక్కెట్లు కోసం, ఏడుకొండల వాడి ధర్మసంకోసం, కంట్రోలు వస్తువుల కోసం, క్యూలో నిల్చొని కుమ్ములాడు కొన్నట్లు అక్కడ భోజనం కోసం పాట్లు పడాలి.

'నాగార్జున కెళ్దాం. త్వరగా నాలుగు మెతుకులు కొరికి పేపర్ల మీద పడొచ్చు.'

నల్గురం కల్సి నడుస్తున్నాం. మెస్‌లో సీట్లు చిక్కుతాయో లేదో అన్న ఆదుర్దా కొద్దీ అప్పటికే కొందరు పరుగులెడుతున్నారు.

ఆర్ట్స్ కాలేజీ బిల్డింగ్ వెనుక వైపు దట్టంగ నవ్వుటి గుంత మామిడి చెట్లు. ఆ చెట్ల మధ్య వో చిన్న బండరాతి మీద వనసుందరిలా వో అమ్మాయి కూర్చొని వుంది. ఆమె కాళ్ళదగ్గర అల్లంత దూరంలో నలుగురు యువకులు నేలకు జారగిలబడి కూర్చున్నారు. ఆమె ఏదో చెప్తుంది. వాళ్ళు నవ్వుతూ చప్పట్లు కొడుతున్నారు.

ఒక్క నిముషం ఆమెను చూస్తూ నిల్చుండిపోయాను. ఆమెది వర్ణనకు అతీతమైన సౌందర్యం. అయినా నన్నాకర్షించింది ఆమె బాహ్య సౌందర్యమే కాదు. ఆమె కూర్చున్న విధానంలో అంతులేని ఠీవి వుంది. ఆమెనలా చూస్తుంటే నాకు అలనాటి ఢిల్లీరాణి సుల్తానా రజియా, యీ నాటి యిందిరాగాంధీ గుర్తుకొచ్చా రెందుకో.

కాని అంతలోనే అది పవిత్రమైన కాలేజీ ఆవరణ అని, పదిమంది పిల్లలు, పెద్దలు మసలే చోటు అని గుర్తు కొచ్చింది. విచ్చలవిడిగా తిరిగే స్త్రీలంటే నాకు గౌరవంలేదు. ఆమె మానసిక వికృతత్వాన్ని వూహించుకోలేక పోయాను.

'ఏంటైనా మనం లెక్చరర్లం మూర్తీ — ప్రొఫెషనల్ డిగ్నిటీ మెయింటైన్ చెయ్యాలి. వద పద. ఎవరన్నా చూస్తే బాగుండదు.'

సుబ్బారావుతో ఆ మాటలు చెప్పించుకోవాల్సి వచ్చినందుకు చింతించి లాభం ఏమిటి ?

భోజనం ముగించుకొని వచ్చేటప్పుడు అనుకోకుండానే నా దృష్టి ఆమె వైపు వెళ్ళింది. అదే సమయంలో ఆమె నా వైపు చూసింది. ఆ చూపులో— ఓహో...ఆమె కళ్ళు అకస్మాత్తుగా వెలిగిపోసాగేయి. క్షణం తర్వాత తల వంచుకుంది.

తలవంచుకుని ఏమన్నదో ఏమో నలుగురు కుర్రాళ్ళూ నావైపు చూచి ఫక్కున నవ్వేరు.

మొదటి చూపులో ఆమె పట్ల ఏర్పరచుకొన్న సద్భావం ఏమైనా వుంటే అది కాస్తా ఆ క్షణంలో హరించుకుపోయి వుండాలి.

కాని చిత్రం! ఆమె నన్ను యింకా యింకా ఆకర్షిస్తూనే వుందనుకోటానికి ఎన్నో గంటలు పట్టలేదు.

యీ పేపర్లు దిద్దటమనే మహా యజ్ఞాని ఋత్వికులుగా వచ్చిన సాహితీ మిత్రులు కొందరు, ఆ సాయంకాలం ఆ వూళ్ళోని వో సాహితీ బంధువు యింటికి వెళ్దామనుకొన్నాం.

కాని నేను దిద్దాల్సిన పేపర్ల కోటా ఎంతకీ పూర్తికావటంలేదు. రాసిందే రాసి రాసి పేజీలు నింపేసి చరిత్ర పునరావృత మంటే ఏమిటో అక్షరాలా నిరూపిస్తున్నారు విద్యార్థులు.

'స్పాట్ వేల్యుయేషన్ టెక్నిక్ యింకా అలవాటు పడకపోతే ఎలాగండీ గురువుగారూ? లాగేయండి' అంటూ తొందర పెట్టేడు మోహన్‌రావు అతను విప్లవకవి.

మోహన్‌రావు టెక్నిక్ నాకు తెల్సు. అతను అక్షరాలు చదవడు. కాగితాల బరువు చూచి విషయాన్ని తూస్తాడు. ఎర్ర 'టిక్కులు' కొట్టి, మార్కులు వడేస్తాడు.

. 'బెనిఫిట్ ఆఫ్ డౌట్ విద్యార్థులకిస్తాను గనుక పాసుమార్కులకు ఢోకాలేదు. ఫస్టు క్లాసు పేపరు పొరపాటున వుంటే, అది అల్లంత దూరంలో వుండగానే వాసన చూచి పట్టేస్తాను.'

యీ టెక్నిక్ ఫస్టుక్లాస్ విద్యార్థుల్ని బలిగొనే అవకాశంవుంది. ఫెయిల్ కావల్సిన వాళ్ళని ముప్పై అయిదు మార్కుల్లోకి తోస్తుంది. అందుకే యీ టెక్నిక్‌కు నేను చాలా దూరం.

చిన్నగా పని పూర్తయిందనిపించాను. బద్ధకంగా వొళ్ళు విరుచుకొంటూ ఎదురుగ్గా వెర్రి ఆనందంతో గంతులేస్తున్న సముద్రం వైపు చూచాను.

సాహితీ మిత్రులతోపాటు ఆకాశంలో మబ్బులుకూడా పోగయ్యాయి.

విద్యార్థులు రాసిన మూస సమాధానాలతో విసిగిపోయి అలసటవచ్చినప్పుడు యీ మూడు రోజులుగా సేదదీర్చి వూరటిస్తున్నది ఆ సముద్రమే. కాన్వొకేషన్ హాల్లో నేను కూర్చున్న కుర్చీలోనుంచి తలెత్తి చూస్తే చాలు. ఎగిరెగిరిపడే అందమైన కెరటాలు — తెల్లటి నురుగు — ఆ పైన మోడరన్ పెయింటింగ్‌లా మబ్బు తునకల సముదా



హాలు ... ఎప్పుడూ అలాగే చూస్తూ గార్చుండిపోవాలన్న అనుభూతి!

కాని యిప్పటి ఆ సముద్రపు అందాన్ని గాటల్లోకి మలచటం అసాధ్యం. ఎన్నో ఏళ్ల డబాటు తర్వాత ఏకమవుతున్న భార్యా ర్తల్లా, ఆకాశంలో మబ్బులు, సముద్రపు లలు ఏకం కావటానికి తపిస్తున్నాయి. ఎగి గిరి పడుతున్నాయి.

ఉన్నట్లుండి వర్షం ప్రారంభమయింది. ంంతింతేసి చినుకులు. 'వెచ్చగా టీ స్టిద్దాం పదండి' వరండాలో టీ కొట్టు రేమంతా.

వర్షం అప్పటికే ఉధృతమయింది. కాన్వొ షన్ హాలు కట్టి అయిదేళ్లు కాలేదు. వర్షా ః హాల్లోపల చిన్న చిన్న సరస్సులేర్పడ్డాయి. స్టర్లు సరస్సులకు స్థలంయిచ్చి వొడ్డులకి

స్పాట్ వేల్యుయేషన్

తప్పుకొని చేపలుపట్టే వాళ్లలా కాగితాల కట్టల్తో కూర్చొనివున్నారు.

అందమైన ప్రకృతిని చూచినప్పుడు కవిత్వం గుర్తుకురాలేదు మోహనరావుకి. వేడి వేడి టీ మీదికి మనసు మళ్లింది. కాని అంత పెద్ద హాలు యింతోటి వర్షానికే కురవటంతో, అతని రక్తం మరిగే టీలాగే మారిందేమో కవిత్వం మొదలుపెట్టేడు.

"రూపాయలు – రూపాయలు
కోట్ల కోట్ల రూపాయలు
పేదల కన్నీళ్లు కరిగించి
అందంగా అచ్చేసిన రూపాయలు
కంట్రాక్టర్ల చేతుల్లో పడి
చిల్లులు పడ్డాయ్ –
మానభంగాన్ని పొందిన మగువలా
కన్నీళ్లు కారుస్తూ
కవోష్ణ రుధిరాన్ని చిమ్మేస్తున్నాయ్
విప్లవం విప్లవం అంటూ వెన్ను తట్టి
పిలుస్తున్నాయ్"


మోహన్‌రావు కవిత్వంలో భావం నాకు నచ్చవచ్చు. కాని అది కవిత్వం అనుకోవాలంటే మనసు అంగీకరించదు. అందుకే మౌనంగా నవ్వుకొన్నా.

'హియర్ హియర్'

నలుగురు యువకులు అతని దగ్గరి కొచ్చారు. వాళ్ల వెనుక ఆమె నెమ్మదిగా వచ్చింది.

యువకులు మోహన్‌రావుని పొగడ్తల జల్లులో తడిపేస్తున్నారు. నేను ఆమెను చూపుల్తో ముంచేస్తున్నాను. ఎంతచూడకూడ

కుటుంబము అంతటికి 2 ఫోస్‌ఫోమిన్ టానిక్కు వలన ఆరోగ్యము కలుగును




ఫోస్‌ఫోమిన్ ఐరన్

స్త్రీల కోసం ఐరన్ టానిక్

శరీరములో ఆరోగ్యమైన ఎర్రని రక్తం కోసం అదనంగా ఐరన్ సమకూర్చి, శరీరంలో ఐరన్ పాలు సరిగ్గా ఉండేందుకు తోడ్పడుతుంది. దీనిలో బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్స్ కూడా ఉన్నాయి. అవి మీలో ఆరోగ్యాన్ని పెంపొందించడమేగాక మీకు చురుకుదనాన్ని యిస్తాయి. అలసటను దూరం చేస్తాయి. స్త్రీల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రథమ టానిక్—ఫోస్‌ఫోమిన్ ఐరన్.

ఫోస్‌ఫోమిన్ విటమిన్

కుటుంబము అంతటికి విటమిన్ టానిక్



పండ్ల రుచిగల టానిక్. ఆహారాన్ని పూరించేందుకు మేలైనది. దీనిలో ముఖ్యమైన బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్లు ఉన్నాయి. అవి మీ కుటుంబానికంతటికీ ఆరోగ్యాన్ని, చురుకుదనాన్ని సమకూరుస్తాయి. కుటుంబంలోని వారందరూ మెచ్చే టానిక్— ఫోస్‌ఫోమిన్ విటమిన్

ఫోస్‌ఫోమిన్ టానిక్కులు: ఆకలిని, శక్తినీ అధికం చేస్తూ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి

®SQUIBB® SARABHAI CHEMICALS LTD. ®ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కులు రిజిస్టర్డ్ యూజర్లు ఎస్‌సిఎల్.

Shilpi SC-4A/75 tel

దనుకున్నా చూడకుండా వుండలేకపోయాను. నావైపు అదో రకంగా క్షణంమాత్రమే చూచి తలవంచుకొంది. ఆ క్షణం నా గుండెల్లో ప్రింట్ అయింది.

మరి మూడు రోజుల తర్వాత ఆమెను మళ్లీ సముద్రపొడ్డున చూచాను.

ఆరోజు సాహితీ మిత్రులమంతా కలిసి బీచికి వెళ్లాం. కాసేపు కాగితం కొరతను గురించి, తరిగిపోతున్న పత్రికల సైజు గురించి, మీరు రచనలు చేయొద్దు బాబూ అన్న సంపాదకుల విజ్ఞప్తులను గూర్చి ముందుముందు రానున్న పేరాగ్రాఫ్ కథల ధోరణులను గురించీ మాట్లాడి మాట్లాడీ మళ్లీ స్పాట్ వేల్యుయేషన్, పేపర్లు దిద్దే టెక్నిక్కులమీద పడ్డాం.

అప్పటికింకా బాగా చీకటి పడలేదు. సామాన్యుడి ఆశలా సూర్యుడింకా పశ్చిమాన తళుకు తళుకు మంటున్నాడు. పెరిగిపోతున్న ధరలకు మరిగిపోతున్న సామాన్యుడి మనసులా ఆకాశం ఎర్రరంగు పూసుకొంది.

అల్లంత దూరంలో చప్పట్లు ఈలలు...

దాదాపు పదిమంది స్టూడెంట్లు— మధ్యలో ఇద్దరు యువతులు. గ్రూపుగా కూర్చొని పాడుతున్నారు. యిద్దరమ్మాయిల్లో ఒకతె ఆ అమ్మాయే. అందరిమధ్య కూర్చొని వుంది. అదే ఠీవి. అదే దర్జా! అదే సొగసు— ఇసుకలో వయ్యారంగా జారిగిలబడి కూర్చొని జరుగుతున్న గోలతో సంబంధం లేనిదానిలా యిసుకలో గీతల్ని గీస్తోంది.

అయినా నా మనసెందుకో కలుక్కుమంది. పదిమంది మగాళ్లతో వో స్త్రీ బీచిలో షికారు చేయడం-పాటలు పాడటం— కేరింతలు కొట్టడం— నేను సహించలేని విషయాలు.

ఎవర్తో చెప్పాపెట్టకుండా అకస్మాత్తుగా లేచి వెళ్లిపోయాను.

రాత్రి బసలో వో మిత్రుడీ విషయాన్ని ప్రస్తావించి నేను మరీ 'సెన్సిటివ్' అన్నాక నిజమే అనిపించింది.

అవును. నే నెందుకింత సెన్సిటివ్ అయ్యాను? ఎవరో ఆడపిల్ల ఎందరు మగాళ్లతో తిరిగితే నాకేమిటి బాధ? ఎందుకు భరించలేకపోతున్నాను? యువతీ యువకులు కల్సి తిరగటమన్నది కొత్తేంకాదే? అన్ని కాలేజీలలో జరుగుతున్నదేనే? సర్వే సర్వత్రా చూస్తున్నదేనే...

ఆలోచించాను ఆలోచించాను. అపుడు నాకు అనుమానం వేసింది.

'నేనా అమ్మాయిని ప్రేమించటం లేదు కదా?'

* * *

వనజ :

నా పెళ్లి మానాన్నకో పెద్ద ప్రాబ్లమ్. ఆ ప్రాబ్లమ్‌ను సాల్వుచేసే శక్తి ఆయనకిప్పుడు లేదు. అయినా వూరుకోడు. పెళ్లి పెళ్లి అని వూరికే తాపత్రయపడిపోతాడు.

ఆడపిల్ల పెళ్లికి అందం, చదువు, గుణం క్వాలిఫికేషన్స్ అయినట్లయితే మా నాన్నకు నా పెళ్లి ప్రాబ్లం అయేదికాదు. అందం అంతంతమాత్రమే అయినా—చదువు లసలే లేకపోయినా ఇద్దరక్కయ్యలకి నాన్న సునాయాసంగా పెళ్లిళ్లు చేసిపారేశాడు. అల్లుళ్లని కొనేశాడు.

నాదగ్గరికొచ్చేసరికి ఆయన అదృష్టం వెనక్కి తిరిగింది. ఆరోగ్యము ఆయన్ను కాటేసింది.

అయినా నాన్న అపజయాన్ని అంగీకరించలేదు. స్కాలర్‌షిప్పు అవకాశంవచ్చి చేస్తున్న ఉద్యోగం మానేసి యమ్మే చదవటానికి నేను వాల్తేరు వెళ్లినా, ఆయన మాత్రం వొంటరిగా నా పెళ్లికోసం పోరాటం సాగిస్తూనే వున్నాడు.

కిరణ తోరణాలు

నేను కత్తిలా దూసుకొస్తాను
కాంతిని పండిస్తాను.
బిందువులా కురుస్తాను
సింధువునై వెలుగు పూవులనువిరుస్తాను.
నేను
తమస్సులో నుండి ఉషస్సులా
తపస్సులో నుండి కాంతి ధనుస్సులా పుట్టి
చినుకుగా సాగి సాగి
కణికనై
నాలోనుండి కోటి విద్యుద్వలయాలనూ,
సాంద్ర ద్యుతినిలయాలనూ
సృష్టిస్తాను,
పుట్టిస్తాను
"ఇంతకూ నువ్వెవరు —"
నేను నిప్పును — చీకటికి కనువిప్పును
నేను కిరణాన్ని 'బతుకు'వాకిట తోరణాన్ని.

— రామా చంద్రమౌళి

నాకు పెళ్లి చేసుకోవాలన్న కోరిక లేదనటం ఆత్మవంచనే అవుతుంది. కాని పెళ్లికొడుకుని కొనుక్కునే తాహతు మాకు లేదు. కాగా నన్ను పెళ్లి చేసుకొనే వ్యక్తి నేను పెట్టే కొన్ని కండిషన్స్‌కి అంగీకరించాలి.

వాల్తేరు వెళ్లినదగ్గరనుంచి విద్యార్జనతో పాటు అలాంటి వ్యక్తికోసం అన్వేషణ చేసుకో సాగేను.

అప్పుడే అతన్ని చూచాను. అతన్ని చూచిన ఆ క్షణంలో నా అందం జయించింది. అతని కళ్లల్లో నా అందంపట్ల ఆరాధన స్పష్టంగా కన్పించింది. కాని ఆ వెంటనే ఆయనలో మారిన భావాలు?

ఆ భావాలకు అర్థాన్ని నేను వూహించగలను. ఆ భావాలని అధిగమించి ఆయన్ని నా దగ్గరికి లాక్కునే శక్తి నా అందానికి వుందనే నా నమ్మకం.

కాని నా నమ్మకం వమ్ము అయింది. అంతగా నా అందాన్ని కళ్లతో ఆరాధించిన వ్యక్తి కనీసం వొక్కమాటన్నా మాట్లాడకుండా పని ముగించుకొని వాల్తేరు నుంచి వెళ్లిపోయాడు. ఆయనపట్ల గౌరవంతో ప్రేమతో నా మనసు నిండింది.

వచ్చే సంవత్సరం మళ్లీ రాడా! వస్తాడు— నా కోసం తప్పక వస్తాడన్న ఆశ!

ఆ ఆశతో రోజులు లెక్కపెడ్తుండగానే పెళ్లి చూపులకి రమ్మని కబురు! చిత్రమే!

పెళ్లి చూపులు నా కంగీకారంకాదు. మరొకరితో పెళ్లి నే నిప్పుడు వూహించలేను. అయినా నాన్న ఎంత కష్టపడ్తే యీ పెళ్లి చూపుల ఘట్టం వచ్చిందో నేనూహించగలను. ఎలాగూ యీ పెళ్లి జరిగేదికాదులే అన్న ధీమాతో నాన్న మనసు గాయపర్చటం యిష్టంలేక అంగీకరించాను.

వాల్తేరులో చూచిన అతన్నేతల్చుకుంటూ, పెళ్లి చూపులకొచ్చిన వాళ్లముందు కెళ్లేను.

కాని చిత్రం! పెళ్లికొడుకెవరో కాదు. అతనే... నా మనసులో ముద్ర వేసుకు కూర్చున్న అతనే!

నేను మనసులో వెతుక్కొంటున్న ఆ బంగారు తీగె చేతికి తగిలింది. అప్పటి నా మనోభావాల్ని వర్ణించటానికి మాటలేవీ?

* * *

మధుమూర్తి :

మొదటి చూపుల్లోనే ప్రేమించేసుకోటం, త్యాగాలు చేసుకొటం, యిలాంటివన్నీ సినిమా

సంఘటన అనుకొంటుండేవాడిని. కాని నేను ఆ అమ్మాయిని ప్రేమించానన్నది తిరుగులేని సత్యం అన్న నమ్మకం నాకు త్వరలోనే కలిగింది. ఆ అమ్మాయి ప్రవర్తనను అసహ్యించుకొని ఎంతగా మర్చిపోదామనుకొన్నా ఆ అమ్మాయి అనుక్షణం గుర్తుకొస్తూనే వుంది!

ఆ అమ్మాయినే చూడటానికి పెళ్లి చూపులకి రావటం మరీ చిత్రం!

'అమ్మాయి ఫైనల్ యియర్ పరీక్షలు దగ్గరికొచ్చాయి. ఆ యమ్మె కాస్త అయిపోతే యిద్దరూ వొకే కాలేజీలో పనిచేస్తూ...'


కల్సి కాలేజీలో పనిచెయ్యటం బాగానే వుండోచ్చు. కాని ఆ అమ్మాయితో కల్సి కలకాలం కాపురం చేయటం సాధ్యమా?

కాలేజీల్లో అమ్మాయిలు సినిమాలు చూచి 'చీప్' నవలలు చదివి, నాగరికత వ్యామోహంలో పడి మగపిల్లలవెంట తిరిగి ఎలా చెడిపోతున్నారో నాకుతెల్సు ఆ వయసు— ఆ వ్యామోహం—ఆ లోకం—వో మత్తుమందు లాంటిది. ఆ నిషా తలకెక్కితే సంసారాలు కన్నీళ్ల కుండలవుతాయి. జీవితాలు పగిలిన గాజుపాత్ర లవుతాయి.

నేను కోరుకొనే భార్య అంత అందమైనది కాకపోయినా ఫర్వాలేదు. కాని అంతః సంస్కారణ, సౌందర్యం కలిగి వుండాలి.

'ఏరా? మాట్లాడవ్? పిల్ల నచ్చిందా?'

నాన్న ప్రశ్నకు సమాధానం నాదగ్గర లేదు. మాటమాత్రం చెప్పకుండా చివాలునలేచి



స్పాట్ వేల్యుయేషన్

బయటి కొచ్చేశాను!

*   *   *

వనజ :

అతన్నిచూచిన ఆనందం క్షణకాలమన్నా మిగల్లేదు. నన్నుచూచిన క్షణంనుంచి ఆయన మనసులో చెలరేగిన ఆలోచనల తుఫానును గమనిస్తూనేవున్నాను

అకస్మాత్తుగా వచ్చిన ఆ తుఫాను తాకిడికి తట్టుకోలేకనేమో ఆయన లేచిపోయాడు. నాన్న మంచంలో కూలిపోయాడు.

కాని నేను నిరాశపడలేదు. ఆయన నన్నింకా ప్రేమిస్తున్నాడు. కాగితం, కలం తీసుకొన్నాను.

శ్రీ ... గారికి ...

నమస్కారములు.

దీన్ని మీరు ప్రేమలేఖ అనుకొంటారో, అభ్యర్థనా పత్రం అనుకొంటారో నాకు తెలియదు. ఎలా అనుకున్నా యిదే నా మొదటి అనుభవం.

గత సంవత్సరం మీరు స్పాట్ వాల్యుయేషన్ కొచ్చినప్పుడు మనం ఒకర్నొకరం చూచుకొన్న అక్షణాన్ని నా హృదయం తనలో కలిపేసుకొంది. ప్రేమంటే ఏమిటో తెల్సుకొన్న మధురక్షణం అది నాకు.

మీరూ అక్షణంలోనే నన్ను ప్రేమించారు. కాని ఆనాడు—ఆ తర్వాతకూడా నన్ను మీరు చూచిన పరిస్థితి – మీలో సంఘర్షణను రేపింది. అందుకే ఏ పరిస్థితుల్లో ఎందుకు నేనలా ప్రవర్తించవలసి వచ్చిందీ చెప్పుకోవాల్సిన అవసరం ఏర్పడింది. నిజానికి మీకు తప్ప ఎవరిముందు నిలబడి నేను సంజాయిషీ యివ్వను.

సార్ ...

ఆడపిల్లలంటే అబ్బాయిలకు చులకన. పేర్లు పెట్టడం, పోజులు కొట్టడం, వెనకబడి వెకిలివేషాలు వెయ్యటం హీరోయిజం అయింది. అందుకు అబ్బాయిలననీ లాభం లేదు. అలాంటి అవకాశాన్ని అబ్బాయిల కిచ్చిన అమ్మాయిలననాలి.

అందులోనూ ఆడపిల్ల అందమైనదైతే మరీ ఎగబడి చస్తారీ విద్యార్థులు. రైల్లో సీట్‌కోసం ఎగబడి కుమ్ములాడుకొన్నట్లు, ఆ పిల్ల పరిచయం కోసం పోటీలుపడి అల్లరి చేస్తారు. కవ్విస్తారు. స్కేండల్స్ సృష్టిస్తారు. ఏమాత్రం అవకాశం చిక్కినా ఆడపిల్ల మానాన్నే మింగేస్తారు. ఆమె యవ్వనాన్ని చెరుకురసాన్ని జుర్రినట్లు జుర్రేస్తారు.

ఎవరు రక్షిస్తారీ ఆడపిల్లల్ని? రాళ్లు రువ్వేవాళ్లేకాని రక్షించేవారెవరూ లేరు ఆడపిల్ల తనని తానే రక్షించుకోవాలి.

నా అందం మిమ్మల్ని ఆకర్షించినట్లే అందర్ని ఆకర్షిస్తుంది. కాని అందరు నన్నాకర్షించలేరుగా మీలాగా? అయినా నన్ను నేను రక్షించుకోవాలంటే అందరికీ దూరంగా జరగటం మంచిదికాదు. దగ్గరికెళ్లటం తెలివైన పని అని నేను నమ్మేను — నమ్ముతున్నాను.

మీకు తెల్సో లేదో కాని సార్—యీనాటి విద్యార్థుల్లో చాలా మంది పిరికివాళ్లు. ఆడది తల వంచుకొని దూరంగా జరిగిపోయినంత సేపే వాళ్లు తమ పరాక్రమాలని ప్రదర్శించేది. ఆడది తల ఎత్తిచూస్తే తలలు దించేసుకొంటారు. పన్నెత్తి పలకరిస్తే పరవశంతో మాటలు రాని మూగవాళ్లవుతారు.

నా అందం నాకు గొప్ప శత్రువు. అందుకే నా చుట్టూ తిరిగే దీపం పురుగుల్లాంటి అభిమానులతో కోట కట్టుకున్నాను. వాళ్లు నానుంచి ఆశించేది—వాళ్లతో మాట్లాడటం—వాళ్ల తెలివితక్కువను, వెకిలి వేషాలను సహించటం మాత్రమే. అది వాళ్లకో గొప్ప. నా మాటే వాళ్లకో వరం. అందుకు నేను పొందే ప్రతిఫలం ఏమిటో తెల్సా సార్? నా మీద యీగ వాలనివ్వరు. నేనేంచెప్తే అది చేస్తారు.

స్త్రీ తన వందేళ్ల జీవితాన్ని సుఖంగా, అర్థవంతంగా గడపాలంటే శీలం ముఖ్యమని నాకు తెల్సు. ఆ శీలాన్ని చెక్కు చెదరనివ్వను. నా బాహ్య ప్రవర్తనను చూచి అపార్థం చేసుకొని అసహ్యించుకునే యీ సంఘంలోని సభ్యులెవరూ నా రక్షణ బాధ్యతను తీసుకోనప్పుడు నేనేం చెయ్యాలి?

యీ లాంటి పరిస్థితిలో మీరు మనసారా ప్రేమించిన నన్ను, నా ప్రవర్తనను 'స్పాట్ వేల్యుయేషన్, చేయటం ధర్మం కాదనుకొంటా. ఫస్ట్‌క్లాస్ రావాల్సిన విద్యార్థికి ముప్పై మార్కులేసి ఫెయిల్ చేయటం ఏం బావ్యం సార్? మళ్లీ త్వరలో స్పాట్ వేల్యుయేషన్ కొస్తారుగా? అందాకా మీ నిర్ణయాన్ని వాయిదా వేయగలిగితే ప్రేమకు కత్తిపోట్లు వుండవని, ప్రేమ పూల రథాన్నెక్కి పూరేగుతుందన్న నమ్మకం

నాకుంది. ఆలోచిస్తారన్న ఆశతో—వనజ".

భర్త కావాలనుకొంటున్న పురుషుడికి ఆడపిల్ల యిలా వుత్తరం రాయటం ప్రేమ లేఖ రాయటంకన్నా ఘోరంగా కన్పించవచ్చు లోకానికి. కాని యీ లోకాన్ని నేను 'కేర్' చెయ్యను,

ఉత్తరం రాసేక వొకటికి రెండుసార్లు చదువుకొన్నాను. ఆయన ఆ వుత్తరాన్ని అందుకొన్నాడన్న కబురు విన్నాక తృప్తిగా వూపిరి పీల్చేను!!

* * *

మధుమూర్తి :

సత్రయాగం మళ్లీ ప్రారంభమయింది. విద్యార్థులు కష్టపడో పడకో వ్రాసిన కట్టల కట్టల కాగితాలమీద వేల వేల టిక్కులు కుప్పలు కుప్పలుగా పడిపోతున్నాయి. మార్కుల జూదం మహాజోరుగా సాగుతోంది కాన్వొకేషన్ హాల్లో.

ఒక మిత్రుడు పుణ్యమా అని కొత్తగా కట్టిన 'రీసెర్చ్ స్కాలర్స్' హాస్టల్లో రూము సంపాదించా. బిఛాణా పర్చి వసతులు వెతుక్కొంటున్నా. రూము బాగానే వుంది. కాని ఫేనులేదు. మంచంలేదు. ఎలాగా అనుకుంటుండగా 'నమస్కారమండీ' అన్న నాలుగు గొంతులు విన్పించాయి.

'మిస్ వనజ పంపించారండీ. ఆమె ఫ్రెండ్సుమి' అంటూ నలుగురూ పరిచయం చేసుకొన్నారు. అందులో వొకతను స్టూడెంట్ యూనియన్ కార్యదర్శి. రెండో వాడు ప్రత్యర్థి వర్గ నాయకుడు. మూడో వాడు ప్రముఖ క్రీడాకారుడు, నాలుగోవాడు నటుడు. విప్లవ కవినని వర్ణించుకొన్నాడు.

నలుగురూ పోటీపడి వనజ తెలివితేటల్ని, ప్రజ్ఞాప్రాభవాల్ని పొగిడేరు. వెళ్తూ వెళ్తూ సాయంకాలానికి ఫేన్, మడత మంచం పంపుతామని చెప్పివెళ్లేరు. రకరకాల రీతుల్లో వెలిబుచ్చిన నా అభ్యంతరాలవల్ల లాభంలేకపోయింది.

వనజ మీద కోపం వచ్చింది. ఆమె అభ్యర్థనను మన్నించినందుకు యిది నాకు దండనా? లేక నన్ను లొంగ తీసుకోటానికి లంచమా?

మూడు రోజులతర్వాత కాని వనజ కన్పించలేదు.

నాలుగోరోజు సాయంత్రం కాంటిన్ నుంచి వస్తుంటే 'లా' కాలేజీ లాన్సులో విద్యార్థి విద్యార్థినుల మధ్య ఏదో చర్చిస్తూ కన్పించింది.

నన్ను చూచి నమస్కరిస్తూ దగ్గరికొచ్చింది. ఏం మాట్లాడాలో తోచలేదు.

'యీ నాలుగు రోజులుగా హాస్టల్లో గొడవ వొకటి వచ్చిపడిందండీ' అంటూ హాస్టల్లో జరిగిన వో సంఘటన చెప్పింది. ఆ సంఘటన అప్పటికే కేంపస్‌లో తీవ్రసంచలనాన్ని కల్గించింది. నేనూ అంతకు ముందే విన్నాను.

యింతలో వైస్ ఛాన్సలర్ బంగాళాకొచ్చినట్లు కబురొచ్చింది. విద్యార్థినులంతా వనజ నాయకత్వంలో కదిలేరు. వాళ్ల కల్లంత దూరంలో బాడీగార్డ్సులాగా విద్యార్థులు కొందరు నడిచేరు. చిత్రం చూడటాని కెళ్తున్న కొందరు లెక్చరర్లతోపాటు నేనూ వెళ్లేను.

వైస్ ఛాన్సలర్‌తో వనజ స్త్రీజాతి తరపున, వారికి జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలంటూ తీవ్రంగా వాదించింది. చివరకి వైస్ ఛాన్సలర్ విద్యార్థినుల కోరికల్ని తీరుస్తానని హామీ యిచ్చారు. వైస్ ఛాన్సలర్ నుంచేకాదు విద్యార్థి విద్యార్థినుల నుంచి కూడా వనజ అభినందనల నందుకొంది.

మరుసటి రోజు మధ్యాహ్నం తిండికి వెళ్తున్నా. 'మాస్టారూ' అన్న పిలుపు. కొందరు యువకుల్ని వెంటేసుకొని వనజ!

'నన్ను చూడటానికి పెళ్లి చూపుల కొచ్చారని చెప్పేనే ఆ లెక్చరర్‌గారు' నన్ను వాళ్లకి పరిచయం చేసిన విధానం అది.


ఆ విద్యార్థులు అసూయపడ్తారనుకొన్నా. వనజను అసహ్యించుకొని అల్లరి పెడ్తారనుకున్నా.

కాని ఆ విద్యార్థులు యీ వార్త విన్నాకే నన్ను మరింత గౌరవంగా చూచారు. మా యిద్దరికీ పెళ్లి కావాలన్న వాంఛను వెలిబుచ్చారు.

ఆ తర్వాత కన్పించినప్పుడల్లా పక్కనున్న విద్యార్థులకు విద్యార్థినులకు అందరికీ అలాగే పరిచయం చేసింది.

'పబ్లిక్ ప్లేసులో వొంటరిగా వో అయిదు నిముషాలు యింటర్వ్యూ యిప్పించగలరా మాస్టారూ?' అందరి ఎదుటే అందో రోజు.

'అయిదు నిముషాలు కాదు. ఆరు గంటలైనా డిమేండుచేసే అధికారం మీకుంది మిస్ వనజా' అన్నాడో కుర్రాడు.



'మా వనజ చాలా గట్టిదండోయ్. ఆమె యింటర్వ్యూలో మీరు నెగ్గాలి' అందో అమ్మాయి.

నేనేం మాట్లాడను? వనజ ప్రవర్తన, పద్ధతులు నాకు చిత్రంగానే వున్నాయి. ఎటూ నిర్ణయించుకోలేక పోతున్నా.

'ఆలోచించుకోండి సార్. కాని నేనంటే యిష్టంవుంటే మాత్రం ...' రావల్సిన టైము ప్రదేశం చెప్పి వెళ్లిపోయింది.

వెళ్లటమా? మానటమా?

ఆమె శీలం మచ్చలేనిది కావచ్చు. ఆమె బాహ్య ప్రవర్తన తనని తాను రక్షించుకోటానికి తొడుక్కొన్న కవచం కావచ్చు. ఏమైనా ఆమె చొరవ,ధైర్యసాహసాలుగల స్త్రీ.


మా పెళ్లి మా యిద్దరిమధ్య భావసమైక్యతకు దారి తీస్తుందా? జీవితం మల్లెల పందిరి అవుతుందా?

* * *

వనజ :

స్వర్ణమయమైన దేశాన్ని బీడుగా మారు

ధర్మ పథం



ఓలేటి వేంకట రమణయ్య

భరతుని భాతృభక్తి

రామాయణంలో శ్రీరాముడు పితృవాక్య పరిపాలనకు, సీతాదేవి పాతివ్రత్యానికీ, లక్ష్మణుడు భ్రాతృభక్తికీ ఆదర్శ వ్యక్తులైనట్లు ప్రసిద్ధి ఉన్నది. హనుమంతుని భక్తినిగురించి వేరే చెప్పనక్కరయే లేదు.

బాగుగా ఆలోచించి చూస్తే భరతుని భ్రాతృభక్తి సాటిలేనిదని చెప్పవలసి ఉన్నది. దశరథుడు శ్రీరాముని పట్టాభిషేకం నిర్ణయించి, తగిన ఏర్పాట్లు చేస్తూఉన్న సమయంలో భరత శత్రుఘ్నులు అయోధ్యలో లేరు. భరతుడా సమయంలో అయోధ్యలో ఉంటే రాముని వనవాసానికి ఎంతమాత్రమూ అంగీకరించి ఉండడు. అయోధ్యకు వచ్చి జరిగినదంతా తెలుసుకుని తన తల్లి దురాలోచనకు ఆమెను ఎంతో నిందించాడు. శ్రీరాముడు చిత్రకూటంవద్ద ఉన్నట్లు తెలిసి, అతనిని ప్రార్థించి, తిరిగి అయోధ్యకు రప్పించుటకు విశ్వ పయత్నం చేశాడు. ఆ ప్రయత్నాలు విఫలాలు కాగా, చివరకు అతని పాదుకల నిమ్మని ప్రార్థించి, వానినే సింహాసనంపై ఉంచి, రాముని పేరుతో రాజ్యాన్ని పాలించడానికి సమ్మతించాడు.

శ్రీరాముడులేని అయోధ్యను ప్రవేశించుటకు భరతునికి మనస్కరించలేదు. అందువల్ల అయోధ్య ప్రక్కను ఉన్న నంది గ్రామంలో ఉండే ప్రజాపరిపాలన చేయసాగాడు.

లక్ష్మణుడు తొందరపాటు మనిషి, భరతుడు సపరివారంగా చిత్రకూటానికి వస్తున్నప్పుడు దూరంగానే చూచి రాముని పైకి అతడు యుద్ధానికి వస్తున్నాడని లక్ష్మణుడు భ్రాంతిపడి, భరతునిపై కోపం వెల్లడించాడు. కాని, రాము డతనిని శాంత పరిచాడు. భరతుని స్వభావం సమగ్రంగా తెలుసుకున్న పిదప తన తొందరపాటునకు లక్ష్మణుడు పశ్చాత్తాప పడ్డాడు. అతనిని మెచ్చుకున్నాడు కూడా.

భరతుడు నంది గ్రామంలో ఉన్నప్పుడు అతని పత్ని మాండవి అతనితో ఉన్నట్లు లేదు. అతడు ఒంటరిగానే బ్రహ్మచర్య వ్రతాన్ని నడుపుతూ—అర్ధ కామాలకు దూరంగా ఉండేవాడు. రామునివలెనే మునివృత్తి నవలంబించి, నేలపైనే పరుండి కాలం గడిపినాడు. శ్రీరాముడు తిరిగి ఎప్పుడు వచ్చి రాజ్యం స్వీకరిస్తాడా? అని రోజులు లెక్కపెడుతూ ఉండేవాడు.

శ్రీరాముడు అడవిలో ఉన్నా, అతనివెంట సీత ఉండడంవల్ల నిర్విచారంగా ఉండేవాడు. లక్ష్మణునికి శ్రీరాముని సేవయే పరమలక్ష్యం కావడంవల్ల వనవాస సమయంలో అతనికీ తృప్తి ఉండేది.

ఇక రాజ్యాన్ని పాలిస్తున్నా అసంతృప్తితో జీవితాన్ని బరువుగా గడుపుతున్నవాడు భరతుడే!

రావణ వధానంతరం సీతా లక్ష్మణులతో కూడా వచ్చిన శ్రీరామునికి అతని రాజ్యం అప్పగించిన తర్వాతనే అతనికి తృప్తి కలిగింది. మనస్సునకు ప్రశాంతి ఏర్పడింది.

భరతుని ధర్మపరాయణత, భ్రాతృభక్తి సాటిలేనివని స్పష్టమవుతూ ఉన్నది.

స్పాట్ వేల్యుయేషన్

స్తున్న బ్లేక్‌మార్కెటీర్లలా అందంగా ప్రకాశిస్తున్న సూర్యబింబాన్ని నల్లటి మబ్బులు నమిలి మింగేశాయి. కట్నాల కబంధ హస్తాల్లో నలిగిపోతూ ఆక్రోశిస్తున్న ఆడపిల్లల్లా, వాళ్ల తలిదండ్రుల్లా, సముద్రం ఘోషిస్తోంది.

అనుకొన్న సమయానికి అరగంట ముందొచ్చాన్నేను. అరగంట దాటినా మధుమూర్తి యింకా రాలేదు. అసలొస్తాడా? నా కోరిక తీరుస్తాడా?

ఇంతవరకు నే నెవరినీ ఏ విషయంలోనూ అర్థించలేదు. యివాళ కూడా అయన ప్రేమను అర్థించాను. పెళ్లికి అంగీకరిస్తే మాత్రం వో కోరిక కోరక తప్పదు. నాకోసం కాదు—నా తలిదండ్రుల కోసం.

నాన్న మానసిక వ్యాధికి యిందు నా పెళ్లి. అంతకన్నా ఆయనేం ఆశించాడు నా నుంచి. 'కాని వాళ్ల నాస్థితిలో వదిలేసి నా సుఖాన్నెతుక్కొంటూ ఎలా ఎగిరిపోను?'

పెళ్లి చేసుకొన్నాక వాళ్లను అదుకొనే స్వేచ్ఛ నాకుండాలి. యీ కోరికను—నిబంధనను — అంగీకరించలేని పురుషుడిని నేను ప్రేమించలేను. పెళ్లాడలేను.

అదనపు పన్నుల్లా వాన చిలుకులు రపా రపా నెత్తిన పడ్డాయి. ఆలోచన నుంచి బయటికొచ్చి అటూ యిటూ చూచాను.

అప్పటికే బీచ్ అంతా ఖాళీ అయింది. నే నొక్కతెనే వున్నాను. ఆకాశం మొహం మీద తారు పెయింట్ చేశారెవరో.

'బ్రహ్మాండమైన వర్షం వచ్చేలాగుంది' అనుకొంటుండగానే చురకత్తి వేటుల్లాగా చినుకులు శరీరాన్నంతా తాకేయి.

రిస్ట్‌వాచ్ చూచాను. ఏడుగంటలు!

ఆయన రాలేదు. రాడేమో కూడా? అంటే అర్థం? ... జీవితంలో మొదటిసారి విరాశ నన్నావహించింది.

తడిసిపోతూనే త్వర త్వరగా నడిచాను. యిక అతని కోసం ఎదురు చూడటం వృధా శ్రమా అని అనిపిస్తున్నా కాళ్లెందుకో సందేహిస్తున్నాయి.

ఉన్నట్లుండి ఆ ప్రాంతంలో లైట్లన్నీ ఆరిపోయాయి. తామస ప్రవృత్తి లాంటి చీకటి! జీవితంలో మొదటిసారి భయం నన్నావహించింది. యింతలోనే లైట్‌హౌస్ నుంచి ప్రసరించే కాంతి నామీద తళుక్కున పడి పరుగెత్తి పోయింది. నాలోని ఆశకూడా ఆ కాంతి కిరణంలాగే అటూ యిటూ నిర్విరామంగా తిరుగుతోంది.

అడుగు ముందుకు వెయ్యాలని శరీరం తొందర పడ్తోంది. కాని మనసులో నిరాశ— భయం...కాళ్ళు సత్యాగ్రహం చేశాయి.

తల దాచుకోటానికి అల్లంత దూరంలో

వో పూరిపాక మినహా మరేమీలేదు. ఆ పూరి పాక మెట్లెక్కేక కాని అది గవర్నమెంటు సారా దుకాణం అని తెల్సుకోలేకపోయాను. అడుగు ఆగింది.

'సందేహించకు చిలకా. వెల్‌కమ్. లోపలికిరా'

నలుగురూ నాలుగు విధాలుగా ఆహ్వానించారు.

భయం. తప్పు చేసేనే అన్న బాధ!

నలుగురూ యువకులే. చదువుకొన్నవారి లాగే కన్పిస్తున్నారు. యూనివర్సిటీ విద్యార్థులు కొందరు సారా దుకాణాల కస్టమర్స్ అని విన్నాను. వెనక్కి తిరిగి వెళ్లబోయాను. మెరుపులా నలుగురూ నాలుగు వైపులా చేరేరు. తాగేసినట్లు గడగడా వాగేస్తున్నారు. నేను ధైర్యం తెచ్చుకొన్నా.

'ప్లీజ్. నేను . యూనివర్సిటీ స్టూడెంట్‌ను'

'అయితే యేం? మందు కొట్టటం మామూలేగా?'

'మళ్లీ మీ స్టూడెంట్స్ చూస్తే కష్టం లోపలికొచ్చెయ్'

యూనివర్సిటీ విద్యార్థులు కారని తేలిపోయింది.

'నేను మీ సిస్టర్‌లాంటి దాన్ని' అన్నానో లేదో పకపకా నవ్వేశారు. బడబడా వాగేస్తున్నారు. మాట్లాడి వాళ్లని రెచ్చకొట్టి రచ్చ చేసుకోటం వృథా.

తెగించి ముందుకడుగువేశా. వాళ్లల్లో వొకడు చెయ్యి పట్టుకున్నాడు. చెంప పగిలింది. అంతే. నలుగురూ పులుల్లా విజృంభించారు.

వర్షం ఉధృతమయింది. అవతల ఏమున్నదీ కన్పించనంతటి దట్టంగా వుంది వర్షపు ధార.

భయంకర వాతావరణం. భీకరమైన వ్యక్తులమధ్య నేను!

నేను నలుగుర్నీ ఎదిరించలేను. నాకున్న ఆయుధం అరుపు. నా అరుపులన్నీ వానలో కల్సిపోతున్నాయి. కన్నీళ్లుగా మారిపోతున్నాయి. ధైర్యం నీళ్లలా కారిపోసాగింది.

సరిగ్గా ఆ సమయంలో సినిమాల్లో హీరోలా వచ్చాడు మధుమూర్తి. క్షణం ఆలస్యం చేయకుండా వాళ్ల మీద కలెబడ్డాడు. అప్పటి అతని రూపం నాకు కొత్త.

సినిమాలోలా స్టంటు జరగలేదు. నాకు సహాయంగా నావాళ్లు ఎవరో వచ్చారన్న ఆలోచనే వాళ్లను పిరికి వాళ్లను చేసినట్లుంది. కాళ్లకి బుద్ధి చెప్పేరు.

అతను నావైపు చూచాడు. అపుడే లైట్ హౌస్ నుంచి వచ్చే కాంతి మా యిద్దరిమీదా ప్రసరించింది.

'క్షమించండి' అని తలవంచుకోక తప్పలేదు.

మధుమూర్తి

''క్షమించ'మని అడగాల్సింది- ఆరు గంటల కొస్తానని ఏడున్నరకొచ్చిన నేను.

కారణాలు ఏకరువు పెట్టడం నాకిష్టం లేదుకాని ఆలస్యంగా వచ్చినందుకు మీరే నన్ను క్షమించాలి'

మాట్లాడకుండా ఆమె నా వెనుక నడిచింది. రోడ్డెక్కాక ఎక్కడికెళ్లాలన్న ప్రశ్న?

'మీకభ్యంతరం లేకపోతే హాస్టలుకి రండి ప్లీజ్'

'హాసటలుకా?'

'మా వార్డెన్‌కి నామీద అమాత్రం నమ్మకం వుంది. నేనెలాంటిదాన్నో తెల్సు. పైగా మీరు నాకిప్పుడు కాబోయే భర్త—'

'కానీ వనజా నీ అంత ధైర్యం, చొరవా నాకులేవు. యీ పిరికివాడిని పెళ్లిచేసుకొని...'

'క్షమించండి. మీరు పిరికివారు కాదని యిప్పుడే నిరూపించుకొన్నారు. నా ధైర్యం ఎల్లవేళలా పనికిరాదనీ తేలిపోయింది. మీరే సమయానికి రాకపోతే యిన్నేళ్లుగా జాగ్రత్తగా కాపాడుకొంటూ వచ్చిన నా జీవితం. శీలం...' ఊహామాత్రమైన ఆబాధే ఆమెను కదిలించివేసింది. ఏడవసాగింది.

ఆమెనలా నిస్సహాయస్థితిలో చూస్తుంటే ఆమెపట్ల బలవంతంగా పెంచుకుంటున్న అసహ్యం వర్షపుధారల్లో కల్సిపోయింది. ప్రేమ పెల్లుబికింది.

'వనజా' ఆమెదగ్గరికెళ్లబోయాను.

'ప్లీజ్' ఆమె దూరంగా జరిగింది. 'కల్సి నడవటం స్నేహం. కల్సి ఏకమై నడవటానికి పెళ్లి అన్న బంధం కావద్దూ? మరో రెండు నెలలు ఆగండి మరి'

*   *   *

వనజ:

రెండు నెలలాగమన్నాన కాని ఆయన్ని మూడు నెలలు యిబ్బంది పెట్టేను.

పెళ్లయ్యాక ఆయన్ని ఏకాంతంలో కల్సినప్పుడు నేనడిగిన మొదటి ప్రశ్న 'స్త్రీ స్వాతంత్ర్యాన్ని గురించి మీ అభిప్రాయం ఏమిటి?'

'ముందు స్వాతంత్ర్యానికి మీ నిర్వచనం చెప్పండి దేవిగారూ?'

చిన్న ప్రశ్నకు పెద్ద సమాధానం!

'మన పెళ్లికి వో కండిషన్ పెడ్దామనుకొన్నా. యిప్పుడో వరాన్ని...'

'వరాలివ్వటానికి నేను సినిమాల్లో దేముడిని కాను దేవీ.'

'నన్ను కూడా వుద్యోగం చేయనివ్వాలి. ఆ సంపాదించిన డబ్బు మా అమ్మా నాన్నలకి...'

ఆయన పకపకా నవ్వేడు. ఆ తర్వాత కాసేపు సీరియస్‌గా మౌనం వహించాడు.

'సారీ వనజా. నా స్పాట్ వేల్యుయేషన్ ఫెయిలయింది. విప్లవ భావాలుగల స్త్రీ వనుకొని అనవసరంగా నీ కెక్కువ మార్కులు వేశాను మునుపు. యిప్పుడు నీ 'వరం' విన్నాక నీకు ఫెయిల్ మార్కులు వేస్తున్నా.'

నాకు గర్వం పొడుచుకొచ్చింది. ఆయన స్పాట్ వేల్యుయేషన్ తప్పని నాకు తెల్సు. కాని ఆయన్ని గురించిన నా వేల్యుయేషన్ సెంట్ పర్సెంట్ కరెక్ట్. అందుకే జీవిత పరీక్షలో డిస్టింక్షన్ వచ్చింది నాకు.

ఆనందంతో 'మధూ' అంటూ ఆయన్ని దగ్గరికి తీసుకోవాలనిపించింది!



హైదరాబాద్ నోట్ బుక్ —తిరుమల రామచంద్ర

భారతీ నీరాజనం

గడ్డి పోచలను గండుమగలుగా గండరించిన గాంధీజీని మూడు దశాబ్దాలు కానున్నా జనం జ్ఞాపక ముంచుకొన్నారంటే, అందులోను సత్యాహింసలు ఏనాడో సమాప్త ప్రాయాలవుతున్న ఈనాడు జనం జ్ఞాపక ముంచుకొన్నారంటే నామట్టుకు నాకు ఆశ్చర్యంగా వుంది. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం గాంధిజయంతినాడు రవీంద్ర భారతిలో నిర్వహించిన "భారతీనీరాజనం" విన్న తర్వాత నా ఆశ్చర్యం ఇనుమడించింది. ఆరుభాషలకవులు తమ కవితా భారతితో పట్టిన ఈ నీరాజనంతో ఆకాశవాణి ప్రజలకు గాంధీజీని స్మరింపజేసి, ఈ కాలంలో గాంధీజీ వుంటే ఎంత బాగుండేదనే భావం గాఢంగా జనానికి కలిగించినందుకు నీరాజన నిర్వాహకులు మిత్రులు శ్రీ రావూరి భరద్వాజను అభినందించాలి. శ్రీ భరద్వాజ దీనిని నిర్వహించడమేకాక రూపొందించిన వారు కూడ. దక్షిణాపథంలో ఏ రేడియో కేంద్రంలోను ఆరుభాషల కవి సమ్మేళనంలేదు. ఇది హైదరాబాదు కేంద్రం ప్రత్యేకత. ఈ కవితా గోష్ఠిలో మరొక విషయం అన్ని కవితా ప్రక్రియలకు అవకాశమివ్వడం, వస్తువైవిధ్యం విలసిల్లడమూను. మరొక విశేషం సంస్కృత భాషతో ప్రారంభమై తెలుగుతో సమాప్తికావడం. సుప్రసిద్ధ విద్వాంసులు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, తన మేఘ గంభీర స్వరంతో "సత్యాహింసాయుధాభ్యాం జగదఖిలమజయ్యంజిగుయ్యై కవీరః" అంటూ గాంధీ ప్రశస్తిచేశారు. మహాకవి గడియారం వేంకట శేషశాస్త్రి గాంధిజీ ఘన కార్యాలను ఉగ్గడిస్తూ నీరాజనమిచ్చారు. శ్రీ కొండవీటి వేంకటకవి "గాంధిజీ" దాసదాసాను దాస తద్దనదాస దాస దాసోహమనుపురాతన వచనమ్ము నీసడించె" నన్నారు. మిత్రుడు బోయి భీమన్న, అవసరమైనప్పుడు కవితలో వ్యోమ పథాన్ని అతిసులభంగా అందుకొని అందరినీమించే పెద్దన్న "పూర్ణమదః పూర్ణమిదం" అంటూ తను క్యూలో ఎంతోవెనుకబడినట్టు చెప్పుకొన్నా, కవితాక్యూలో కన్నాకయ్యాడు. డాక్టర్ నారాయణరెడ్డి "అటునుంచి దిగుతున్న ఆకుపచ్చనినోట్లు, ఇటునుంచి దిగుతున్న ఈ తెలు బుల్లెట్లు" రూపుమాయడానికిఆత్యయిక పరిస్థితి అవసరమన్నారు. డాక్టర్ అరిపిరాల విశ్వం "మట్టి తల్లికే తెలుసు మనిషి పుట్టుక రహస్యం" అన్నఒక్క వాక్యంచాలు ఎన్నడూ మరచిపోకపోవడానికి, భావుకతే రూపు కట్టిందా అన్నట్టున్న శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ "కాళిదాసరాక్షసుడు తన పేజీలలో బంధించిన అప్సరోవనితల్నందర్నీ దేశంమీదికి విడుదల చేస్తా"నని ప్రతిజ్ఞ చేశారు. విద్వాన్ విశ్వం "గండర గండడాయన గండశిలల సైతం కరగించిన వాడ"ని గాంధీజీని ప్రశంసించారు. డాక్టర్ ముకురాల రామిరెడ్డి స్వాతంత్ర్యానంతరాభివృద్ధిని వివరిస్తూ "శ్రీహరికోటనుండి మింటికెగసిన తెల్ల చుక్కవుగదా!" అన్నారు. శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ గాంధీజీని శాంతి దూత అని కీర్తించగా, శ్రీ కుందుర్తి "చీకటి మూలల్లో దాగిన ధాన్యరాసుల్ని పెళ్లగించడానికి, మేడలో ఘనీభవించిన సంపదను వెల్లడించడానికి" ఆత్యయిక పరిస్థితి దివ్యాయుధమన్నారు. విద్యద్విమర్శకులు, మంత్ర శాస్త్రాద్యనేక విషయాలు తెలిసినవారు అయిన శ్రీ వాసిలి వెంకట నరసింహారావు "ఎవ్వడాతడు—మాయమ్మ హేమ దాస్యమును బాపిన మోహన చంద్రు డతడు !" అన్నారు. శ్రీ కాళోజీవ్యాజనింద అత్యద్భుతంగా వుండి, శ్రోతలను బాగా నవ్వించింది "గాంధి, నీకు అపుడూ పోటీలేదూ, ఇప్పుడూ పోటీలేదు. నాకు అడుగడుగునా పోటీయే అందరితోనూ పోటీయే !" అంటారు ఆయన. శ్రీ బాపురెడ్డి వింశతి సూత్ర "ప్రణాళిక" ఇరవై రంగుల ఇంద్రధనుస్సు అన్నారు. ఉరుదూ కవులు ముగ్గురూ దేశ సమైక్యాన్ని అత్యంత మధురంగా గానంచేశారు. శ్రీ షాజు తమ్‌కనత్ "ఈ దేశంలోని ప్రతి మృత్తికాకణమూ ఒక సువర్ణరేణువు, ఈ దేశంలోని ప్రతి జలబిందువూ ఒక అమృత బిందువు" అంటూంటే, ఉప్పు సత్యాగ్రహ సమయంలో స్వచ్ఛంద సేవకుడుగా సాటివారితోపాటు "ఆంధ్రదేశపు మట్టి అదినాకు కనకామూ, ఆంధ్రదేశపు నీరు అది మాకు అమృతమూ" అనే గీతం జ్ఞాపకం వచ్చింది. శ్రీమతి డాక్టర్ సురైయా మెహర్ "మన హృదయాలన్నీ ఒక్కటే, మన ఆత్మలన్నీ ఒక్కటే, మన అనువులన్నీ ఒక్కటే, మనమంతా ఒక్కటే, మనదేశమంతా ఒక్కటే." అన్నారు. శ్రీమతి బాను తాహిరాసంయాద్ "అది తూర్పయినా పడమటివయినా, పూవులన్నీ ఒక్కటే, ఉత్తరమైనా, దక్షిణమైనా దేశమంతా ఒక్కటే" అన్నారు. హిందీకవులు శ్రీ ఎస్. డి. భ్రమర్, శ్రీమతి ప్రతిభా గర్గ్ ప్రస్తుత క్లిష్ట పరిస్థితులనుండి దేశం గట్టెక్కాలన్నారు. మరాటీకవులు శ్రీ వసంతరావు తుల్జాపూర్‌కర్ జాతంతా బాపూజీకి ఋణపడి ఉండాలని అనగా, కుమారి నళినీ ఫరాడ్కర్ "ఓ తండ్రీ మా మధ్యకు మరల దిగిరా, చైతన్యం కలిగించు" అని కోరారు. కన్నడ కవులు తెలుగు, కన్నడాలలో అసమాన సమపాండిత్యం గల శ్రీ ఎం. ఎస్. మహంతయ్య కన్నడ భాషలోని జైనకవుల సంప్రదాయం అనుసరించి "బహుజన సుఖాయ, బహుజనహితాయ" ఈ ఆత్యయిక పరిస్థితి వరప్రసాదమన్నారు.

శ్రీ టి. కె. దేశాయి గాంధిజీ సాత్త్వికనిరోధం గురించి కన్నడ గీతాలు చదివినమీదట, శ్రీభావ్యం విజయ సారధి "రాష్ట్రీయ భావనను" సంస్కృతంలో గానం చేశారు. "ప్రతి యిల్లూ ఒక గాంధి ధామ్, ప్రతివూరు ఒక సేవాగ్రామ్, ప్రతిచోటా, ప్రతిపౌరునినోటా రఘుపతిరాఘవ రాజారాం" అని కళాప్రపూర్ణ శ్రీ దాశరథి ఎలుగెత్తి చెప్పడంతో కవిసమ్మేళనం సమాప్తమైంది.


"భారతి నీరాజనం సమాప్తం, శ్రీ రావూరి భారద్వాజ నిర్వహణ" అనే ప్రకటన వినగానే రెండు గంటలపాటు మైమరచి వింటున్న శ్రోతలు ఉలికిపడ్డారు. అబ్బ! ఎంత మంచి కవి సమ్మేళనం జీవం, చైతన్యం ఉట్టిపడ్డాయండీ!" అన్నారొక విదుషీమణి. శ్రీ రావూరి భారద్వాజను మరొకమారు అభినందిస్తున్నాను.

ఉపశ్రుతి :

"ఇదిగో నిన్నే. నీకు కంపల్సరీ రిటైర్‌మెంట్. ఉత్తర్వు పంపారు. యమధర్మరాజుగారు" అన్నాడు యమభటుడు కలలో నాతో. "ఇది మీ లోకానికి అంటుకుంది! అయినా నా కేమి ఇనెఫిషియన్సీ ఉందయ్యా?" అనడిగా. "అవన్నీ మా దొరతో చెప్పుకో" అంటూ గుడ్లురిమారు యమకింకరుడు, నేను మేల్కొన్నను.

రంగుల టెలివిషన్ ద్వారా చెవిటివారికి విద్యాబోధన

రంగుల టెలివిషన్ చెవిటివారి విద్యాబోధనకు తోడ్పడవచ్చు ననుకొంటున్నారు. ఇందుకోసం ఒక కొత్త పద్ధతి రూపొందిస్తున్నారు. కామొఫోన్ అనే ఒక సాధనం ద్వారా శబ్ద తరంగాలను గ్రహించి వాటిని నిర్దుష్టమైన రంగులుగా టెలివిషన్ తెరపై చూపిస్తుంది. క్రమబద్ధమైన ఆ రంగులను చూడగానే తామిదివరకెన్నడూ వినని శబ్దాలను చెవిటివారు చక్కగా పలుకగలుగుతారు. ఉదాహరణకు, ఈ పద్ధతిద్వారా ఒక మైక్రోఫోన్‌లో "ఊ" అని దీర్ఘంగా ఒక ధ్వనిచేస్తే "హూట్" లేక "బూట్" అనే మాటలు గుర్తు చేసేలాగా నీలిరంగు తెరపై కనపడుతుంది. అలాగే "ఈ" అని దీర్ఘంగా మరో ధ్వని చేస్తేనూ, "బీట్" అనేశబ్దం చేస్తేనూ ఎరుపు, నీలిరంగు తెరమీద కనపడతాయి. ఇంతేకాదు, టెలిఫోన్ మ్రోగిన శబ్దం, కుక్క అరుపులు, తలుపు చప్పుళ్లు – ఇలాగా తమ చుట్టూ జరిగే చప్పుళ్లను చెవిటివారు గుర్తించేందుకు అనువుగా ఈ సాధనాన్ని చెవిటివారు ఉపయోగించవచ్చు. శాంటాబర్బరాలోని కాలిఫోర్నియా యూనివర్సిటీ నిపుణుల బృందంవారు ఈ సాధనాన్ని రూపొందించారు. అప్పుడే చాలా సంస్థలు ఈ సాధన నమూనాలను పంపమని కోరుతున్నాయి.


అందుకోండి
హాయినిగూర్చే
తాజాదనం
CINTHOL
LUXURY
TOILET POWDER
BY
సింథాల్ టాయిలెట్ పౌడరు చికాకుపెట్టే శరీర దుర్గంధమునుండి రక్షణకూర్చి, ఎంతో వేడిగా ఉన్న రోజున కూడా మిమ్మల్ని తాజాగా ఉంచుతుంది. ఆహా! ఎంతో ఆహ్లాదాన్ని కలిగించే సువాసన... మీ తోనే నిలిచే సువాసన.
గోద్రేజ్ వారి
సింథాల్
Interpub/GSP/12/74 Tel

గెలుపు నాదే!

కుమారి కొడాలి దుర్గాదేవి

(గత సంచిక తరువాయి)

ఓ రెండు నిమిషాలపాటూ చలనం లేనట్లు నిలబడిపోయిన వెంకయ్యా మరుక్షణం తేరుకుని బుర్ర గోక్కుని, ఏదో తట్టినట్లు రన్నింగ్ రేస్‌లో ప్రైజ్ తెచ్చుకోవాలని పట్టుదలగా పరిగెడుతున్నవాడిలా కాలి సత్తువ కొద్దీ పక్కనున్న టాక్సీ స్టాండ్‌వైపు పరిగెత్తాడు. వాడి స్థితికి జాలితో నవ్వాపుకోలేకపోయిన నాకు రవిమీద కోపంకూడా వచ్చింది. ఇంత సంపదతోపాటూ, కళ్ళు చెదిరిపోయేటంత అందంతోపాటూ భగవంతుడు అతనికి కాస్త నిదానం, మంచీ చెడూ ఆలోచించే విచక్షణా జ్ఞానం కూడా ఇచ్చి వుంటే ఎంత బావుండేదీ! నియమంగా వ్యాయామం చేసే వాడి శరీరంలా కాస్త సన్నగానే ఉన్నా ధృఢంగా, బలంగా ఉంది అతని దేహం. చూడగానే కొట్టొచ్చినట్లు వత్తుగా, నల్లగా ఉన్న నొక్కుల జుట్టు, పక్కకి తిరిగి మాట్లాడుతున్నప్పుడు మెడ ప్రక్క కండరం కొద్దిగా ముందుకివచ్చి అందంగా కనిపిస్తోంది. విశాలమైన పచ్చటి నుదురూ, ఆకర్షణీయమైన చిన్న కళ్ళూ, పట్టుదలని సూచించే పొడుగాటి ముక్కూ, కాస్త మోటుగావున్న పెదవులూ అతని ముఖంలో అందంగా అమిరాయి.

ఇతని డిస్క్రిప్షన్ వెంటనే డైరీలో నోట్ చేసుకోవాలి. ఏ కథలోనన్నా హీరోకి ఈ వర్ణన పెట్టేయవచ్చు.' అనుకున్నాను అప్పుడప్పుడూ కథలు రాసే అలవాటున్న దాన్ని కావటంచేత. ఇతని రూపమైతే హీరోకి సరిపోయేలా ఉంది కాని ప్రవర్తన మాత్రం చిన్నసైజు విలన్‌లా ఉంది.

పది నిమిషాల తరవాత మాధవరావు గారొచ్చి పలకరించటంతో తేరుకున్నాను.

"ఏమ్మా! ఇక్కడ నిల్చున్నావేం? వెంకయ్యేడి? అరె! కారు కూడా లేదే!" ఆశ్చర్యంగా అడిగారాయన ఇంతలో వెంకయ్య టాక్సీతో వచ్చాడు రొప్పుతూ, రొజుతూ

"బాబుగారూ! నా తప్పేమీ లేదండీ తమరు కోపం సేస్తారని సెప్తున్నా ఇనకుండా సినబాబుగారే కారు తీసుకెలిపోయినారండీ!" చేతులు నులుముకుంటూ బెదురుగా అన్నాడు.

"సర్లే! టాక్సీ తెచ్చావుగా!" విసుగ్గా కారులో ఎక్కి కూర్చున్నారాయన

వసుంధరా వాళ్ళ ఇల్లు వచ్చేదాకా రవి గురించి తనెంత ఆందోళన పడుతున్నారో చెప్తూ పోయారాయన. ఇంటి దగ్గర కారాపుతూ.

"చూడమ్మా! ఈ సారి అక్కడా ఇక్కడా దిగకుండా సరాసరి మా ఇంటికే వచ్చేయ్! నువ్వొచ్చేసరికి మా నీరజకూడా ఊర్నుండి వచ్చేస్తుంది... ఏమిటలా మొహం పెట్టావు? ఊరికేనే కాదులే. డబ్బు నిలబెట్టి మరీ వసూలు చేస్తాను." ఆయన నవ్వుతూంటే శ్రుతి కలుపుతూ.

"నీరజెవరండీ?" అడిగాను.

"ఓ చెప్పలేదు కదూ! మా చెల్లెలి కూతురు. ఇక్కడే ఎమ్. ఏ. చదువుతోంది. రవి అదుగో ఇదుగో అంటూ వాయిదాలు వెయ్యబట్టీ కానీ లేకపోతే ఈ పాటికి నా కోడలు కావల్సిన పిల్ల! వస్తానమ్మా. అమ్మనీ, నాన్ననీ అడిగానని చెప్పు." అంటూ వెళ్ళిపోయారాయన.

గుమ్మంలో నిలబడి నాకోసం ఎదురు చూస్తున్న వసూని లోపలికి లాక్కెళ్ళి అన్ని విషయాలూ చెప్పాను.

"చూడమ్మాయ్! బస్సు టిక్కెట్ రిజర్వ్ చేయించి పుణ్యం కట్టుకున్నావు. కాస్త ఈ రాత్రే నేను బయల్దేరుతున్నట్లు మా ఇంటికి టెలిగ్రాం కూడా ఇప్పించెయ్. మా తల్లివి కదూ!" దాన్ని బ్రతిమాలుకొని ముసుగుతన్ని పడుకున్నాను. పడుకున్నానన్న మాటేగానీ ఆలోచనలు మాత్రం నన్నొదల్లేదు. రవి మాల దృష్టిలోకెలా వచ్చాడో?! మాధవరావుగారికీ, అతనికీ అలవాట్లలో అభిరుచుల్లో ఎంత తేడా?! ఎప్పుడో స్నేహితుడైనంత మాత్రాన ఆయన నాన్నగారి మాట మన్నించటంలోనే ఆయన మంచితనం తెలుస్తోంది. ఉద్యోగంలో చేరగానే మొదటి నెల జీతంతో నాన్నగారికి గుండె బలానికి మంచి మందులు కొనాలి. చాంతాడంత కుటుంబభారంతో సతమతమవుతున్న ఆయన్ని చూస్తూంటే జాలేస్తుంది. ఎన్నో ఆశలతో వాసన్నయ్యకి పెద్ద చదువులు చెప్పించి వాడిని మంచి ఉద్యోగస్తుడిగా చూడాలన్న ఆయన కోరిక తీరని కోరికే అయింది. చదువుండీ ఉద్యోగంలేక నాలుగు ప్రైవేట్లు కుదుర్చుకుని కాలక్షేపం చేస్తున్నాడువాడు. చిన్నన్నయ్యకి చదువే అంట లేదు. చెల్లీ, తమ్ముడూ ఇంకా చిన్నవాళ్ళు, కనీసం నేనైనా ఆయనకి వేణ్ణీళ్ళకి చన్నీళ్ళగా ఉండగలిగితే అదృష్టమే!' అనుకున్నాను ఆలోచిస్తూ.

* * *

ఆగస్టు 17, 1974, శనివారం.

బస్ దిగగానే స్టాండ్‌కి వచ్చి నా కోసం ఎదురు చూస్తున్న వేణన్నయ్య చేతులు రెండూ ఉత్సాహంగా ఊపేశాను. "అన్నయ్యా సక్సెస్" అంటూ. అది బస్ స్టాండ్ అన్న విషయం కూడా మరిచిపోయి.

"హుష్, ముందు అవతలికిపద. అందరూ మనవంకే విచిత్రంగా చూస్తున్నారు." అన్నయ్య కాస్త చిరాగ్గా నా చేతులు విడిపించుకోవటంతో సిగ్గుపడి మరేం మాట్లాడకుండా, సూట్‌కేస్ నా చేతిలోనుండి తీసుకుని చకచకా ముందుకు నడుస్తున్న వాడిని అనుసరించాను.

రిక్షా ఎక్కి కూర్చున్నాక, "ఊ! అయితే వెళ్ళిన పనయిందన్నమాట!" అన్నాడు నవ్వుతూ మొద్దుబారిన అరచేతుల్ని ఒకదాన్ని ఒకదానితో రాసుకుంటూ.

"ఈ సుజా వెళ్ళటం పని పూర్తికాందే రావటం కూడానా? అవును కానీ ఈ రోజు వర్షం రాదుకదా ఎప్పుడూ తీరిగ్గా ఎనిమిదింటికి లేసే అన్నగారి రోజు ఐదింటికేలేచారు!" కాస్త వెటకారంగా అన్నాను చలిగాలి

> *జరిగినకథ 1:* తండ్రి చిన్ననాటి స్నేహితుడైన మాధవరావుగారి ఆఫీసులో వుద్యోగం సంపాదిస్తుంది సుజాత.

వీస్తూండటంతో పమిట భుజాల చుట్టూ నిండుగా కప్పుకుంటూ.

"ఏం చేస్తాం మరి! అన్నయ్యకి జలుబుగా ఉందట. ప్రొద్దున్నే లేచి వెళ్తే అది ఇంతై మరింతై జ్వరంలోకి దింపుతుందని నన్ను బలవంతంగా లేపి పంపారు నాన్నగారు. పితృ వాక్య పరిపాలకుణ్ణి గనక వెంటనే బయల్దేరి వచ్చాను." ఏదో ఘనకార్యం చేసినట్లు వాడు చెప్తూంటే.

"ఆహా! అపర శ్రీరామచంద్రుడివి పుట్టావు ఇంతకాలానికి!" వెక్కిరించాను.

"పోన్లే! ఇన్నాళ్లకి నువ్వైనా నన్నర్థం చేసుకున్నావు, సంతోషం" వాడూ వెక్కిరించాడు. మఫ్లర్ సరిచేసుకుంటూ.

పెద్దగా మాటలేవీ సాగకుండానే ఇల్లు చేరాం. ఐదున్నరకే ఇంటిల్లపాదీ లేచి మా కోసం ఎదురుచూస్తున్నారు.

నాన్నగారు కుర్చీలో కూర్చుని అమ్మ కలిపిచ్చిన కాఫీ తాగుతున్నారు. పెద్దన్నయ్య మంచం మీదే ఒంటినిండా రగ్గు కప్పుకు కూర్చున్నాడు. అమ్మ వాడి ప్రక్కనే మంచం మీద కూర్చుని నుదురు పట్టి చూస్తోంది. చిన్నవాళ్లు ముగ్గురూ చాప మీద పుస్తకాలు ముందరేసుకుని మధ్య మధ్య ఆవులిస్తూనే చదువుతున్నారు.

నాన్న నా రాక కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నట్లు ఆయన ముఖమే చెప్తోంది. నన్ను చూడగానే.

"మాధవ్‌ని కలిసావా తల్లీ? ఏమన్నాడు?" అంటూ ఆత్రుతగా అడిగారు. ఆయన కెదురుగా కుర్చీలో కూర్చుని అంతా చెప్పాను. అయితే రవి మరో అమ్మాయిని రికమెండ్ చేసాడని చెప్పకుండా, నేను వెళ్లే సరికి తండ్రీ కొడుకులిద్దరూ ఎందుకో ఘర్షణ పడుతున్నారని మాత్రం చెప్పాను.

అమ్మ దీర్ఘంగా నిట్టూర్చింది. "దేవుడు చల్లగా చూసాడు కాబట్టి ఆ వసుంధర నిన్నటిదాకా అయినా ఊర్లో ఉంది. అయినా ఉత్తరం వ్రాయకుండా వెళ్లిపోతారుటే పిచ్చి మొహమా! ఆ పిల్ల ఊర్లో లేకపోతే ఏం చేసేదానివి?"

"నాకేం భయం? ఎంచక్కా ఏ హోటల్లోనో గది తీసుకునేదాన్ని" బింకంగా అన్నాను. అమ్మ బిత్తర పోతూంటే వేణన్నయ్య అందుకున్నాడు.

"నేను చెప్పలేదమ్మా ఇది రూపానికి మాత్రమే ఆడపిల్లనీ, ధైర్యానికి ఏ మొగాడూ దీనిముందు తీసికట్టేననీ!"

అసలు పుట్టటం ఆడపిల్లగా పుట్టినా ఎప్పుడో ఉన్నట్లుండి నేను మొగాడినై పోతానని వాడి గాఢ నమ్మకం. పెదవులు బిగించి నవ్వుకున్నాను.

"చూసావామ్మా మా మాధవ్ అభిమానం! నిజమైన స్నేహితుడంటే వాడమ్మా లేకపోతే ఇన్నేళ్లయినా గుర్తుంచు




న్నాడంటే ..." నాన్నగారు స్నేహితుణ్ణి లుచుకుని మురిసిపోతున్నారు.

"అది సరేకానీ రవేం చేస్తున్నాడిప్పుడు? దారేళ్ల పిల్లాడప్పుడు చూసాను వాడిని. ం్రడితో ఘర్షణ పడేటంత వాడయ్యాడన్న రాట !"

"ఏం చేస్తున్నాడో తెలీదు నాన్నా!" న్నాను ఇబ్బందిగా. ఆడపిల్లల వెంటపడి రగటానికే అతనికి సమయం సరిపోవటం దని చెప్దామనుకుని నాలిక కరుచుకున్నాను. మ్మో! అలా చెప్తే అమ్మ నన్ను వెళ్ల స్తుందా! అసలిప్పటికే సగం అయిష్టం ానే ఒప్పుకుంది కూడా.

"చూడటానికెలా ఉంటాడు?" కుతూ



హలంగా అడిగాడు వేణన్నయ్య.

వాడి కెప్పుడూ అందచందాల గొడవే.

"నా మొహంలా" ఘాటుగా అన్నాను.

"అయితే అందగాడేనన్నమాట!" ాసన్నయ్య నవ్వాడు.

"పెళ్లయిందా?" అమ్మ ప్రశ్న.

"ఎందుకు?" విసుగ్గా అన్నాను. పెళ్లి ాలేదంటే వెళ్లవద్దనటానికి కాదు కదా!

"అడిగినదానికి సూటిగా జవాబు చెప్ప ాడదూ?" కోపంగా అన్నదమ్మ.

"లేదు." ముడుచుకుని చెప్పాను. వంగి ాసులు తీస్తున్నదల్లా తటాలున లేచి.

"అయితే, ఇదిగో మిమ్మల్నే, సుజాతని ేసుకుంటారేమో అడిగి చూడరాదూ!" ాన్నగారివంక చూస్తూ అన్నది.

ఎర్రబడ్డ మొహంతో, "అత్యాసలకి పోవటం మంచిది కాదమ్మా. అతనికిమేనరికం ఉంది. మాధవరావుగారు ఆ అమ్మాయిని స్వయంగా దగ్గరుంచుకుని చదివిస్తున్నారు" అన్నాను విసుగ్గా. దాంతో అమ్మ ముఖం జీరోవాల్టు బల్బులా తయారయింది.

"అంతేలే దేనికయినా పెట్టిపుట్టాలి. మనకంతలేసి మంచి సంబంధాలు రావటం కూడానా? మేనరికం ఉండటానికైనా మీ నాన్నకి అక్క చెల్లెళ్లుంటేగా!" అంది నిస్పృహగా.

"బావుంది. అది కూడా నా తప్పేనా? అయినా మీ తమ్ముడు కొడుకు మహేష్ ఉన్నాడుగా! వాడి ఇంటర్మీడియట్ అయి పోయేక సుజాతనిచ్చి చేసేద్దాంలే!" హాస్యంగా అన్నారు నాన్న.

"చూద్దాం. అన్నివేళలూ ఒకేలాఉండవు. అదృష్టచక్రం ఏ వేళ ఎటు తిరుగుతుందో? దీని అందానికి ముగ్ధుడైపోయి ఆ రవిచందర్ దీన్ని తప్ప మరెవ్వర్నీ చేసుకోనన్నాడంటే ఇంకేముంది? పెళ్లి దానంతటదే అవుతుంది" వేణన్నయ్య ఉవాచ—

"చాల్లే ఊరుకో. ఇలాటి పిచ్చి అంచనాలు వేయటంలో నీకు నువ్వే సాటని మా అందరికీ తెలుసు" వాడిని కసిరి కొట్టాను,

మొత్తానికి ఆ రోజంతా ఇలాటి సంభాషణలలోనే గడిచిపోయింది. రాత్రి పడుకున్నా నన్న మాటగాని నిద్రపట్టలేదు. ఇంతదాకా ఉద్యోగానుభవం లేదేమో మొదటిసారిగా రాబోతున్న ఈ అనుభవాన్ని తలచుకుంటూంటే ఉల్లాసంగా ఉంది. కానీ నాకు తెలుసు. నేను నా కనువుగాని వాతావరణంలోకి అడుగుపెడ్తున్నానని. మొదట్నుండీ తను రికమెండ్ చేసిన మాల కాకుండా నేనా స్థానంలోకి రావటం రవికి ఇష్టంఉంటుందా? నేనంటే ద్వేషం పెంచుకోడు కదా! అయినా మాలంటే రవికెందుకంత అభిమానం? లేక అది ఆకర్షణ మాత్రమేనా? ఏమో! అతని సంగతి వదిలేస్తే పోనీ నీరజన్నా నాతో బాగా కలుస్తుందా? మాల మళ్లీ నాకు తటస్థ పడితే పరిస్థితులెలా వుంటాయి? అసలే ఆ అమ్మాయికి నేనంటే పడదుకూడా. చూద్దాం. కొత్త అనుభవాలు సంపాదించటమంటే నాకు వినోదం. ఈ మూడు నెలలూ ఎలాగో గడిచిపోతే ఆ తరువాత మాధవరావుగారి సాయంతోనే మరో ఉద్యోగం సంపాదించవచ్చు. ఆలోచిస్తూనే ఎప్పుడో నిద్రలోకి జారిపోయాను.

నేను మాధవరావుగారింటికి వచ్చి అప్పుడే వారం రోజులవుతోంది. వచ్చేరోజు చూడాలి ఇంట్లో వాతావరణం అమ్మ రెండు గంటల పాటూ హితబోధ చేసి.

"ఏమిటో! ఎప్పుడూ, ఎక్కడికీ ఇన్ని రోజులపాటూ ఒంటరిగా పంపలేదు నిన్ను. అసలే నోరు క్షణం ఊరుకోదు. ఇంట్లో వేణుని ఎదిరించినట్లు ఎదిరిస్తే ఎవరు పడతారు చెప్పు? చివరి మాటగా చెప్తున్నాను. సాధ్యమైనంతవరకూ ఎవర్తోనూ ఘర్షణ పడకు. పెడసరంగా జవాబులిస్తే 'ఆడపిల్లకి ఇంత నోరేమిట్రా' అని ఏవగించుకుంటారందరూ" అన్నది.

ఆ మాటలు వింటూనే వేణన్నయ్య ముఖం చాటంతయింది. తనో సహనమూర్తయినట్లు ముఖం ప్రశాంతంగా పెట్టి నిల్చున్నాడు ఆ కాస్సేపూ. ఒళ్లు మండినా అమ్మని నొప్పించటం ఇష్టంలేక అలాగే నన్నట్లు తలూపాను.

ప్చ్! ఏం చేయను?! మా ఇంట్లో నాకు నోటి దురుసుదాన్ననీ, ముక్కుకి సూటిగా పోయేదాన్ననీ అంతకుమించి కోపిష్టి దాన్ననీ పేరు పడిపోయింది.


బస్సెక్కించేవరకూ ఇంట్లో పెద్దా,

(31 వ పేజీ చూడండి)

ఉద్దీప్తరించే డిజైన్లు

ఉల్లాసమైన రంగులు

నలుపులో నలుపు,
నలుపును మరిపించే నలుపు,
అనేకరకాల నలుపు.
ఆకర్షణీయమైన 260 ఛాయలు
మరియు డిజైన్ల శ్రేణి-నేటివరకు
ఎవరూ, ఎప్పుడూ, ఎక్కడా
సమకూర్చని
విస్తృతశ్రేణిలో
ఇది కేవలం ఒక
ఛాయ మాత్రమే
మరి.



మదురా బట్టలు
మదురా కోట్స్ వారి ఉత్పాదన

172-TEL

డిస్ట్రిబ్యూటర్లు: మధుర సేల్ ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, విజయవాడ - 520001, మధుర సేల్
ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్ మద్రాసు-600001-మధుర సేల్
(ప్రైవేట్) లిమిటెడ్, 7-3-710 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు-500003. మధుర సేల్ ఇండియా కార్పొరేషన్
రిటైల్ షో రూమ్స్: చెట్టినాడ్ బిల్డింగ్స్, 40, మౌంట్‌రోడ్డు, మద్రాసు-600006 మధుర ఫ్యాబ్రిక్స్ రిటైల్‌షాప్,
7-6 624, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్ 500003.

సీరియల్
శ్రావణసంధ్య
తెళ్లూరు నాగేశ్వరరావు

4

(గత సంచిక తరువాయి)

'**శాంతీ!**'' ఇల్లంతా దద్దరిల్లేట్టు గర్జించాడు రాంమ్మోహన్.

''వస్తున్నానండీ!'' వంట గదిలోంచి కేక ేసింది శాంతి.

''కాఫీ!''

''తెస్తున్నానండీ!''

''ఎంతసేపు?''

స్టవ్ మీదున్న గిన్నెలో పాలు పొంగురాగానే, ప్పులో ఇంత బ్రూ వేసి, పంచదార వేసి, కాఫీ యారుచేసి తీసుకెళ్ళింది శాంతి.

''కాఫీ ఇవ్వడానికి యింతసేపా? నాకర్మకాలి ట్టే, నీ మతికూడా మందగిస్తోంది. నిద్ర లేవ నే కాఫీ త్రాగుతానని తెలీదూ!'' కోపంగా న్నాడు రాంమ్మోహన్.

శాంతి మనస్సు ముల్లు గుచ్చుకున్నట్టు వుక్కుమన్నదిగానీ, వెంటనే సరిపెట్టుకుంది. ఈమధ్య ఆయనకు కోపం జాస్తి అయింది. అది హజమే మరి. ఆ యాక్సిడెంట్ తర్వాత ఆయన విత పరిస్థితే అన్నివిధాలా మారిపోయింది. యన్ను తప్పుపట్టి ప్రయోజనంలేదు.

''పాలు రావడం ఆలస్యమైందండీ! ఇంతకు ుందే కాంతమ్మ తెచ్చియిచ్చింది. మిల్క్ వాన్ క్కడో చెడిపోయిందట!''

స్వయంగా కాఫీ త్రాగించింది శాంతి.

''సిగరెట్!''

గోల్డ్ ఫ్లేక్ ఫిల్టర్ సిగరెట్‌ను అతని నోట్లో ట్టి, అగ్గిపుల్ల వెలిగించి, ముట్టించింది. కసిగా గిరెట్ పీలుస్తూ శూన్యంగా చూస్తూ వుండి ియాడు రాంమ్మోహన్.

పొయ్యిమీద పెట్టిన పాలు ఏమైనాయోనని బగబా వంట గదిలోకి వెళ్లింది శాంతి. ''మమ్మీ! కు బోర్న్‌విటా!'' అంటూ నీలిమ తల్లి దగ్గ ు వచ్చింది.

గ్లాసులో పాలుపోసి, బోర్న్‌విటా డబ్బా సింది. అందులో బోర్న్‌విటా లేదు. ఎంత ర్చినా ఓ పావుస్పూన్ బోర్న్‌విటా కూడా లలేదు.

నీలిమ అలిగింది. ''నాకు పాలొద్దు'' అన్నది గ్గరగా.

''తాగమ్మా! పాలల్లో అన్ని విటమిన్సూ వుంటాయి. బోర్న్‌విటా లేదు. మన పరిస్థితి మారింది. బోర్న్‌విటా ఖరీదు కూడా పెరిగిపోయింది. దాన్ని కొనలేం. పాలు తాగడమే అలవాటు చేసుకోమ్మా! వొంటిక్కూడా మంచిది'' బ్రతిమలాడింది శాంతి.

ససేమిరా ఒప్పుకోలేదు నీలిమ.

'నాకు బోర్న్‌విటాయే కావాలి' అంటూ గంతు లేయసాగింది.

శాంతికి కోపం వచ్చింది. కసురుకుంది. అయినా నీలిమ వినలేదు. మారాం చేయసాగింది. ఓ దెబ్బ వేయడానికి చేయెత్తింది కోపంతో.

కెవ్వున కేకవేసింది నీలిమ–దెబ్బ పడ్డట్టే!

''శాంతీ!'' గర్జించాడు రాంమ్మోహన్.

అప్రతిభురాలై భర్తకేసి చూసింది శాంతి.

''శాంతీ! వున్నకొద్దీ నీ మతిపోతోంది. ఆ పసిదాన్ని కసురుకొని, కొట్టబోతావేం? బుద్ధిలేదూ! పాపం దానికేం తెల్సు–మనకు దాపురించిన అభాగ్య స్థితి? మన దౌర్భాగ్యాన్ని దానికి తెలియనివ్వకు. బోర్న్‌విటా అయిపోతే కొనుక్కొని తెచ్చి, త్రాగించు. అంతే! దానిముందు బీద అరుపులు అరిచావంటే నేనూరుకోను!''

''అదికాదండీ!''

''ఏదీకాదు! ఇంకా ఎదురు చెప్పకు. చేసిన తప్పుకు సమర్థనెందుకు?''

శాంతి మాట్లాడలేదు.

''నీలూ! ఈ పూటకు పాలు తాగమ్మా! రేపట్నుంచీ బోర్న్‌విటా తాగుదువుగాని. నా మాట వినమ్మా!'' అన్నాడు రాంమ్మోహన్ బ్రతిమాలుతూ.

నీలిమ పాలు త్రాగింది అయిష్టంగానే.

ఆ సాయంత్రం బజారు కెళ్లింది శాంతి బోర్న్‌విటా, ఇడ్లీరవ్వా, కాఫీపొడి మొదలైన చిల్లర సరకుల్ని తీసుకురావటానికి. ఆమె రిక్షాలో వెళ్లకుండా నడిచే వెళ్లివొచ్చింది. అందుచేత కొంచెం ఆలస్యమైంది. ఈ లోపల చిన్న సంఘటన జరిగింది. ఆమె బజారు కెళ్లిన పది నిముషాలకు ఏదో ఆలోచిస్తూ సిగరెట్టు కాల్చుకో మనసైంది రాంమ్మోహన్‌కు. నీలిమను పిల్చి అగ్గిపుల్ల వెలిగించమన్నాడు. ఆ పిల్లకు సరిగ్గా చేతకాలేదు. పెట్టెలో వున్న మూడు పుల్లల్ని వెలిగించగా, గాలికి ఆరిపోయాయి. ఇంట్లో కొత్త అగ్గిపెట్టె కనబళ్లేదు. అది పెద్ద కోప కారణమైంది రాంమ్మోహన్‌కు. అగ్గిపెట్టె కోసం నీలిమ వెతికింది గానీ, ఆ పిల్లకు కనబళ్లేదు. ఒక స్టూలు వేసుకు వంటగది అల్మైరాలో వెతుకుతూ, జారి కిందబడి కెవ్వున కేకేసింది.

నీలుకు ఎక్కడ దెబ్బతగిలిందేమోనని రాంమ్మోహన్ భయపడ్డాడు కాని అక్కడకు వెళ్లి చూడలేని అశక్తుడు. అందుచేతనే కోపావేశంతో కరకరలాడిపోయాడు. కొంచెం సేపటికి నీలిమ ఏడ్చుకొంటూ తండ్రి దగ్గర కొచ్చింది. రాంమ్మోహన్ ఓదార్చాడు. ఆ సంఘటన జరిగిన పావుగంటకు ఇంట్లోకి వచ్చింది శాంతి.

''అప్పుడే వొచ్చావేం, పొద్దు గూకందే!'' అన్నాడు రాంమ్మోహన్ కటువైన వ్యంగ్యంతో.

''నడిచొచ్చాను.''

''అఘోరించలేకపోయావ్? అందాన్ని వీధిలో వాళ్లందరికీ చూపెడుతూ, వొయ్యారంగా నడిచి వొచ్చావన్నమాట!... ఇక్కడ మేం ఏం అయిపోయినా దిగుల్లేదు!''

శాంతి మనస్సు కలుక్కుమంది.

''ఏమైందండీ!''

''బ్రతికేవున్నాం. ఏం కాలేదు?... శాంతీ! నా ఈ దుస్థితికంతా నువ్వే కారణం. నన్ను శాశ్వతంగా అశక్తుణ్ణి, అవిటివాణ్ణి, అప్రజయోజకుణ్ణి చేశావు!''

''నేను చేసిందేముందండీ! మీకు జరిగిన యాక్సిడెంట్‌కు నేను బాధ్యురాలినా?''

''యాక్సిడెంట్లు కర్మకొద్దీ జరుగుతాయి శాంతీ! అందుకు నేను బాధపడడంలేదు. నన్నెందుకు బ్రతికించావు? నా కాలూ, చేయీ తీసి వేయడానికి ఎందుకు ఒప్పుకున్నావ్? నన్ను శాశ్వతంగా పనికిరానివాడినిగా ఎందుకు చేశావ్? నా సంగతి నీకు తెల్సుగదా! నా మనస్తత్వాన్ని అర్థం చేసుకొన్నదానివికదా! రేపు ఏం కాబోతోందో అనే ఆలోచనలేని నిర్లక్ష్యమైన తత్వం నాది. అలాంటి వాడిని బ్రతికినంతకాలమూ అవిటివాడిగా, కొరగాని గొంగలిగా యీమూల పడివుండేదా? యిదేనా నువ్వు నాకు విధించే శిక్ష! నేను నీకు ఏం ద్రోహం చేశానని?'' అన్నాడు రాంమ్మోహన్ ఆవేశంతో.

ఆ మాటలు ఆమె హృదయంలో పదునైన బల్లేల్లా గుచ్చుకున్నాయి. మొహంలోకి ఏడ్పు పడదోసుకొచ్చింది.

''అదేమిటండీ! నా చేతులతోనే మిమ్మల్ని చంపుకోమంటారా? ఆపరేషన్ చేయకపోతే మీ ప్రాణాలు దక్కవని పెద్ద డాక్టరుగారన్నారు. మీ ప్రాణాలకంటె నాకు ముఖ్యమేమిటి? ఆ పరిస్థితుల్లో ఏ భారతీయ స్త్రీ మటుకు అంతకంటే ఏం

జరిగిన కథ 2 : ప్రేమించి పెళ్లి చేసుకున్న రాంమ్మోహన్, శాంతిల అనురాగ ఫలం నీలిమ. ఎంతో వైభవంగా ఏడవ వెడ్డింగ్ యానివర్సరీ జరుపుకుంటారు. స్కూటర్ ప్రమాదంలో కాలూ, చేయీ పోగొట్టుకుంటాడు రాంమ్మోహన్.

చేస్తుంది? తన మాంగల్యాన్ని తానే త్రెంచుకుంటుందా?"

"బతికినంతకాలమూ భర్తను నరకకూపంలో కుళ్ళి చావమనేకంటే, అదే మేలు శాంతీ! వివేకవంతురాలైన భార్య అయితే ఈ నిర్ణయం తీసుకోదు. భర్తను నిజంగా, నిష్కల్మషంగా ప్రేమించే భార్య అయితే, భర్త మనస్తత్వాన్నీ, జీవన వైఖరినీ గ్రహించిన భార్య అయితే—ఆ పరిస్థితుల్లో భర్త మరణాన్నే కోరుకొంటుంది. భర్తను సజీవమైన సమాధి చేసేకంటే, తన నుదుట కుంకుమను తొలగించుకోవడానికే ఆదర్శమైన భార్య నిర్ణయం తీసుకొంటుంది శాంతీ!"

"అన్నీ ఆలోచించానండీ! మీ బతుకే నాకు ముఖ్యంగా తోచింది. మీరు లేకపోతే నేనేం కావాలి? నీలు ఏం కావాలి? చెప్పండీ!"

"ఇలా అవిటివాడుగా వుండి నేను ఎవరికి ఉపయోగపడతాను? నాకు నేనుగా కుమిలిపోతూ, కృశించి పోవడంకంటే—నా వల్ల ఏం ప్రయోజనం ఎవరికీ లేదు. ఇటు కుటుంబానికీ పనికిరాను. అటు సంఘానికీ పనికిరాను. అటువంటప్పుడు బతుక్కి అర్థంలేదు. అర్థంలేని బతుకు వ్యర్థమే. పైపెచ్చు ఈ వ్యర్థమైన బతుక్కి తీరని వ్యధ వొకటి. సంపాయించలేను. పోషించలేను. నాకు నేనుగా బతకలేను. జీవితాంతం నన్ను నువ్వే పోషించాలి."

"అది నా ధర్మమూ, కర్తవ్యమండీ! నేను జీవితాంతమూ కష్టించి, మీకూ, నీలుకూ ఏ లోటు రాకుండా చూస్తాను. మీ సుఖమూ, శ్రేయస్సూ, సంతృప్తీ తర్వాతనే నేను. నా జీవితాశయం కూడా అదేనండీ!"

"మన ఆశయాలు ఉన్నతమైనవి కావచ్చు. అవి నెరవేరే అవకాశాలు వుండాలిగదా! ఒక ఆడదాని దయాభిక్షమీద ఆధారపడి జీవించమంటావ్? నీ సంపాదనకు ఎదురుచూస్తూ కూర్చుని బతకమంటావ్? అంతేగా!"

"మీకు జరిగిన దారుణానికి గుండె గాయంతో, తీరని దుఃఖంతో కుమిలి కుమిలి ఏడుస్తున్నాను. నన్నేం చేయమంటారు? చెప్పండి! భర్తను బతికించుకోవడం భార్య నేరమా? భర్తను పోషించుకొనే హక్కు భార్యకు లేదా? పరిస్థితుల్ని మనం శాసించలేనప్పుడు, పరిస్థితులు శాసించినట్లు బతకాలి."

"నా యీ స్థితిని నువ్వే శాసించావు శాంతీ! అందుకు అనుభవించు! నేను జీవితంతో రాజీ పడలేను. ఇంతవరకూ జీవితమంటే వెన్నెలే అనుకున్నానుగానీ, దాని వెనుక చీకట్లు వుంటాయని వూహించలేదు. ఆ చీకట్లను నేను భరించలేను. నన్ను నువ్వు బతికించుకున్నావు. నా బతుకు నిశ్చింతగా, ఆనందంగా జరిగిపోయేట్టు చూడాల్సిన బాధ్యత నీది. నాకు ఏ కష్టంకలిగినా, ఏ కొరత ఏర్పడ్డా, ఏ అవసరం తీరకపోయినా — నేను సహించను. సహించలేను. గుర్తుంచుకో!" అన్నాడు రాంమ్మోహన్ తీవ్రమైన కసితో.

"ఈ బాధ్యతను నేను సంతోషంగా స్వీకరిస్తానండీ! మీరేమీ దిగులు పెట్టుకోకండి నాబొందిలో వూపిరున్నంత వరకూ మీకు ఏ లోటూ రానివ్వను. ఏ ఇబ్బందినీ కలిగించను. హామీ ఇస్తున్నాను" అన్నది శాంతి గొంతులో దుఃఖోద్వేగం వుబికిరాగా.

'నా బతుకులో సుఖానికి భార్యనుంచి హామీ తీసుకోవాల్సిన దుర్గతి పట్టింది భగవంతుడా!' అనుకున్నాడు రాంమ్మోహన్ సిగరెట్‌ను నోట్లో పెట్టుకుంటూ.

అగ్గిపెట్టె తెచ్చి, అగ్గిపుల్లతో ఆ సిగరెట్‌ను వెలిగించింది శాంతి.


రాంమ్మోహన్‌కు అశక్తత కారణంగా ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం పోయింది. ఉద్యోగ నిర్వహణ కాలంలో యాక్సిడెంట్ జరగలేదు కాబట్టి కంపెనీనుంచి అతనికి నష్టపరిహారంగా పైసా కూడా లభించలేదు. లారీ డ్రైవర్ ఆచూకీయేలేదు. బ్యాంకులో వున్న కాస్త బాలెన్సూ హాస్పటల్ ఖర్చులకూ, ఇంటి అద్దెకూ, ఇతరత్రా చిల్లర మల్లర ఖర్చులకూ అయిపోయింది.

ఆ నెలాఖరుకే విధిగా ఓ చిన్న ఇల్లు అద్దెకు తీసుకొని అందులోకి మారవల్సి వచ్చింది.

5


మానవుల జీవితాల్లోని సుఖదుఃఖాలూ, శాంతీ అశాంతులూ, ప్రేమానురాగాలూ, ఆనంద విషాదాలూ, మమతానుబంధాలూ, ఆశ నిరాశలూ అదృష్ట దురదృష్టాలూ, విశ్వాసాలూ, భయాలూ ఎక్కువభాగం ఆర్థికమైన హెచ్చుతగ్గులపైనే ఆధారపడి వుంటాయి. ఆర్థికసంబంధమైన ఒడుదుడుకలకు అతీతమైన బతుకులు బహుకొద్దిమాత్రమే. ఆర్థికసౌష్టవం లేని కుటుంబాలకు అడుగడుగునా సమస్యలూ, చీకాకులూ ఎదురవుతూనేవుంటాయి. వాటిని అధిగమిస్తూ సంసార శకటాన్ని ముందుకు లాక్కుపోవటానికి భవిష్యత్తుమీద అచంచలమైన విశ్వాసాన్ని కుదుర్చుకోవాలి. ఎక్కువమందికి జీవితం నిరాశలపుట్ట. వాటిని భ్రమలుగా భావించి, కప్పిపుచ్చుకొని, కాలం తెచ్చిపెట్టే మంచికోసం ఆశలు పెంచుకొంటూ ప్రయాణం చేయవల్సిందే అనుకొంది శాంతి ఆ సాయంత్రం.

ఇల్లు గడవడం కష్టంగావుంది. ఇల్లు మారకముందే ఫ్రిజిడేర్ అమ్మేయడం జరిగింది. దానికి పదమూడువందల రూపాయలు వచ్చాయి. అది అంతకుముందే సెకండ్‌హ్యాండ్‌ది కాబట్టి, అంతకంటె ఎక్కువసొమ్ము రాలేదు. అందులోనూ



యువతరం

!. విజయ బెంగళూరులో బి. యస్‌సి. చదువుకున్నాడు. ఎందుకంటే యింగ్లీషు మీడియమ్ ...సం అన్నాడు. అక్కడ చదువుకుంటూ వార్షిక కార్య(క్రమాల్లో తెనుగు ఏకపా(త్రాభినయం చేసి (ప్రయిజు పుచ్చుకున్నాడుట. దానిమీద అక్కడ విద్యార్థులు యితనిపై విర్చుకుపడ్డారట! ఎక్కణ్ణించో వచ్చి మరో భాషలో నటించి నువ్వు (ప్రయిజు తీసుకుంటావా? అని — విజయకి పట్టుదల పెరిగి, మరుసటి ఏడాది కన్నడంలోనే ఏకపా(త్రాభి



నయం చేసి (ప్రశంస అందుకున్నాడు. కెమి(స్ట్రీ బొటనీ జువాలజీలు చదువుకున్నా నాటకాలు పిచ్చి ఎక్కువ. మిమి(క్రీ కూడా చేస్తాడు. మంచి ఔత్సాహిక నటుడని పేరు తెచ్చుకున్నాడు. బెంగళూరులో సహవిద్య, చాలా గమ్మత్తుగా వుంటుంది. మనవేపులాగా క్లాసుల్లో అమ్మాయిలు అబ్బాయిలు వేరే వేరే కూర్చోరు. — ఎవరి యిష్టం వాళ్లది. ఎలాపడితే అలాగా అంతా కలిసి కూర్చుంటారుట. అయినా తాను అమ్మాయిల జోలికి పోలేదు అని చెప్పాడు విజయ. మళయాళం, కన్నడం చి(త్రాలు చూశాడు ఎక్కువ. తెనుగులో ముత్యాల ముగ్గు నచ్చిన చి(త్రం.

తీరికగా వుంటే మాగజేన్స్ తిరగేస్తాడు. ...వల అంతగా చదవలేదు. ''స్విమ్మింగ్'', ''చదరంగం'' లాంటివి యిష్టం. పాలిటిక్స్ అంటే అయిష్టం. కాని ప(త్రికలు రోజూ తిరగేస్తూండటం మా(త్రం అలవాటు. అన్నంతోపాటు గోధుమ ఆహారం కూడా తింటేనే మంచిది శరీరానికి ధరలకీ కూడా అంటాడు యీ యువకుడు.

ఇరవై రెండు సంవత్సరాల యీ అబ్బాయికి ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్ నటనలో మంచి శిక్షణ పొంది నటుడవ్వాలన్నది పట్టుదల. అన్నీ మంచి అలవాటులే వున్నాయి అని సగర్వంగా చెప్పుకుంటున్న యితడు మంచి నటనలో శిక్షణ కూడా పొందాకా యిదే మంచి అలవాట్లు వుంచుకునే పట్టుదలతో నటనలో కూడా ఉత్తీర్ణుడు కాగలడని ఆశిద్దాం.

— [పిరాజీ]

(శ్రావణ సంధ్య

బ్బు అవసరమై వస్తువుల్ని తెగనమ్ముకొనేవాళ్ల, 'నేవాళ్ళకు బాగా లోకువ. ఆ డబ్బుతో రెండు ాసాలపాటు ఆర్థికమైన చింతన లేకుండానే గడిచి 'యింది. ఆ తర్వాత చెరువులో నీళ్ళు ఎండిపోయి 'య్! ఆదాయం (ప్రవాహంలా వస్తూంటే, ర్చులకు ఎంత డబ్బు అయిపోతూన్నా ఆట్టే నబడదు. నిల్వ నీరు సూర్యరశ్మికి ఇంకిపోకుండా ంతకాలముంటుంది? శాంతి ఆర్థిక పరిస్థితి ట్లానే అయింది.

సిగిరెట్లకు భర్తకు రోజూ అయిదున్నర ాపాయలైనా కావాలి. నీలుకు మూడుపూటలూ 'లూ, బోర్న్‌విటా, బిస్కెట్లూ కావాలి. కనబడ్డ ట వస్తువునల్లా కొనమని గోలచేస్తుంది. లేక 'తే తం(డితో ఫిర్యాదు చేస్తుంది. తనకు గానీ, ుకుగానీ రవ్వంత లోటువచ్చినా ఎగిరి పడతా 'యన. తాను పడుతున్న ఆర్థిక ఇబ్బందుల్నీ, ఇల్లు పటానికి తాను క్షణక్షణమూ అనుభవిస్తూన్న రకాన్నీ ఆయనకు తెలియనివ్వకుండా సాధ్యమైనంత ంరకు శాంతి జా(గత్తపడుతూనే ఉంది. ఆయ కూ, నీలుకూ ఏ లోటూ రానివ్వనని తాను వాగ్దానం సింది. తాను పస్తులు వుండి అయినాసరే, ఆ 'గ్దానాన్ని నిలబెట్టుకోవాలి అనేది ఆమె ఉద్దేశము.

రెండు రోజుల్లో బియ్యమూ, పప్పు దిను ంలూ, బోర్న్‌విటా, కాఫీపొడీ మొదలైన వస్తు ులు నిండుకొంటాయని (గహించిన శాంతి ఆరోజు 'యంకాలం తీ(వంగా ఆలోచించ సాగింది- డబ్బును ంకరిండం ఎల్లాగా అని. తనకు అడిగిన వెంటనే బ్బు అప్పుగా ఇచ్చేవాళ్ల ఎవరున్నారా అని పది ముషాలపాటు ఆలోచించింది. బి. యస్‌సీ. లో క్లాస్ ంట్ అయిన శైలజ ఆమె మనస్సులో మెదిలింది. ౖలజ ఒక జూనియర్ కాలేజీలో బోటనీ లెక్చరర్‌గా నిచేస్తూన్నది. ఆమధ్య చిక్కడపల్లిలో కనబడి (డసుకూడా ఇచ్చింది. ఆ అ(డసు (ప్రకారమే ఆమె ంటికి వెళ్ళింది శాంతి.

పిచ్చాపాటీ పది నిముషాలు మాట్లాడుకున్నాక, 'ను వొచ్చిన పనిని బయటపెట్టింది శాంతి—బాధ ంతా గొంతులో ఇముడ్చుకొని. అప్పు అడగటమనేది ఆమెకు జీవితంలో అదే తొలిసారి. శాంతి పరిస్థితిని (గహించిన శైలజ, 'లేదు' అనలేకపోయింది.

''శాంతీ! (ప్రస్తుతం నాడబ్బు అంటూ నాదగ్గర పది రూపాయలు కూడా లేవు. ఆ మాట చెప్పడానికి నిజంగా నాకెంతో బాధగా వుందంటే నమ్ము! లక్షాధికారులక్కూడా డబ్బు అవసరాలు వస్తూవుంటాయి. ఎవరో ఒకర్ని అప్పు అడగక తప్పదు. అయితే, ఇప్పుడు నాదగ్గర ఒక మూడొందల రూపాయలున్నాయి. అవి నావికావు. ఓ (ఫెండ్ నాదగ్గర దాచుకుంది. అవి యిస్తాను. నీ అవసరాలు గడుపుకో! మళ్ళీ ఆమె వొచ్చి నన్ను అడిగినప్పుడు నిన్నడుగుతాను. ఏం?''

''అల్లాగే!'' అన్నది శాంతి ఆ బాకీని ఎప్పుడడిగితే అప్పుడు ఎలా తీర్చడమా? అన్న ముందు ఆలోచన లేకుండానే.

శైలజ వద్ద మూడొందల రూపాయలు అప్పుగా తెచ్చిన శాంతికి కొంత 'రిలీఫ్' కలిగింది తాత్కాలికంగా. మనస్సులో శైలజకు వేయి నమస్కారాలు చెప్పుకుంది.

సరుకులు తేవడానికి శాంతి బజారుకు వెడుతూంటే,

''శాంతీ! ఓ కార్టన్ గోల్డ్‌ఫ్లాక్ సిగిరెట్టు పెట్టెలు తీసుకురా నాకు. పద్దాక ఒకటీ, రెండు పెట్టెలు చిల్లరగా తెప్పించడం విసుగ్గావుంది'' అన్నాడు రాంమ్మోహన్.

''ఎంత అవుతాయండీ!''

''అరవైయెనిమిది రూపాయలదాకా కావచ్చు.''

''అంటే ఎన్ని పెట్టెలు వస్తాయి?''

''పాతికె!''

''అంత ఖరీదే!'' అన్నది శాంతి నోరుజారి.

''అవును. నా (బతుకే ఖరీదైంది శాంతీ! ఈ ఖరీదైన (బతుకును నువ్వు భరించడం — వాగ్దానం చేసినంత సులభంకాదు. అక్కడికీ సిగిరెట్ల ఖర్చులు తగ్గించుకున్నాను — (బాండ్ మార్చుకొని. అంతకుముందు (త్రీ ఫైవ్స్, డన్‌హిల్, బెన్సన్ సిగిరెట్లు కాల్చేవాడ్ని. అన్నీ ఫారిన్‌వి. నీకు భారం తగ్గించటానికే అలవాట్లను చంపుకొన్నాను. సిగిరెట్లు తేవటానికి డబ్బు లేదా?''

''ఉన్నదండీ! తప్పకుండా తెస్తాను.'' అన్నది శాంతి.

''అగ్గిపెట్టెలుకూడా ఓ డజను పట్టుకురా.''

''ఇంకా మీకేం కావాలి?''

''ఏమీ వొద్దులే!... వారం వారం టైమ్ మేగజేన్, న్యూస్‌వీక్ చదివేవాణ్ని, ఇప్పుడవన్నీ మానుకున్నాను. వొచ్చిన (ప్రతి ఇంగ్లీషు సినిమా చూసేవాణ్ని, రోజూ టెన్నిస్ ఆడందే పొద్దుకూకేది కాదు. వారానికి ఒకసారైనా (ఫెండ్స్‌తో బార్‌కు వెళుతూవుండేవాణ్ని, ఆ రోజులు వేరు; ఆ జీవితం వేరు శాంతీ! అందరికీ ఒక జన్మ — ఒక జీవితం. నాకు మటుకు జన్మ ఒకటె అయినా, జీవితాలు రెండు! వెన్నెలలాంటి మొదటి జీవితం ముగిసింది. ఇప్పుడు చీకటిలాంటి రెండో జీవితంలో శాప(గస్తుడ్ని అయి దారుణంగా అజ్ఞాతవాసం అనుభవిస్తున్నాను. జీవితం మొదటి భాగంలో వేసిన తప్పటడుగులకు ఇప్పుడనుభవించేది శిక్ష కావచ్చు.''

''మీరట్లా మాట్లాడితే నేను క్షణం (బతకలేనండీ! జరిగిన జీవితానికీ, జరుగుతూన్నదానికీ పోల్చుకొని మాటిమాటికీ మీరు బాధపడితే — నాకు కాలూ, చెయ్యీ ఆడదు. ఎంతో ధైర్యాన్ని కూడగట్టుకొని, మొండిగా (బతుకుతున్నాను. మీరుకూడా అలా మాట్లాడితే నాలోని ధైర్యం జ(రున జారిపోతుందండీ! ఆర్థిక బలం లేకపోయినా ఆత్మబలంతో జీవిస్తున్నాను. దానికీ (గహణం పడితే, మన సంసారాన్ని (గహాలు కూడా రక్షించలేవు.''

''మనకు పట్టిన (గహాలు రక్షించేవి కావు శాంతీ, భక్షించేవి. అందుకే మనకీ గతి పట్టింది.''

''పట్టిన గతికి ఇప్పుడు విచారించి ఏంలాభమండీ! మనలో ధైర్యమూ, స్థైర్యమూ ఉండాలి గానీ. జీవితంలో అదృష్టమూ, దురదృష్టమూ అనేవి మనిషికి కుడి, ఎడమ చేతుల్లాంటివి. జీవితానికి దురదృష్టం చుట్టుకొన్నప్పుడే సహనంతో, ధైర్యంతో ఎదుర్కోవడంలోనే జీవితానికి అర్థం వుంది.''

''జీవితానికి పట్టిన మబ్బుల్ని పార(దోలే శక్తి, సామర్థ్యాలు నాకు లేవుగా! వాటిని భగవంతుడు

భౌతికంగా తొలగించాడు. కష్టాల్ని నేనేమి ఎదుర్కోనేది ?''

''మీరేమీ ఎదుర్కోనక్కరలేదండీ! మనస్సును రాయి చేసుకోండి. భవిష్యత్తుమీద విశ్వాసం వుంచండి. మన కష్టాలు జీవితం మీద విశ్వాసాన్ని కోల్పోయేటంతవి కావు అని నా నమ్మకం. ఆ నమ్మకాన్ని మీరూ ఏర్పర్చుకోగలిగితే నాకు ధైర్యం చిక్కుతుంది. ఆ ధైర్యంతో ఎన్ని కష్టాలనైనా, సమస్యలనైనా చిరునవ్వుతో ఎదుర్కొంటాను.''

నిరాశావాదిలా.నిర్లిప్తంగా చిరునవ్వు నవ్వాడు రాంమ్మోహన్.

''ఒక అరగంటలో వస్తానండీ!'' అంటూ ప్లాస్టిక్ బాగ్ పట్టుకొని బయలుదేరింది శాంతి.

''ఓ సిగిరెట్టు వెలిగించి వెళ్ళు'' అన్నాడు రాంమ్మోహన్.

ఈ మధ్య సిగిరెట్లు త్రాగడం ఎక్కువైంది రాంమ్మోహన్‌కు — జీవితాన్ని గురించిన ఆలోచనలతో, చీకాకుతో, ఏమీ తోచకపోవడంతో, ఈ స్థితిని తెచ్చిపెట్టిన విధిపై కసితో, భార్యపై కోపంతో, విసుగుతో, అయోమయంతో.

6

తెల్లవారుఝామునుంచీ జోరున వర్షం కురుస్తోంది. మధ్యలో మూడు నిముషాలు కూడా ఎడతెరిపి లేదు. వాన కాస్త తగ్గుతుందేమోనని అయిదున్నరదాకా వరండాలో నిలబడింది శాంతి. వర్షం తగ్గుమొహం పట్టేట్టులేదు.

అప్పటికే రాంమ్మోహన్ నిద్రనుంచి లేచాడు. సిగిరెట్ త్రాగుతూ — ''పాలు తెచ్చావా?'' అన్నాడు.

''ఉ...! ఇప్పుడెళ్లి తెస్తాను'' అంది శాంతి నేరం చేసిన హీనస్వరంతో

''ఇంకెప్పుడు తెచ్చేది ? నీ పాడుపు మండినట్టే వుంది. సీసాకు నెలకు రూపాయిన్నర యిస్తే ఆ కాంతమ్మ తెచ్చేదిగా పాలు ? రెండు పూటలా నువ్వే వెళ్ళి, క్యూలో నిలబడి పాలు తేవాలా ? — పనిమనిషిలాగా ! నీ కెన్నిమాట్లు చెప్పినా బుద్ధిలేదు శాంతీ! అనుభవిస్తూన్న బీదరికాన్ని పదిమందికీ తెలియజేయాలంటావ్ ? — మాంసం తింటూన్న వాళ్ళు బొమికెలు మెడలో వేసుకు తిరగాలా ?

''కాదండీ ! కాంతమ్మ సరిగ్గా తేవడంలేదు. అందరి యిళ్ళకూ యిచ్చి, మన ఇంటికి వచ్చేటప్పటికి రెండు బార్లు పొద్దెక్కుతుంది. మీకేమైనా నిద్ర లేవగానే కాఫీ కావాలాయె! అంచేత నేనే తెస్తున్నాను.''

''ఈ కుంటిసాకులు నా దగ్గర చెప్పకే! కాంతమ్మ కాకపోతే కోటేశ్వరమ్మ! పావలా ఎక్కువ వాళ్ళ మొహాన పడేసి, ముందు మనింటికి తెమ్మంటే తీసుకురాదూ !... ఈ వానలో ఎట్లా పోతావ్ ?''

''గొడుగేసుకు వెళ్తాలెండి'' అంటూ శాంతి పాత గొడుగు తీసుకొని, పాల సీసా పుచ్చుకొని వానలోనే బయలుదేరింది మిల్క్‌బూత్ దగ్గరకు.

తాను ఎంత నిబ్బరంగా, సాదుపుగా ఇల్లును గడుపుకొస్తుందో ఆయనకేం తెలుసు ? ఇంకా పూర్వపు దర్జాలూ, ధాష్టీకమూ ఆయనలో తగ్గలేదు — ఇంత జరిగినా ! తనే మాన్పించింది కాంతమ్మను. నెలకు మూడు సీసాలు తెప్పిస్తే — నాలుగున్నర రూపాయలు ఇచ్చుకోవాలి. ఆ డబ్బు ఆదా చేస్తే కూరగాయలకైనా వస్తుంది. అవతల పైసా ఆదాయం లేనప్పుడు, అప్పులు తెచ్చుకొనో, ఇంట్లో సామాను అమ్ముకొనో తింటూన్నప్పుడు రూపాయి మిగిలినా మిగిలినట్లే ! మరో అవసరానికి అక్కరకొస్తుంది. ఆ మాత్రం ఆయనకు గ్రహింపు లేదాయె!... శైలజ నుంచి మూడొందలు తెస్తే — ఇప్పుడు మూడు రూపాయలు కూడా నిండుగా లేవు. ఇవాల్టికి బియ్యం లేవు. కూరగాయలు లేవు. ఎట్లా రోజు గడవడం ?... ఆ వర్షంలో సగం తడుస్తూ, హవాయి చెప్పులు రోడ్డుమీద అక్కడక్కడా నిల్చిన వర్షపు నీటిని వాయిల్ చీర కుచ్చెళ్ళపైకి చిందిస్తూండగా, ఫర్లాంగు దూరం నడుచుకుంటూ వెళుతూ అనుకొంది శాంతి.

ఆమె పాలబూత్ దగ్గరకు వెళ్ళేసరికి ఎవ్వరూ లేరు. పాల సీసాలు ఇచ్చే సుబ్బన్న డబ్బులు లెక్క చూసుకుంటున్నాడు. క్యూలో నిలబడే అగత్యం తప్పిందని ఆమె సంతోషించింది. పాల సీసానూ, చిల్లర డబ్బుల్నీ కౌంటర్‌లో పెట్టింది.

''పాలు అయిపోయినాయండీ! ఇవాళ వంద సీసాలు తక్కువగా వచ్చినయ్'' అన్నాడు సుబ్బన్న.

ఆమె మనస్సు ముల్లు గుచ్చుకున్నట్లయింది. గట్టిగా అడిగే ఓపిక కూడా లేకపోయింది. కాఫీ వేళకు యివ్వకపోతే ఆయనకు కోపం వస్తుంది. అందులో ఇప్పుడాయన ప్రతి చిన్న అసౌకర్యానికీ కోపం తెచ్చుకొని, విసుక్కొని, ఎదుటవాళ్ళను తిడుతున్నాడు. తనని తాను నిందించుకొంటున్నాడు. ఆయనలో కసి, ద్వేషం, అసహనం, అసంతృప్తి రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. అన్నింటికీ తన మీదనే విరుచుకుపడుతూ కొంత చల్లార్చుకొంటున్నాడు. ఆయన స్థితినీ, ఆర్థిక దుస్థితిలో యిరుక్కొన్న సంసారాన్నీ చూసి — ఓర్పు పెంచుకోవడం మినహా తనకీ మరో మార్గం కనిపించడం లేదు... నీలుకు పాలు ఇవ్వకపోతే గోలతో ఇంటి కప్పు లేపుతుంది. దానితో ఆయనకు చిరాకు మరీ హెచ్చుతుంది అనుకొంటూ శాంతి ఆ వర్షంలోనే మళ్ళీ వెనక్కు మళ్ళింది.

రెండు ఫర్లాంగుల దూరంలో పాల కోటమ్మ కొట్టు వుంది. అక్కడ కెళ్ళింది శాంతి. రూపాయి యిచ్చి నీళ్ల పాలు తెచ్చింది. వర్షం ఏమాత్రం తగ్గలేదు. కసిగా కురుస్తూనే వుంది.

''ఇప్పటిదాకా ఎక్కడ పాతుకుపోయావ్!'' అన్నాడు రాంమ్మోహన్ ఆమె వాకిట్లో వుండగానే. చెప్పింది శాంతి.

''త్వరగా కాఫీ తయారుచేసి ఏడువ్ ?''

''మమ్మీ ! నాకు బోర్నవిటాయే!'' అంటూ నీలిమ వచ్చింది.

శాంతి వెంటనే వంట గదిలోకి వెళ్ళి కిర్సనాయిలు స్టవ్ ముట్టించింది. అది వెలగలేదు. అందులో కిర్సనాయిలు లేదు. ఎట్లా ? ఏవేవో చితుకులూ, కాగితాలూ మామూలు పొయ్యిలో పెట్టి త్వరగా కాఫీ కాచి భర్త కిచ్చింది. నీలిమకు బోర్నవిటా ఇచ్చింది.

''ఇది కాఫీయా, కారపు నీళ్లా ?'' అన్నాడు రాంమ్మోహన్ ఒక్క కేకబెట్టి.

''బోర్నవిటా ఏం బాగాలేదు మమ్మీ'' ఫిర్యాదు చేసింది నీలిమ.

కాఫీ త్రాగటాన్ని శాంతి మానుకుంది ఖర్చుగా భావించి. అంతేకాదు. చాల అలవాట్ల ఆమె స్వస్తి చెప్పింది. రోజుకు ఒక్క పూటే అన్న తింటుంది. స్నో, పౌడర్, హెయిర్ ఆయి టూత్‌పేస్టు, సోప్ మొదలైనవాటిని ఆమె వాడట లేదు. అవన్నీ భర్తకోసమూ, నీలిమ కోసము ఆర్థిక ఇబ్బందులు ఆమెలో శారీరకంగానూ, మా సికంగానూ ఎన్నో మార్పులను తెచ్చినాయి. కుటు బానికి ఆర్థికమైన ఆసరా లభించే వరకూ విలా లకూ, వినోదాలకూ పైసాకూడా వ్యయం చే దల్చుకోలేదు. తాను కడుపు మాడ్చుకొన్నా, చి శల్యమైనా, వికృతంగా తయారైనా — రావ్‌క నీలుకూ ఏ లోటూ రానివ్వకుండా పాటుపడాల ఆమె పట్టుదల, ధ్యేయము. ఆ ధ్యేయసాధనకు త సత్తువనూ, ఆరోగ్యాన్నీ ప్రసాదించమని ఆ నిత్యమూ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ఉంటుంది.

[ఇంకా ఉం

★ సినిమా విశేషాలు :

వర్ధమాన నటుడు మురళీమోహ
అతని దర్శకులు

''జగమే మాయ'' చిత్రం ద్వారా హీర పరిచయమైన మురళీ మోహన్ అనతికాలం అభ్యున్నతి సాధించాడనే చెప్పాలి. అతి ముఖ్యమై క్రమశిక్షణను పాటిస్తూ క్రమక్రమంగా అంద సన్నిహితుడౌతున్న మురళీ ఇంతవరకూ తను చేసిన దర్శకుల గూర్చి తన స్వాభిప్రాయాలను నటుడికి ఇలా వెల్లడించాడు.





సి ని మా

లాల్‌గారు నన్ను వారి సోదరుడిలా చూస్తారు. అందుకే నాచే మంచి రిజల్ట్ రాబట్టాలని ఒక్కోసారి నన్ను మందలించేవారు. రామారావుగారి దర్శకత్వంలో నేను నటించకపోయినా, వారి అమూల్య సలహాలు వినడంద్వారా (ఈ చిత్రం షూటింగ్ సమయంలో) వారెంతటి గొప్ప దర్శకులో అర్థం చేసుకోగలిగాను.''

''కృషీవలా ఫిలింస్‌వారి ''వయసొచ్చిన పిల్ల'' చిత్రంలో పి. లక్ష్మీదీపక్‌గారి దర్శకత్వంలో నటించాను. లక్ష్మీదీపక్‌గారు చాలా సాదు స్వభావులు. ఎప్పుడూ నవ్వుతూ, పుర్షుల్లో అప్పుడప్పుడు కవిత్వం చెబుతూ అందర్నీ నవ్విస్తుంటారు. కోపాన్ని గూడా నవ్వులోనే చూపెట్టే స్వభావం వారిది. దీపక్‌గారి షూటింగ్ ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తుంటారు చాలామంది. అలాంటివారిలో నేనూ ఒకడ్ని.''

''ఏ. వి. కె. ప్రొడక్షన్స్ వారి ''లక్ష్మణరేఖ'' చిత్ర దర్శకులైన గోపాలకృష్ణగారు పెద్ద దర్శకుల వద్ద పనిచేసి అనుభవం గడించినవారు. అందుకే నేమో వారి మంచి అలవాట్లను ఆచరణలో పెట్టేవారు. ''నిండుకుండ తొణకదు'' అన్నట్టు నవ్వుతూనే నటీనటుల నుంచి తనకు కావలసిన నటన్ను చేయించుకుంటారు. వారు తప్పకుండా యింకా గొప్ప దర్శకులు అవుతారని అవాలని నా ఆశ.

''యన్. వి. యన్. ప్రొడక్షన్స్ వారి ''చిట్టెమ్మ – చిలకమ్మ'' చిత్రానికి దర్శకులైన పి. బ్రహ్మానందరావుగారు ఎన్నో వత్సరాలు ఎందరో దర్శకుల వద్దనో సహకార దర్శకులుగా పనిచేసి బోలెడంత అనుభవాన్ని గడించారు. దర్శకులుగా వారికిది తొలి చిత్రమే కావొచ్చు, కానీ వారు అనుసరిస్తున్న పథకాలను చూచినపుడు వారెప్పుడో దర్శకులై వుండాల్సిందనే భావన కల్గుతుంది. స్నేహశీలి. నేను దర్శకుడ్ని అనే వ్యత్యాసాన్ని కనబర్చక, అందరితోనూ సమంగా నడుచుకుంటూ, సమరసంగా సత్ఫలితాలు రాబట్టుకోగల సమర్థులు. అమలాపురం ప్రక్కన వున్న ''గోడిలంక''లో దాదాపు పై చిత్రం షూటింగ్‌కోసం ఒక నెలరోజులు వున్నాము. కానీ మేమేదో షూటింగ్‌లో పాల్గొంటున్నాము అనే భావన లేకుండా ఒక పిక్నిక్‌లా ఎంతో సరదాగా గడిపాం ఆ నెలరోజులు.''

తాతినేని దర్శకత్వం

''దేవుడు చేసిన పెళ్లి'' చిత్రానికి దర్శకత్వం నెరిపిన తాతినేని రామారావుగారు ఆ చి. లో



''ఎదురులేని మనిషి''లో వాణిశ్రీ

చిత్రాలకు నిర్దేశకత్వం వహించిన డి. యోగానంద్ గారి దర్శకత్వంలో నటిస్తున్నాను. వారెంతో నెమ్మదస్తులు. నిరాడంబరులు. అనవసర ప్రసంగాలకు, అనవసర కార్యక్రమాలకు దూరంగా ఉంటారు వారు. అలాంటి గొప్ప దర్శకుల వద్ద పనిచేయడం నిజంగా నా అదృష్టం.''

''శ్రీ విజయలక్ష్మీ నరసింహ ప్రొడక్షన్స్ వారి ''దేవుడు యిచ్చిన చెల్లెలు'' చిత్రానికి రాజశ్రీగారు దర్శకత్వం వహిస్తున్నారు. అందులో నేనొక మంచి పాత్రను ధరిస్తున్నాను. రాజశ్రీగారు సెట్లో ఎప్పుడూ ఏదో ఒక పాటపాడుతూ, హుషారుగా వుంటూ అందర్నీ యాక్టివ్ చేస్తుంటారు. మంచి మంచి కబుర్లు చెబుతూ కాలాన్ని తెలియకుండానే గడిపేసేట్టు సెట్లో సరదాగా వుంటారు రాజశ్రీగారు.



........మురళీమోహన్ భవిష్యత్తు.........

ప్రారంభ పాఠం

'నేను నటించిన తొలి చిత్రం పూర్ణచంద్రరావుగారు, పి. వి. సుబ్బారావుగారు తీసిన "జగమే మాయ". ఈ చిత్ర దర్శకులైన ఐ. యన్. మూర్తిగారు, మేము కొత్తవాళ్ళమనే భావన మానుంచి దూరం చేయాలని, కావాలని వేళాకోళం చేసేవారు. నటన ఏమీ బాగాలేదన్నట్టు అసంతృప్తిని వెల్లడించేవారు. తీరా ఆరా తీస్తే, మా మంచికోసం, షివరింగ్‌ను మాలో పోగొట్టడానికోసం అలా వాంటన్‌గా చేస్తున్నారని తెల్సింది. నిజంగా ఆనాడు వారలా మాలోని పిరికితనాన్ని పోగొట్టబట్టే, నేడు నేనిలా ఫ్రీగా నటించగలుగుతున్నానేమో. ఒక దర్శకునివద్ద జంకు పడకూడదు. చనువుగా మసలుతూ తెలియని విషయాలను తెల్సుకోవాలనే సత్యాన్ని ఐ. యన్. మూర్తిగారి ద్వారా తెల్సుకున్నాను.

దాసరి విధానం

"నా రెండవ చిత్రం "తిరపతి". వి. హెచ్. ప్రసాద్‌గారు నిర్మించిన ఈ చిత్రానికి దాసరి నారాయణరావుగారు దర్శకులు. ఆ చిత్రంలోని ఇన్‌స్పెక్టర్ పాత్రకు నేను బాగుంటానా అని ప్రసాద్‌గారు నారాయణరావుగార్ని అడగడం, దాసరిగారు నా పట్ల సదభిప్రాయాన్ని వ్యక్తం చేసి సరే అనడం జరిగింది. ఆపై వారి దర్శకత్వంలో రూపొందిన "రాధమ్మ పెళ్ళి", "ఎవరికివారే యమునాతీరే", "బలిపీఠం", "భారతంలో ఒక అమ్మాయి" చిత్రాల్లో విభిన్న పాత్రల నిచ్చి నన్ను ఎంతో ప్రోత్సహించారు. నారాయణరావుగారు గొప్ప దర్శకులే కాదు, మంచి నటులు కూడా. వారు చెప్పినట్లుగా కనీసం సగమైనా సరిగ్గా చేయగలిగితే ఆ నటుడికి మంచి పేరు వస్తుందని నా స్వానుభవంతో ధైర్యంగా చెప్పగలుగుతున్నాను. ఏ డైలాగును ఎలా చెప్పాలి, ఏ సీనులో ఎలా యాక్ట్ చేయాలని చాలా చక్కగా వివరంగా చెబుతారు. అనుకున్న ప్రకారం రిజల్ట్ రాకపోతే విసుక్కోకుండా ఒకటికి రెండు సార్లు చెప్తారు. వారితో ఎంతసేపు పని చేస్తున్నా, శ్రమ అనే బాధే వుండదు.

"సమత ఆర్ట్స్‌వారి "జేబుదొంగ" చిత్రంలో వి. మధుసూదనరావుగారి నిర్దేశకత్వంలో నటించే అవకాశం కల్గింది నాకు. వారు సెట్లో వున్నంతసేపూ ఎంతో గంభీరంగా వుంటారు. కానీ షూటింగ్ అయింతర్వాత ఎంతో సరదాగా వుంటారు మధుసూదనరావుగారు. ఎప్పుడూ (షూటింగ్ సమయంలో) ఏకాగ్రతతో వుంటారు. తామూహించిన ఫలితం వచ్చేదాకా 'ఓకే' ఓ. కే చేయరు."

లాల్ దగ్గర శిష్యరికం

"గజలక్ష్మి చిత్రవారి "అన్నదమ్ముల అనుబంధం" చిత్రంలో యన్. డి. లాల్‌గారి దర్శకత్వంలో హుషారైన పాత్రను ధరించాను. నిజానికి ఆ పాత్రకు కావల్సిన హుషారును వాల్లో కల్గించి, ఎంతో మెళ్ళే జంగా నటింపేటు చేశారు లాల్‌గారు.

నాకు చక్కటి వా... ...నాస్తావనిక నన్ను "జగమేమాయ" చిత్రంలో హీరోగా ఎన్నికచేసిన వారిలో రామారావుగారు కూడా ఒకరు. రామారావుగార్ని చూచినపుడు పెద్ద పెద్ద చిత్రాలు డైరెక్ట్ చేసిన వ్యక్తి వీరేనా అన్నంత సింపుల్‌గా, సౌమ్యంగా వుంటారు వారు. వారి దర్శకత్వంలో నటించడమంటే నాకెంతో యిష్టం."

శ్రీ గౌతమ్ పిక్చర్స్ వారి "ఈకాలం దంపతులు" చిత్రంలో ఎన్. టి. రామారావుగారు, నాగేశ్వరరావుగారు, శివాజీ, యం. జి. ఆర్. గార్ల

అల్లరిని మించిన అనుభవం

"మారుతీ ప్రొడక్షన్స్ వారి "బాబు" వర్ణ చిత్రంలో కె. రాఘవేంద్రరావుగారి దర్శకత్వంలో ఒక గెస్టు పాత్రను పోషించాను. వీరు తన తండ్రిగారు కె. ఎస్. ప్రకాశరావుగారి అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని నూతన పద్ధతులను అనుసరిస్తూ పయనించే స్వభావం గలవారు. వీరి కున్నంత మంది స్నేహితులు మరొకరికి వుండరేమో అన్పిస్తుంది. అంటే ప్రతి ఒక్కరితో యెంతో సోషల్‌గా వుంటూ గర్వం అనే పదానికి తావివ్వనివ్యక్తి.

"దేవుడులాంటి మనిషి"లో మంజుల





''కాశ్మీర్ బుల్లోడు''లో లక్ష్మి, మంజుల

నటరత్న అంగీకారం

వర్తును గుర్తించడంలో 'నటరత్న' బలే పెట్టారు. ప్రత్యగాత్మగారికి (సత్యా ఇంటర్నేషనల్) ఒక చిత్రం చేసిపెట్టడానికి నందమూరి అంగీకరించారు.

''మంచిమనిషి'' అంగీకారం 'మంచిమనిషి' దర్శకునికి మేలు చెయ్యగలదు.

జయసుధకు జయము

అగును అని ఏనాడో ప్రత్యగాత్మ వూహించారు గాబట్టే, తన చిత్రంలో పదహారు నిండిన పడుచుకు ద్విపాత్రాభినయం యిచ్చారు. ఆయనకు జయసుధ భవిష్యత్తు మీద ప్రగాఢ నమ్మకం ఉంది.

ఆమె ప్రస్తుత పరిస్థితిని పరికిస్తే, ప్రత్యగాత్మ వూహించిన పాపులారిటీ పొందడం తథ్యమనిపిస్తుంది.

సంపూర్ణ హాస్యనటుడు

ఈమధ్య కరుణ చిత్ర వారి ''వింతయిల్లు — సంతగోల'' చిత్రాన్ని చూశాను. మామూలుగా వస్తున్న చిత్రాలకు భిన్నంగా వున్నదీ చిత్రం. చిత్రం ఆద్యంతం నవ్వితీరాల్సిందే.

''హీరో — విలన్ — క్యారెక్టర్ యాక్టర్'' అయిన సత్యనారాయణ సంపూర్ణ హాస్యనటుడుగా కూడా రాణించగలడు అని ''వింతయిల్లు — సంతగోల'' తెలియచేసింది.

రమాప్రభ ''నాథా ... నాథా'' అంటూ రాజబాబును వెంటాడిన దృశ్యాలు కడుపుబ్బ నవ్వించాయి. శంకర్ సంగీతంలో వెలువడ్డ నాలుగు పాటలు ఒకదాన్ని మించి మరొకటి వుండి, ఆనందాన్ని కల్గించాయి.

చిత్రంలో నటించిన నాగభూషణం, శరత్ బాబు, నిర్మల, ప్రభ, చంద్రమోహన్, జయమాలిని గమ్మత్తయిన పాత్రలను బలేగా పోషించారు.



''వింతయిల్లు—సంతగోల''లో ప్రభ, శరత్‌బాబు

సినిమా

ముఖ్యంగా అప్పలాచార్య కలం గూర్చి ఎక్కువగా రాయాలి. ఎందుకంటె, నవ్వించడం చాలా కష్టం. అట్టి కష్టమైన పనిలో అప్పలాచార్య తన ప్రతిభను ప్రదర్శించాడు.

ప్రేక్షకులకు ఆనందపారవశ్యాన్ని కలిగించే కథాంశం గొన్న ''వింతయిల్లు — సంతగోల'' చిత్రానికి పి. లక్ష్మీదీపక్ దర్శకుడు. ఆయనకు యిలాంటి చిత్రం చెయ్యడం యిదే ప్రథమం.

ఈ చిత్రానికి కమలాకరరావు నిర్మాత, దయానంద్ సహనిర్మాత, వెంకన్నబాబు నిర్మాణ నిర్వాహకుడు. వినోద కాలక్షేపాన్ని అందించే ''వింతయిల్లు'' ''సంతగోల'' చెయ్యడమేగాక గల్లాపెట్టెను నింపగలదు కూడా. తారకరామ విడుదల.

జయకృష్ణ సాహసం

నటుడిగా కొన్నాళ్ళ తెరపై కన్పించిన జయకృష్ణ ఓ శుభ ముహూర్తాన నిర్మాత అయ్యాడు. తొలి ప్రయత్నంలోనే పెద్ద సాహసానికి పూనుకున్నాడు. ''బాలనాగమ్మ'' చిత్రాన్ని రంగుల్లో నిర్మింప నిశ్చయించుకున్నాడు. పట్టుదల గలవాడు కనుకనే చిత్రాన్ని పూర్తిచేశాడు. విద్వత్తు విలువ తెల్సినవాడు కనుకనే తన చిత్రానికి సంగీత దర్శకుడిగా సుసర్ల దక్షిణామూర్తిని పెట్టుకున్నాడు. చిత్రానికి కీలకమైన మాయల మరాఠీ పాత్రకు సత్యనారాయణను ఎంపిక చేయడంలోనే జయకృష్ణ దూరదృష్టి మన కర్థమౌతుంది. ఖర్చుకు వెనుకాడకుండా లక్షలు ఖర్చుపెట్టి సెట్లనిర్మాణం చేశాడు. జమున, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, రామకృష్ణ, ప్రమీల, పద్మనాభం లాంటి పెద్ద కాస్టింగ్‌నే పెట్టుకున్నాడు. జయకృష్ణ అభీష్టం జయప్రదం కావాలని ఆశిద్దాం.

సుసర్ల దక్షిణామూర్తి ఎంతటి ప్రతిభావంతుడో మనందరికీ తెల్సు. ''సలలిత రాగ సుధారస సారం'' అనే నర్తనశాలలోని పాటను విన్నపుడల్లా సుసర్ల సంగీత ప్రావీణ్యం ఎంతటిదో మనకు ద్యోతకమవుతుంది. సుసర్ల కంఠం వినే భాగ్యాన్ని ''బాలనాగమ్మ'' చిత్రం మనకు కల్గిస్తోంది. మాయల మరాఠీ సత్యనారాయణ క్షుద్రదేవతల వద్ద పఠించే అయిదు శ్లోకాలను సుసర్ల గాత్రం చేశారు. సుసర్ల గార్ని నిర్మాతలు సంగీత దర్శకుడిగా ఎందుకు ఎంపిక చేయడంలేదో! సంగీత జ్ఞానం వున్న ఇలాంటి గొప్ప వ్యక్తులు మరుగునే వుండిపోతే ఎలా ?

''బాలనాగమ్మ'' వర్ణ చిత్రాన్ని ఆబాలగోపాలం చూచి హర్షించే విధంగా తీశారు దర్శకులు సి. యస్. రావ్. మాటలతో సరిపెట్టేరకం కాదు రావ్. చేతల్లో తన సత్తా ఏమిటో చూపించే ధైర్యం గలవాడు మన రావ్. బాలనాగమ్మ చిత్రాన్ని ఎంత రంజుగా తీశాడనే నిజాన్ని చిత్రం విడుదల అనంతరం మీరే ఒప్పుకుంటారు. విద్వాన్ కణ్వశ్రీ మాటలు, పి. యస్. ప్రకాష్ ఛాయ, భాస్కరరాజు కళ సమకూరుస్తున్న ఈ చిత్రానికి కె. యం. నాయుడు నిర్వహణ. జయకృష్ణకు వలసిన ఉత్సాహాన్ని, ధైర్యాన్ని సరఫరాచేసే వ్యక్తే ఈ నాయుడు. ఈ చిత్రం ఆంధ్రాలో శ్రీ లక్ష్మీ ఎంటర్‌ప్రైజస్ (కొల్లిపర) ద్వారా విడుదల.


ప్రకాశరావుగార్ల చిత్రాల్లో వాణిశ్రీ

'అగ్రనటి' ముగ్గురు ప్రకాశరావుగార్ల చిత్రాలలో నాయికగా నటిస్తున్నారు.

కె. ఎస్. ప్రకాశరావుగారి "లవ్ మేరేజ్" చిత్రంలో వాణిశ్రీ, కృష్ణంరాజు ప్రధాన జంటగా నటిస్తున్నారు.

తాతినేని ప్రకాశరావుగారి వర్ణ చిత్రంలో శోభన్‌బాబు, వాణిశ్రీ ముఖ్యజంటగా నటిస్తున్నారు.

చెరుకూరి ప్రకాశరావుగారి "ద్రౌపది" వర్ణ



"గుణవంతుడు"లో మాడా, శోభన్

చిత్రంలో వాణిశ్రీ, రామకృష్ణ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

కె. ఎస్. పి. గారి చిత్రం అక్టోబరు ఆరున ఆరంభమైంది. టి. ఎస్. పి. మరియు సి. హెచ్. పి. గార్ల చిత్రాల షూటింగు మార్చి నుండి ప్రారంభం అవుతాయి.

విడుదలయ్యే వాణిశ్రీ చిత్రాలు

భాస్కర చిత్ర వారి "ఆరాధన" వర్ణ చిత్రం నవంబరుకు ముస్తాబవుతూ వుంది. "నటరత్న" కథానాయకుడు. అన్నపూర్ణా విడుదల. విఖ్యాత గాయకుడు మహ్మద్ రఫీ పాటలు "ఆరాధన" చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ కాగలదు. నిర్మాత పుండరీకాక్షయ్య.

వైజయంతీ మూవీస్‌వారి "ఎదురులేని మనిషి" వర్ణ చిత్రం కూడా త్వరలో విడుదలయ్యేందుకు తయారవుతూంది.



"అమ్మా-నాన్న"లో చంద్రమోహన్, ప్రభ

"ప్రజానటుడు" నందమూరి ముఖ్య పాత్రను పోషించిన, లక్ష్మీ ఫిలింస్ మొదటిసారిగా విడుదల చేస్తున్న "ఎదురులేని మనిషి" చిత్రాన్ని అశ్వినీదత్ నిర్మిస్తున్నారు.

మొదటి చిత్రానికి బి. వి. ప్రసాద్, రెండవ దానికి బాపయ్య దర్శకులు. రెండూ భారీ చిత్రాలే.

డిశంబరు టు మార్చి

కాల్‌షీట్లు యిచ్చారు, నాగేశ్వరరావుగారు "సెక్రటరి" వర్ణ చిత్రానికి అనేడి వార్తను ప్రముఖ చిత్ర నిర్మాత రామానాయుడు చెప్పారు.

తెలుగు సంవత్సరాదికి "సెక్రటరి" చిత్రాన్ని విడుదల చెయ్యాలనేది అక్కినేని అభిప్రాయానికి రామానాయుడు తలూపారు.

ప్రేక్షకులు వేయి కండ్లతో ఎదురుచూస్తున్న అగ్రద్వయం కలిసి నటిస్తున్న "సెక్రటరి" చిత్రంలో రామకృష్ణ, జయసుధ, కాంచన, రాజబాబు, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య సహాయ పాత్రలను పోషించగలరని, సురేష్ అధినేత చెప్పారు.

"సెక్రటరి" వర్ణ చిత్రానికి కె. ఎస్. ప్రకాశరావు, విన్సెంట్, మహదేవన్, జి. వి. సుబ్బారావు, ఆత్రేయ ముఖ్య సాంకేతిక శాఖలకు అధిపతులు.

"సెక్రటరి" చిత్రం విడుదలరోజున టియర్ గాస్ తప్పదు.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ రెండు చిత్రాలు

అక్కినేని నాగేశ్వరరావుగారితో ఏప్రిల్ నుంచి వర్ణ చిత్రం ప్రారంభించడానికి నిర్ణయించిన ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ అధినేత (ఎ. వి. సుబ్బారావుగారు) నవంబరు, డిశంబరు మాసాల్లో ఒక నలుపు – తెలుపు చిత్రాన్ని పూర్తి చెయ్యడానికి పూనుకొన్నారు.

ప్రత్యగాత్మ దర్శకత్వంలో రామకృష్ణ

తెలుగు చిత్ర పరిశ్రమ యొక్క గౌరవాన్ని యావద్భారతం ప్రశంసించే విధంగా నిరూపించిన ప్రత్యగాత్మ దగ్గర పనిచెయ్యడం తన అదృష్టంగా భావిస్తున్నాడు, పెరుగుతున్న రామకృష్ణ.

పి. ఏ. పి. నిర్మిస్తున్న నవంబరు – డిశంబరు చిత్రంలో రామకృష్ణ, రాజబాబు, అల్లు రామలింగయ్య, ప్రభ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. కథ, మాటలను భమిడిపాటి, సంగీతాన్ని చలపతిరావు, ఛాయను సెల్వరాజ్, కళను జి. వి. సుబ్బారావు, సహకార దర్శకత్వాన్ని మోహన్‌గాంధీ నిర్వహిస్తున్నారు. నవయుగ విడుదల.

— శ్రీనివాస్



పోస్టు చెయ్యని ఉత్తరం

పిడుముది రుక్మిణీదేవి

తల్లి రాసిన నాలుగో ఉత్తరాన్ని అయిదోసారి చదివిన అరుంధతి గట్టిగా నిట్టూర్చింది. వెనక రాసిన నాలుగు ఉత్తరాలకు తను సమాధానం ఇవ్వలేదు. అంటే, ఒక రకంగా తనకు ఇష్టం లేదని స్పష్టపరొతున్నా మళ్ళీ వచ్చిన ఉత్తరాన్ని వెక్కిరింపుగా చూస్తూ కాయితం, కలం తీసింది. "అమ్మ మళ్ళీ ఆ ప్రస్తావన తీసుకురాకుండా ఘాటుగా జవాబు రాయాలి" అనుకుంటు.

అయినా ఆ ఉత్తరాన్ని మరోసారి చదవాలనిపించి, ఈసడించిన కాయితాన్నే మడత విప్పింది.

'అమ్మా ! అరుంధతీ !

ఇప్పటికే నీకు నాలుగు ఉత్తరాలు రాశాను. ఆవతల వాళ్ళు తొందర పడుతున్నారు. నీ దగ్గర నుంచి ఉత్తరం లేకపోయేసరికి, ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని అనుకుంటున్నారు నాన్నగారు. అయినా ఆడదాన్ని కనుక మరోసారి నాన్నగారికి తెలియకుండా నీకు ఈ ఉత్తరం రాస్తున్నాను. తమ్ముడికి పెళ్లి కాదని, అమ్మ ప్రాధేయపడుతున్నదని అనుకోకు. రక్తసంబంధం కనక మళ్లీ మళ్లీ రాస్తున్నాను. ఇదే నా ఆఖరు ఉత్తరం. నీ నిర్ణయమే దైవ నిర్ణయం.

ఇట్లు,
మీ అమ్మ.'

"అమ్మ ! ఎంత పిచ్చిది. ఇంకా తన రోజులే అనుకుంటున్నది. వ్యక్తుల్లో, సంఘంలో వస్తున్న మార్పు గమనించదేం ! అయినా విద్యా విహీన అయిన స్త్రీకి వైవాహిక జీవితం ఎంత బాధాకరమో, ఊహించుకోలేదేం !" ఆలోచిస్తూనే కాయితంమీద కలం పెట్టింది అరుంధతి.

'అమ్మా !

నువ్వు రాసిన నాలుగు ఉత్తరాలు అందినయ్! నేను ఎందుకు జవాబు రాయలేదో ఈ పాటికి నువ్వు గ్రహించే ఉంటావు. కిరణ్ విషయంలో నా అభిప్రాయాలు వేరు. నీ కూతురు అరుంధతిలా నా బిడ్డ అగచాట్లు పడటానికి వీలులేదు. ఆశ్చర్యపోతున్నావు గదూ? అరుంధతి జీవితంలో ముళ్ళదారి ఏమిటా అని, అందుకే ముళ్ళని నాలోనే ఇముడ్చుకుని, గులాబీల పరిమళాన్నే ఇతరులకు పంచిపెట్టటం నేర్చుకున్నాను.

నా సంసార విషయాలు గత ఇరవై సంవత్సరాల్లోను నువ్వెప్పుడు నన్నడగలేదు. నోరు విప్పి నేనూ చెప్పలేదు. అయినా మనిద్దరం కలుసుకున్నప్పుడు ఇంత స్పష్టంగా మనసు విప్పి చెప్పుకోలేమేమో ? అటువంటివాటినే అవసరం అనిపించి ఈనాడు నీకు రాస్తున్నాను. బాల్య వ్యవస్థ దాటకుండానే కన్యధార ఫలితం కోసం నన్ను ఒక అయ్య చేతిలో పెట్టి భారం దించుకున్నావ్ ! అంతటితో నీ కూతురికి పూల బాట ఏర్పరచానని నువ్వు తృప్తి పడ్డావ్ ! కానీ, అమ్మా ! అక్కడే నువ్వు పొరపాటు చేశావ్ ! ఆడపిల్ల పెళ్లి చేసి బాధ్యతలకు బానిసను చేపేటప్పుడు, బాధల వలయంలో చిక్కకుండా, బాధ్యతా నిర్వహణలో తల పండించుకునే వయస్సు, మనస్సు పెరిగాయా ? లేదా ? అన్నది నువ్వు ఆలోచించలేదు. వైవాహిక జీవితమన్నది ఒక శరీరాలకే కాదు. వ్యక్తికి, ఆత్మకు, కుటుంబానికి, సంఘానికి మంచికి చెడ్డకు వారధి లాంటిది. మనం ఆ వంతెన ఉపయోగించుకుని, ఒక వైపునుంచి మరో వైపుకు పురోగమించగలగాలి. అప్పుడే దానికి సార్ధకం. నా విషయంలో నీ నిర్ణయం తొందరపాటుతో కూడింది అనిపిస్తుంది నాకు.

తలకు మించిన ఖర్చైనా భరించి కట్న కానుకలతో ఘనంగా అత్తవారింటికి పంపించావ్ నువ్వు. అత్తగారు నవ్వుతూ, వ్యంగ్యంగా, "మీవాళ్ళు నన్ను ఆలోచించుకోనివ్వలేదు. ఆ యం. ఏ. కాస్త పూర్తి చేసిన తరువాత అయితే ఇంకెంతో కట్నం వచ్చేది. అన్నప్పుడు, "నిజమే! ఏమంటావ్ ?" అన్నట్లు ఆయన నా వైపు చూసిన చూపు నా మనుగడ ఎంతటిదో తెలియజేస్తుంది గదూ ?

ఇది ఇరవై ఏళ్ళనాటి మాటే అయినా జ్ఞాపకం వచ్చినప్పుడల్లా మనస్సు కుంచించుకుపోతూనే వుంటుంది. అప్పుడు ఎందుకు సమాధానం చెప్పలేకపోయానా అని, ఇప్పుడనిపిస్తుంది నాకు. యం. ఏ. చదివిన భర్తకు భార్య కాదగ్గ అర్హత నాకు వున్నదా ? అని నన్ను నేను ప్రశ్నించుకుంటుంటాను. ఇంతవరకు సమాధానం దొరకలేదు. సంఘంలో ఒక్కొక్క మెట్టు పైకి వెళ్తున్న స్త్రీ కయినా, పురుషుడికైనా అడుగులో అడుగు వేసుకుంటు వెళ్లగల సహచర్యం అవసరం. నా భర్త నేటి ఈ ఆధునిక సమాజంలో ఒక హోదా, పది మందిలో పలుకుపడి కలిగిన వ్యక్తి అని నీకూ తెలుసు. ఒకసారి ఏదో ఫంక్షన్‌కు తనతో రమ్మంటే ఆరోగ్యం సరిగా లేక రానన్నాను.

"నువ్వు రాకపోతే నలుగుర్లోను బాగుండదు." అన్నారు. అంటే, నలుగురికోసమే నన్ను రమ్మన్నారా?

మరోసారి వారి స్నేహితులు వస్తే, "నా మిసెస్ బి. ఏ." అని నన్ను పరిచయం చేశారు.

అప్పుడు నా పేరు ప్రక్కన ఆ రెండక్షరాలు లేని సంగతి గుర్తు చెయ్యటమేనా ?

అంతేకాదు. ఒక రోజు మే మిద్దరం పెళ్లికి వెళ్దామనుకుంటుంటే, అందమైన నెక్లెస్ తీసుకు వచ్చి నన్ను పెట్టుకుకుమ్మన్నారు. అంత ఖరీదయిన నెక్లెస్ ఎక్కడదన్నాను. దాంతో రెచ్చిపోయి, "ఏం! ఆ మాత్రం నెక్లెస్ చేయించలేని చవట నను కున్నావా ?" అన్నారు. ఆ క్షణంలో నా అజ్ఞానానికి నేనే సిగ్గుపడి, నిముషంలో పట్టుచీర కట్టుకుని, ఆ నగ పెట్టుకుని సంతోషంగా పెళ్లికి వెళ్లివచ్చాను.

మర్నాడు ఆఫీసుకు వెళ్తూ నెక్లెస్ ఇవ్వ మన్నారు. నేను తెల్లబోయి, "ఎందుకు ?" అని అడిగాను.

"ఎందుకేమిటి ? అది మా ఆఫీసులో పని చేస్తున్న ఆయన భార్యది. ఆవిడ ఉద్యోగం చేస్తున్నది. అందుకే ఇలాంటి వస్తువు చేయించుకో గల్గింది. నువ్వు ఉద్యోగం చేస్తే నీకూ వుండేది." అన్నారు. నేను మాట్లాడలేదు. ఆయన వెళ్లి పోయిన తరువాత, నేను ఆలోచించుకుంటే నామీద నాకే విరక్తి కలిగింది. ఇంటికి వచ్చిన కోడలితో, కట్నం తక్కువ తెచ్చిన నీకన్నా ఎక్కువ తెచ్చే ఫలాన పిల్ల అయ్యుంటే బాగుండేదన్న అత్తగారి మాట, భార్య వెంట లేకుండా వెళ్లటం ఫ్యాషను కాదన్న మావారి అభిప్రాయం, విజ్ఞానం లేకపోయినా తన హోదాకు తగ్గట్టు, భార్య పేరు ప్రక్కన రెండక్షరాలు చేర్చి గొప్పగా చెప్పుకునే ఆయన (తీరని) కోరిక, ఇంట్లో భార్యకు ఒక వ్యక్తిత్వం అనవసరం అనుకున్నా నలుగుర్లోను ఆమెకు ఎన్నో నగలు చేయిస్తున్నట్లు నటించే శ్రీవారి మనస్తత్వం ఇవన్నీ నీకు సిల్లీ విషయాలుగానే వుండవచ్చు. ఒక్కొక్క సంఘటనా నా మనసును తూట్లు పొడుస్తుంటే, "మా అమ్మాయికి ఘనంగా కట్నం ఇచ్చాము. అల్లుడు ఆఫీసరు. భార్యని పూలల్లో నడిపిస్తున్నాడు." అని నువ్వు ఘనంగా అందరికీ చెబుతు తృప్తి పడుతుంటే, "ఇదీ, నీ కూతురు గులాబీల జీవితం" అని ఆనాడు చెప్పలేక, చెప్పి నిన్ను బాధ పెట్టటం ఇష్టంలేక, నాలోనే ఇముడ్చు కున్నాను. ఒక రకంగా చెప్పాలంటే, బామ్మ చెప్పిన పతివ్రతల కథలు, తాతయ్య చెప్పిన పెద్దబాలశిక్ష, నన్ను అసమర్థురాలిగా చేసినయ్యేమో అనిపిస్తుంది. నా జీవితం ఆశా, వైరక్త్య, విరాగ సంగమమేమో ననుకుంటాను. ఈ సంగమంలో రెండు ప్రవాహాలు, జీవిత సాగరంలో కలిసిపోయినయ్! ఇక మిగిలివున్న ఆశాకిరణం నా కిరణ్మయి. నేను పొందలేనివి, సాధించలేనివి, నా బిడ్డద్వారా సాధిస్తాను. నా కూతుర్ని గొప్ప విద్యావేత్తను చేస్తాను. జీవితంలో ఒకరికి తల ఒగ్గకుండా బ్రతకగల స్థానంలో నిలబెడతాను. భీరువులా, పిరికిగా, పరిస్థితులకు బానిస కాకుండా వుండగలిగిన వ్యక్తిత్వం పెంపొందిస్తాను. నా బాట (ముళ్ళు) ప్రక్కన మరో కొత్త బాట ఏర్పరచి ప్రక్కన వుండి నేను నడిపిస్తా. ఒక్కమాటలో చెప్పాలంటే నువ్వు చేసిన తెలివి తక్కువ పని నేను చెయ్యను. వివాహం జీవితంలో ఒక భాగమేకాని, వివాహబంధంతో జీవిత గమనాన్ని బంధించకూడదని నా అభిప్రాయం.

దడదడా తలుపుకొట్టిన చప్పుడై కాయితం, కలం క్రింద పెట్టి వెళ్ళి తలుపు తీసింది అరుంధతి.

ఎదురుగా ఇరవై వసంతాలు నిండబోతున్న పూర్ణ యౌవ్వని. అయిదడుగుల ఎత్తు. ఎత్తుకు తగ్గ లావు, బంగారుచాయ, కొనదేలిన నాసిక, కోర్కెల సంకేతాలను తెల్పే నయనాలు, బుగ్గ కిందగా, గడ్డం పైగా పెసరబద్దంత పుట్టుమచ్చ. తన ఆశల హరివిల్లు, ఏకైక వారసురాలు, కిరణ్మయి.

రెప్పవాల్చకుండా తనవైపే చూస్తున్న తల్లితో, "ఏమిటమ్మా! అలా చూస్తావు. నేను... కిరణ్‌ని. కాలేజినుంచి వచ్చాను. ఈవాళ ఆఖరు పరీక్షకదూ ? చాలా బాగా రాశాను. క్లాసు వస్తుంది. ఎందుకలా చూస్తున్నావ్. ఒళ్ళంతా చెమట పట్టిందేం ! కళ్ళు ఎర్రగా వున్నాయేమిటి? రామ్మా ! కాఫీ కలపవూ ?" అంటూ లోపలకు వెళ్ళింది.

యాంత్రికంగా అక్కడే వున్న సోఫాలో జార్లపడ్డ అరుంధతి కాలికేదో తగలటంతో, తీసిచూసి ఆశ్చర్యపోయింది.

నిజమే ! క్షణం క్రితం తను చూసిన అందమంతా నిరుపయోగమేనా ? తన ఆశలకు, ఆలోచన్లకు కిరణ్ జీవితం ఎరపెట్టాలా ? ఏ అనుబంధాలు లేని ఒంటరి జీవితానికి గమ్యమెక్కడ? ఆణిగిపోయిన కోర్కెలు, మాసిపోయిన మచ్చ, చెరగని అనుభవాలు తనకున్నాయి. కానీ, కిరణ్మయి... పెద్ద పెద్ద చదువులు చదివిస్తాను. గొప్ప ఉద్యోగం, తరగని డబ్బు, ఆంక్షలులేని జీవితం, స్వతంత్ర భావాలు బహిరంగపర్చగల ఆత్మస్థైర్యం అన్నీ కల్గిస్తాను. కానీ ... కానీ ... ఏనాటికైనా ఆమె జీవితం అసంపూర్ణంగా మిగులుతుందేమో ? అప్పుడు తన కిరణ్మయి తననే దోషిగా నిలబెడుతుందేమో ? తనకు తీరని కోరికలు తన బిడ్డ ద్వారా తను తీర్చుకోవాలనుకుంటున్నది. మరి ఆ అవకాశం తన కూతురికి ఏది ?

ప్రతి జీవికి కోర్కెలు సహజం. అందినదానికి తృప్తిపడే నైజం మనసుకు లేదు. ఎండమావుల్లాంటి కోరికలు ఎప్పుడూ వెంటాడుతూనే వుంటాయి. మన ఆశలు నెరవేర్చుకోటానికి, మన ఆశయాలు ఫలింప చేసుకోటానికి మరొకరి జీవితం పణంగా పెట్టే హక్కు తనకు లేదు ... లేదు. చేతిలో వుత్తరం చెత్తబుట్టలో వేసి, పక్కనున్న ఫోటో చేతిలోకి తీసుకుని, "ఈ నిర్ణయమే సరైంది కిరణ్ ... అనుకుంటూ, ఒక నిశ్చయానికి వచ్చి లోపలకు వెళ్ళింది అరుంధతి.

పనిగంటలను
బాతాఖానీతో తినకండి
అదే క్రమశిక్షణ

డాక్టర్ సలహాలు

పి. ఆర్. వర్ధమాను

నా వయస్సు 21 సం.లు. నాకు కాన్పు అయి 3 మాసములు అయినది. కాన్పు అయిన దగ్గర నుండి అపానవాయువు ఎక్కువగా వచ్చుచున్నది. ఇందుకు ఏదైనా సలహా యివ్వవలసిందిగా కోరుచున్నాను.

★ కాన్పు అవటానికీ, అపానవాయువు ఎక్కువ అవటానికి పెద్దగా సంబంధంలేదు. ఒకవేళ గర్భసంచి సరిగా ముడుచుకోకపోయినా, జీర్ణాశయంలోని పెద్ద ప్రేవులు తమ సాధారణ క్రియాశక్తి కోల్పోయినా యిలా జరగవచ్చును. ఆహారం విషయంలో మీరు తగిన జాగ్రత్తలు ప్రసవించిన తర్వాత తీసుకోకపోవడంవల్ల కూడా సంభవించవచ్చును.

దుంపకూరలు, కాకర – గుమ్మడి మొదలయినవి మీరు ఆహారంలో తగ్గించి, కొద్దిగా శరీర వ్యాయామం (మామూలు ఇంటి పనులు చేయటం మంచిది.)

ఎ. ఎమ్. ఆర్. విజయనగరము

నా వయస్సు 20 సం.లు. కొంతకాలము నుండి నా తలపై జుట్టు వూడిపోవుచున్నది. ఎందువలన ? ఒకసారి వూడిపోయిన జుట్టు తిరిగి వస్తుందా ?

జుట్టు వూడిపోవటానికి ప్రత్యేకంగా ఒక టంటూ కారణంలేదు. కొన్ని సందర్భాలలో జుట్టు వూడిపోతుందనిమాత్రం అర్థంచేసుకొన్నాం. అంత వరకు మాత్రమే ప్రస్తుత విజ్ఞానపరిధి పరిమితమై ఉన్నది. తలమీది వెంట్రుకలకు నెత్తురు సరఫరా సరిగా లేనప్పుడు, కొన్ని ముఖ్య అమైనోయాసిడ్‌లు ఆహారంలో లోపించినప్పుడు, కొన్ని రోగాలు (ఉదాహరణకు – టైఫాయిడ్) వచ్చిన తర్వాత, అని మరికొన్ని ముఖ్య కారణాలు మాత్రం తెలుసు గాని, అవి ఎందుకు జుట్టును వూడేలా చేస్తాయా అనేది, ప్రస్ఫుటంగా తెలియదు. అయితే ఒకసారి వూడిపోతే తిరిగి అదేచోట వెంట్రుకలు రావనటానికి ఆస్కారంలేదు. జుట్టు పెరుగుతుందని నూనెలు ఎన్ని మార్చి వాడినా ఫలితంలేదు.

ఆర్. పి. ఆర్. కర్నూలు

నాకు కడుపులో ఎక్కువగా శబ్దములు వస్తుంటాయి. నా వయస్సు 20 సం.లు. కడుపు ఎప్పుడూ బిర్రుగా వుంటుంది. ఎందువలన ఈ విధముగా వుంటుంది ? నివారించుటకు ఏమి చేయవలెను.

★ కడుపులో నుంచి శబ్దాలు రావటం ఎక్కువగా, ఆహార పదార్థములు — జీర్ణకోశంలోని, ఆమ్లములు, ఎంజైములు మొదలయిన వాటిల్లో కలిసిన సమయంలో, ఏర్పడే రసాయనిక చర్యలవల్ల, కొన్ని వాయువులు ఏర్పడి, అవి ఎక్కువ అవటం వల్ల కడుపు బిర్రుగా వుండటం, తర్వాత కడుపు నొప్పి, ఎక్కువగా వాయువు పోవటం లేక త్రేనుపులు రావటం.

ప్రశ్నావళి - కె. రామలక్ష్మి

కె. ఒ. డి. ఉప్పాడ

మీ చదువు యోగ్యత తెలియచెప్తారా! అభ్యంతరం లేకపోతే ?

★ ఈపాటిదానికి అభ్యంతరం ఏమిటి ? ఇదిగో నా వంశవృక్షం. తమరే నా తెలివికి పునాది నిర్ణయించండి.

మాతామహులు — మహి ముక్కోపి — నోరులేంది

పితామహులు — మహి నల్లమందుభాయి — నెమ్మదస్తురాలు

తల్లి నిరక్షరాస్య

తండ్రి దేవాంతకులు

అబ్బాయి చిత్రకారుడు

అమ్మాయి 1 నెమ్మదస్తురాలు

అమ్మాయి 2 కె. రా!!

ఈ లెక్కన నా తెలివి ఎంతటిదో చూడండి—తండ్రిగారి దేవాంతక బుద్ధులతోపాటు పితామహుల బద్ధకం, తల్లి మూర్ఖతతోపాటు మాతామహుల ముక్కోపం — అన్నీ అబ్బాయి నాకు. ఈ సారవంతమైన మెదడులో పొరపాటున ఆ బ్రహ్మగాడు కాస్త కోటనందూరు నల్లరేగడి కలిపినట్టు అనుమానం!

సి. ఆర్. హైదరాబాదు.

మగువ తనంతతానె వలచిన చులకనఅంటారే, మరి అదేపని మగవాడు చేస్తే ?

★ మగవాని ప్రవృత్తి వేటాడ్డం! అంచేత ప్రకృతి వెంటపడడం అతనికి సహజం. ఆడది దొరక నంతవరకూ ఎంత గౌరవంగా చూడబడుతుందో — లొంగిపోగానే—అంతకంత — లోకువగా చూడబడు తుంది...అందుకే తను ప్రేమించినా, ఆరాధించినా ఎదుటివ్యక్తి బయటపడేదాకా తనమనస్సు విప్పి చెప్పదు. మగవాడు ప్రేమించడానికి. ఎప్పుడు సిద్ధమే కాని ఆడదానికి ప్రేమ బాధ్యతలతోకూడివుంటుంది. అందుకే పెళ్లి చేసుకోవాలని కోరుకున్నవాణ్నే ప్రేమించకల్గుతుంది.

జి. వి. బి. చీరాల

నాకు తెలియక అడుగుతాను — అసలు ఆడ — మగకి తేడా ఏమిటి ?

★ ఏం లేదు!

వి. ఎస్. ఆర్. తిరుపతి

దైవసన్నిధి చేరడానికి దగ్గిరదారి ఏది ?

★ మహా మీకు తెలియనట్టు! డబ్బులు ముందు విసిరితే — అన్ని ద్వారాలూ తెరుచుకునే వుంటాయి.

డబ్బు వుండి అనుభవించలేనివాళ్లని ఏమనాలి?

★ డబ్బున్న లోభులు అనాలి. వీళ్లు సము ద్రంలో తిమింగలాల్లాంటివాళ్ళు. ఆడుతూ పాడుతూ — తనముందున్న వాటిని ముంచుతుం దట తిమింగలం. తరవాత హాయిగా మింగు తుందట!

శ్రీమన్ — వరంగల్

కె. రా. గారూ. అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో మీ సాహసకృత్యాలేమిటో చెప్తారా ?

★ కట్నంలేకుండా కూతురికి పెళ్ళిచెయ్యడం, చాలదా ?!

వి. వి. ఎస్. ఆర్. విజయవాడ

నన్ను చూసినా, నేను కాస్త మాట్లాడినా ఎందుకో నా స్నేహితులే మొహం మాడ్చుకుంటు న్నట్టు అనిపిస్తుంది నాకు.

★ పొరపాటు. ఈ ప్రపంచపు టద్దం ముందు — తమరే మొహం ప్రదర్శిస్తే, అదే కన్పి స్తుంది! ముఖం చిట్లించుకుంటే తమకీ అదే చిట్లింపు. నవ్వితే—నిన్నూ చిరునవ్వులు ఎదుర్కొం టాయి.

బి. వి. ఆర్. అస్తాబల్లి

మనిషి బ్రతకడం కేవలం తిండికేనా ? మరి దేనికైనానా !

★ ఇంకా యీ సంగతి అర్థంకాకపోతే ఎలా చిట్టితండ్రీ—తిండిలేకుండా బతుకుతున్న జనాభాని చూస్తే తెలియడంలేదు—ఒక్క తిండికోసమేకాదు— బ్రతుకు అని!

పి. కె. ఎ. వి. ముక్తాల్

ప్రతి జీవరాసులలోనూ — ప్రకృతిదత్తమైన పురుషుని పెత్తనంపై అర్థంలేని పోరాటం సాగించే ... స్త్రీల చదువు

★ చదువా ? అవి! కాదు మహాశయా, మీలాంటి వెలుగుచూడని మెదళ్ళు వున్నంతవరకూ— స్త్రీల చదువు — చదువుకాదు — ప్రకృతి ప్రసా దించినది ఆకర్షణ — అది స్త్రీ పురుషుల ఐక్యతకు నాంది. అంతేగాని మీరు చెప్పే పెత్తనం చెలా యించడానికి కాదు. అయినా, తమకంటే ఒక్క శారీరకంగా బలహీనమైనంత మాత్రాన స్త్రీని చిన్నచూపు చూడ్డం — పురుషుని గొప్పతనానికి నిదర్శన కాదు. మీకు తెలుసో, లేదో!

పి. పి. కడప

మానవుల్లో రాక్షసత్వం వుంటుందికదా, అలాగే రాక్షసుల్లో కూడా మానవత్వంలాంటి దేమైనా వుంటుందా ?

★ ఉంటుంది — సునాయాస మరణం — ఏమిటి ?

డాక్టర్ సలహాలు

కె. వి. ఆర్. మద్రాస్

పక్షవాతం రాకుండా ఎవరైనా ముందునుంచీ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి ?

★ ఆహారము, నిద్ర సరియైన సమయము లలో తగు మోతాదులో తీసుకోవటం, బ్లడ్ ప్రెషర్ మొదలయినవి తరచు డాక్టరు వద్ద సరిచూసుకోవటం, మలబద్ధకము రాకుండా విరేచ నానికి మందులు రెండు లేక మూడు నెలల కొకసారి తీసుకొనటం, వారమున కొకసారి వ్యాయామం విడువ కుండా చేయుటం, సులభముగ జీర్ణమగు కాయ గూరలు, పండ్లు మొ.నవి తీసుకొనటం మొదలయినవి మాత్రమే 35 — 40 సం.ల వయస్సు దాటినవారు తీసుకోతగిన ముందు జాగ్రత్తలు. అయినా ఈ రోగం రావటానికి ఎన్నో యితర కారణాలు వున్నాయి గనుక పై విషయాలను గురించి శ్రద్ధ తీసుకొంటే సరిపోతుందనుకోవడం పొరపాటు.

ఎ. వి. ఆర్. కాకినాడ

బ్రీచ్ డెలివరీ అంటే ఏమిటి ?

★ సాధారణంగా శిశువులు తల్లి గర్భంలో ఉన్నప్పుడు తల భాగం క్రింద, కాళ్ళు మొదలయి నవి పైన, గర్భాశయంలో అమరివుంటారు. కొన్ని సమయాలలో అలాగాకుండా, కాళ్ళు క్రింద, తల పైన ఉండటం జరిగి ప్రసవం కూడా అదే స్థానంలో జరిగితే, దానిని "బ్రీచ్ డెలివరీ" అంటారు. అంటే శిశువు జన్మించే సమయంలో కాళ్ళు ముందుగా వస్తాయి. చివరికి తల భాగం బయటికి వస్తుంది.

కె. ఆర్. డి. సికింద్రాబాద్


నాకు ఈ మధ్యనుంచి మానసికంగా కొన్ని మార్పులు వస్తున్నాయి. నాకు అప్పుడప్పుడు భోరు మని ఏడ్వాలని, వంటరిదాన్నని, సామానులూ అవీ విసిరివెయ్యాలని, ఇట్లా పిచ్చి పిచ్చిగా వుంటుంది ఏం చెయ్యాలి ? నాకు శాంతి ఎలా లభిస్తుంది ?


★ మీలో మానసిక మార్పులు రావటానికి ఏదో ముఖ్యమైన కారణాలు వుండివుండాలి. మామూలుగా సాంసారిక జీవితం గడుపుతున్నవారికి అన్నివిధాలా తృప్తిగా వుంటే యిలా జరగటానికి అవకాశం చాలా తక్కువ.

కొన్నాళ్ళుగా ఏదో మానసిక అసంతృప్తి మీలో పేరుకొనిపోయి వుండటంవల్ల, ఆ అసంతృప్తివల్ల మీకు ప్రస్తుతం వున్న లక్షణాలు ఏర్పడివుంటాయి.

మీరు మీ మానసిక ప్రవృత్తిని మార్చుకోవ టానికి పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తించ టానికి కృషి చేయండి. "ఎస్కజైన్" మాత్రలు రోజుకి 2 వంతున (పూటకి ఒకటి మాత్రం) వాడితే మీ మానసిక ఆందోళన తగ్గుతుంది.

—డా. కె. వెంకటేశ్వరరావు





చిన్నా – చిన్నా, చితకా అందరూ తనకు నీతులు చెప్తూనే ఉన్నారు.

బస్ దిగి మాధవరావు గారింటికి చేరుకున్న నేను 'ఎంత అందమైన ఇల్లు !' అనుకోకుండా ఉండలేకపోయాను. ఆవరణకి రెండు ప్రక్కలా అందంగా గాలికి ఊగుతున్న పూలమొక్కలతో, వాటిమధ్య గర్వంగా తలెత్తి నీళ్లు విరజిమ్ముతున్న ఫౌంటెనుతో, గులాబీ రంగు గోడల మీదుగా పైకి ప్రాకుతున్న బోగన్ విల్లాలతో ఆ ఇల్లో ఇంద్ర భవనంలా కనిపిస్తోంది.

నన్ను మొదట చూసింది సుమారు నా వయస్సుగల ఓ అమ్మాయి. చామన ఛాయ రంగులో పొడుగ్గా, నాజూగ్గా ఉన్న ఆమెని చూస్తూనే, 'నీరజ కాబోలు' అనుకున్నాను. కళకళలాడే కోలముఖం, పొట్టిగా ఉన్న నొక్కులజుట్టూ, మొత్తంమీద ఆకర్షణీయంగానే ఉందనిపించింది.

నా వంక ప్రశ్నార్థకంగా చూసి, అంతలోనే గుర్తొచ్చినట్లు నవ్వుతూ, "రండ్రండి మీ పేరు సుజాతను కుంటాను, మొన్న మామయ్య మీ గురించి చెప్పినప్పట్నుంచీ మీ కోసమే ఎదురు చూస్తున్నాను. ఆయన ప్రస్తుతం పూజలో ఉన్నారు. లేచేటప్పటికి చాలా సేపవుతుందేమో! ఈ లోగా ఇల్లు చూపిస్తాను. ఆ సూట్ కేస్ అలా పెట్టండి" గలగలా మాట్లాడేస్తూనే చనువుగా, నన్ను లాక్కెళ్లి ఇల్లు చూపించింది.

"ఇది మా వంటిల్లు. అటు చూసారుగా! హాలూ, నాలుగు గదులూ ఉన్నాయి. రాజయ్యా! అమ్మగారికీ, నాకూ మంచి కాఫీ రెడీచెయ్యి. ఈ లోగా పైన కూడా చూపించి వస్తాను. రా సుజాతా!" నా చెయ్యి

గెలుపు నాదే

(18వ పేజీ తరువాయి)

పట్టుకుని మేడమెట్ల వైపు దారితీస్తూ అన్నది.

మెట్లెక్కుతూండగా హఠాత్తుగా గుర్తొచ్చినట్లు ఓ క్షణం ఆగి, "అన్నట్టు నా పేరేమిటో చెప్పలేదు కదూ?" అడిగింది.

అప్పటికి నాకు మాట్లాడటానికి అవకాశం వచ్చింది. "నా జ్ఞాపకశక్తి సరైనదే అయితే మీపేరు నీరజ. యూనివర్శిటీలో ఎం. ఎ. ప్రీవియస్ చదువుతున్నారు. అవునా?" అడిగాను నవ్వుతూ.

"అయితే మీ జ్ఞాపకశక్తి మంచిదే" తనూ నవ్వింది నీరజ.

మేం డాబా మీదికి రాగానే బాల్కనీలో కూర్చుని స్టయిల్‌గా సిగరెట్ పొగ వదుల్తున్న రవి కనిపించాడు. అంత ప్రొద్దున్నే అతనలా సిగరెట్ త్రాగటం నాకంతగా నచ్చలేదు.

మా అడుగుల చప్పుడు విని, మెడ ప్రక్కకి తిప్పిచూసి, పలకరింపుగా కనుబొమ్మ లెగరేశాడతను. చెదిరిన క్రాప్‌ని చేత్తోటి సరి చేసుకుంటూ.

"ఏం నీరజా! ఈ రోజింత త్వరగా లేచావు ఏమిటి విశేషం? ఏదైనా పరీక్ష లేదు కదా! హల్లో సుజాతా! మీరు కూడా వచ్చేసారే!" ఏ కళనున్నాడో నవ్వుతూనే పలకరించాడు. నేను నవ్వి ఊరుకున్నాను గానీ నీరజమాత్రం చురుగ్గా చూస్తూ.

"అదే నేనూ అడుగుదామనుకుంటున్నాను. మళ్ళీ ఏదైనా పిక్‌నిక్ ప్రోగ్రామా?" అడిగింది.

ఆసక్తిగా వాళ్ళిద్దర్నీ గమనిస్తున్నాను. రవి చిలిపిగా ఏదో అంటాడని ఎదురుచూసిన నాకు నిరాశే ఎదురయింది.

"ఇప్పుడేం పిక్‌నిక్? మొన్ననేగా గండిపేట్‌కీ, గోల్కొండకీ వెళ్ళొచ్చాం!" గంభీరంగా అన్నాడతను.

"ఏమోలే, మళ్ళీ ఏ మాల ఏదైనా ప్రోగ్రాం వేసిందేమోనని..." నీరజ మాటలు రవిలో ఎంత సంచలనాన్ని కలిగించాయో ఎర్రబారిన అతనిముఖం చూస్తూంటేనే తెలిసిపోయింది. అయితే మాలకీ, రవికీ బాగా స్నేహమని నీరజకు తెలుసన్నమాట! కానీ ఆమెకి మాల ఊసే పనదని అయిష్టం తాండవం చేస్తున్న ఆమె ముఖమే చెప్తోంది. వీళ్ళిద్దరికీ పెళ్ళిచేయాలనేదే మాధవరావుగారి ఉద్దేశ్యమైతే వాళ్ళ కాపురం ఎలా ఉంటుంది? రవి ఎడ్డెం అంటె నీరజ తెడ్డెం అనే రకంలా ఉంది. భార్యాభర్తలమధ్య అభిప్రాయ బేధాలుంటే పర్యవసానం ఎంత దారుణంగా ఉంటుందో నేను ఊహించగలను.

ఆలోచిస్తున్న నాకు నీరజ నావంక తిరిగి ఏదో అంటున్నట్లు తెలిసింది కానీ, ఆమె అనదేమిటో మాత్రం వినిపించలేదు. 'బహుశా ఇంటి గురించే ఏదో చెప్తూండవచ్చు' అనిపించి పరధ్యానంగా 'ఊఁ!' కొట్టాను వీళ్ళిదరి గురించి ఓ కథరాస్తే! 'విభిన్నప్రవృత్తులు' అని పేరు పెట్టేస్తే సరి! పరవాలేదు. పేరుకూడా బాగానే కుదిరినట్లుంది.


బొమ్మలా నిల్చుని ఆలోచిస్తున్న నేను ఈసారి రవి పెదవులు కదలటంతో యాంత్రికంగా తలాడించాను. అంతే... వాళ్ళిద్దరూ


దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



స్త్ర ప్రయోగం, అంగ
ఏన్న దై అవసరకాలమందు
అసంతృప్తి, శుక్ల నష్టము,
నపుంసకత్వము, హెర్నియా,
చర్మవ్యాధులు పోస్టు ద్వారాకూడా
వైద్యం చేయబడును. వరిబీజం
(బుడ్డ), మూత్ర వ్యాధులు,
ఆపరేషన్ లేకుండ. రండి.

డా. దేవర, ఫోన్: 551, మార్వాడిగుడివద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17.





గెలుపు నాదే

ముఖాలు చూసుకుని గొల్లున నవ్వటంతో ఉలిక్కిపడి.

"ఏమిటేమిటి?" అంటూ నిటారుగా నిల్చున్నాను.

క్షణం తరవాత వాళ్లిద్దరూ నవ్వుల్లో నుండి తేరుకున్నారు. ఎదురు ప్రశ్నవేస్తూ.

"మీరు కధలు వ్రాస్తారా?" రవి చిరునవ్వుతో నా ముఖంలోకి చూసాడు.

"నేనా?... ఏదో అప్పుడప్పుడూ ..." నసిగాను.

"పత్రికల్లో పడ్డాయా?" మళ్లీ అతనే అడిగాడు.

"పడ్డాయి. ఒకటో రెండో, సెలవల్లో ఊరికే గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోట మెందుకని ఓపిగ్గా కాపీచేసి వరసగా డజను కధలు పోస్టు చేసాను. మిగతావి తిరిగొచ్చాయి." అన్నాను క్రింద కనిపిస్తున్న మొక్కల వంక చూపు త్రిప్పుతూ.

ఈసారి కూడా వాళ్ళిద్దరూ నేనేదో జోక్ వేస్తున్నట్లు నవ్వుకోటంతో నాకు కోపం వచ్చింది. ఏమిటి వీళ్ళు? ఉన్నదున్నట్లు చెప్తే అంతలా నవ్వుకుంటారేం? అలా కాకుండా రెండే పంపాను. రెండూ పడ్డాయని చెప్తే ఈపాటికి నన్నందలం ఎక్కించేసే వాళ్ళేమో! అసలు వాళ్ళు రాస్తే ఆ రెండూ కూడా పడేవి కావేమో! ఛ! ఏం మనుష్యులు! కోపంగా అనుకున్నాను.

చిన్నబోయిన నా ముఖం చూసి కాబోలు నీరజ చటుక్కున నవ్వాపేసి, "సారీ సుజా! నువ్వు చెప్పే విధానం నవ్వొచ్చిందంతే. పద. పద. మిగతా గదులు కూడా చూసేసి వెళ్ళి పోదాం." అంటూ నా చెయ్యి పట్టుకుని లాక్కెళ్ళింది. వాడిపోయిన ముఖంతో ఆమెని అనుసరిస్తున్న నాకు రవి సన్నటి మీసాల చాటునుండి ఇంకా ముసి ముసిగా నవ్వుకుంటూ ఉండటం కనిపించింది.

మేం మళ్లీ కిందికి వెళ్లేసరికి మాధవరావుగారు హాల్లో కూర్చుని పేపరు చదువుతున్నారు.

"ఏమ్మా! ఎప్పుడొచ్చావు? ప్రయాణం ఎలా జరిగింది?" నవ్వుతూ పలకరించారు.

"బాగానే జరిగిందట మామయ్యా! మీరు కుశల ప్రశ్నలు వేయాలనుకుంటే తీరిగ్గా తరవాత వేద్దురుగాని. సుజాతింకా కాఫీ కూడా తాగలేదు." అన్నది నీరజ.

మాధవరావుగారు నవ్వుతూ, "వెళ్లమ్మా. వెళ్ళి కాఫీ త్రాగిరా. లేకపోతే మా నీరజ ఊరుకోదు" అన్నారు ఆయన ఆ అమ్మాయి వంక చూసే చూపుల్లోనే ఆమె అంటే ఆయనకెంత అభిమానమో తెలిసిపోతోంది.

ఆ రోజు సాయంత్రమే క్షేమంగా చేరానని తెలియబరుస్తూ అమ్మకి ఉత్తరం వ్రాసాను. 'రెండ్రోజుల్లో ఆవిడ దగ్గర్నుండి మందలింపులతో, హెచ్చరికలతో పొడుగాటి ఉత్తరం వస్తుంది' అనుకున్న నాకు, రెండ్రోజుల తరవాత.

"సుజా!

నాలుగు రోజులయినా నీ దగ్గర్నుండి ఉత్తరం రాకపోతే అమ్మెంత కంగారు పడుతుందో తెలిసికూడా నువ్విలా బద్ధకించటం ఆశ్చర్యంగా ఉంది. ఈ ఉత్తరం అందిన తరవాతైనా విశేషాలతో వెంటనే ఉత్తరం వ్రాస్తావని ఆశిస్తాను.

ఇట్లు
వాసు"

అంటూ వచ్చిన పెద్దన్నయ్య ఉత్తరం చూసి ఏడవాలో నవ్వాలో అర్థంకాలేదు.

ఆ వేడిలో బరబరా కాగితం చింపి, చకచకా వ్రాయసాగాను.

"ప్రియమైన వాసన్నయ్యకి,

కనీసం ఈ ఉత్తరం చేరేసరికైనా, ఇక్కడికి వచ్చీ రాగానే నేను వ్రాసిన ఉత్తరం

(46వ పేజీ చూడండి)

నేను - నా వారు

ఫనుగన్న నాతల్లి నావద్ద నుండ
వేరు తల్లికి నే నేల బిడ్డ నౌతు
ననుజూచు నా చెలియ నా చెంత
నుండ
వేరొక్క వనితనూ నే నేల తలతు
ననుబెంచి పోషించు నా వాన్ని వదలి
వేరు దేశము లేగి నే నెట్లు మనుదు
తియ్య దేనియలొలుకు తెలుగు పలు
కుండ
పొరుగూరి పలుకుపై ప్రేమేల నాకు
నా కట్టు నా బొట్టు నా మాట
వదలి
వేరొకని ఆటలకు బొమ్మేల నౌదు


— నయనశ్రీ

సువర్ణ సుందరికీ సుగంధ చందనం

గోకుల్ సాంటాల్ పౌడరును మీ శరీర మంతా వాడండి. మీరు ఇంతవరకు కానని సుగంధ చందన సువాసనను అనుభవించండి.

గోకుల్

సాంటాల్ టాయిలెట్ పౌడరు



తయారీలు :
టి.యస్.ఆర్. & కంపెని, మద్రాసు
మద్రాసు-600089

ADWAVE-TSR-335TEL

ఆంధ్ర మరియు తెలంగాణా ప్రాంతాలకు ఏజంట్లు :
మెస్సర్స్ : ట్రేడ్ ప్రొమోటింగు కార్పొరేషన్, పి.బి. నెం. 711
లబ్బీపేట P.O., విజయవాడ—10.

హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంటనగరాలకు ఏజంట్లు :
మెస్సర్స్ : సోమ-కె-సన్సు,
27, హైదర్ బస్తీ, సికింద్రాబాద్.

గంట కొట్టారు. పిల్లలు బిలబిలమంటూ బయటకు వచ్చారు. అదిచూసి సుబ్బయ్య చుట్టపడేసి దుకాణంముందు కూర్చున్నాడు. 'రండి రండి' అని కేకవేస్తూ

స్థిర నిర్ణయం

చెల్లూరి సీతారాజేశ్వరరావు



కానీ రోజులా రద్దీగా లేదు సుబ్బయ్యపని. మందంగా వుంది. పిల్లలు అడపా దడపా వస్తున్నారు. సుబ్బయ్య ఆశ్చర్యపోయాడు. రోజూ బిలబిలమంటూ వచ్చి 'తాతా ... అవియ్యి ... యివియ్యి' అంటూ గోలచేసే వాళ్లందరూ యివాళ దుకాణాన్ని ఎందుకు బహిష్కరించినట్లు? సుబ్బయ్య మాసిపోయిన గెడ్డాన్ని రాసుకుంటూ చుట్టూరా ఉన్న చనక్కాయలు, బఠాణీలు, బిళ్లలు, చేగోడీల పళ్లాలను దీనంగా చూస్తూ కూర్చున్నాడు.

మళ్లీ లోపల గంట కొట్టారు. పిల్లలు నెమ్మదిగా లోపలకి వెళ్లిపోతున్నారు అమ్ముడుకాని సరుకుని విసుగ్గా చూస్తూ, యింక మళ్లీ ఇంటిగంట కొట్టేదాకా ఎవరూ రారని నిశ్చయించుకుని లేచాడు. ఎదర కనిపిస్తున్న దృశ్యం ... సుబ్బయ్యని కలవరపెట్టింది. వేపచెట్టుక్రింద గంటవాయిస్తూ యిరవైయేళ్ల కుర్రాడు పీచుమిఠాయి అమ్ముతున్నాడు. గంటకొట్టినా కొద్దిమంది పిల్లలు యింకా అక్కడవున్నారు.


"ఇదా కారణం?" సుబ్బయ్యకి అర్థమైంది.

సుబ్బయ్యకి అరవైయేళ్లుంటాయి. అప్పటిదాకా బ్రతుకుతెరువుకోసం కఠినంగా పరిశ్రమ చేశాడు. రక్తంలో బలం పోయింది. తోడికి సాయం భార్యకూడా కాలం చేసింది. దాంతో సుబ్బయ్య మానసికంగా చాలా విసిగిపోయాడు. కష్టంచెయ్యడం యిదివరకులా సాగడంలేదు. పెళ్లీడుకొచ్చిన ఒక్కతే కూతురుంది. ఆమె నాలుగిళ్లలో చాకిరీ చేసి అంతో యింతో తెస్తుంది. సుబ్బయ్యకూడా తినుబండారాలు అమ్ముతూ కాలక్షేపం చేస్తున్నాడు.

పిల్లలు అంతా వెళ్లిపోయాక సుబ్బయ్య ఆ కుర్రాడి దగ్గరికి నడిచాడు. వాడు వేపచెట్టుక్రింద కూర్చుని డబ్బులు లెక్కపెట్టుకుంటున్నాడు. పదిపైసలు, పావలాలు మెరుస్తున్నాయి. సుబ్బయ్య ఈర్ష్యగా చూశాడు. రోజూ తనదగ్గర అంతా డబ్బొచ్చేది. ఇవాళ శనిలావచ్చి వీడు తన్నుకుపోయాడు.

"ఎంత అమ్మావ్ కుర్రాడా?" సుబ్బయ్య సాధికారంగా అడిగాడు.

వాడు లెక్కపెట్టడం పూర్తిచేసి, డబ్బులు సంచీలో పోసి జేబులో పెట్టుకున్నాడు.



వచ్చింది!
క్రొత్తగా
విజయ్
24-24-0
ఇస్తుంది మీకు పుట్లకొలది పంట
మన రాష్ట్రంలోని నేలల్లో భాస్వర లోపం విస్తారంగా ఉంది. అధిక దిగుబడులు రాబట్టాలంటే ఈ ప్రాంతాల్లోని పొలాల్లో నత్రజనితో పాటు హెచ్చుమోతాదుల్లో భాస్వరపు ఎరువులను కూడా వేయాల్సి ఉంటుంది. ఈ అవసరాన్ని గుర్తించి మద్రాస్ ఫర్టిలైజర్స్ సంస్థ క్రొత్తగా విజయ్ 24-24-0 ను ప్రవేశపెట్టింది.
విజయ్ 24-24-0 యూరియా, అమ్మోనియా భాస్వరాలు కలిగియున్న రసాయనిక ఎరువు. ఇందులో నత్రజని, యూరియా, అమ్మోనియా రూపాల్లో ఉంది. భాస్వరం అంతా నీటిలో పూర్తిగా కరిగే రూపంలో ఉంది. ఈ విధంగా క్రొత్త విజయ్ 24-24-0 వరిపైరుకు, తక్కువ కాలంలో పంటకువచ్చే ఇతర పైర్లకు అన్నివిధాల తగిన ఎరువు.
విజయ్ 24-24-0 వ్యవసాయ శాఖవారి సిఫార్సుల ప్రకారం అన్ని పైర్లకు అనువైనది.
విజయ్ 24-24-0, నాణ్యమైన ఎరువుల ఉత్పత్తికి పేరెన్నికగన్న మద్రాస్ ఫర్టిలైజర్స్ వారిచే తయారుచేయబడింది.
VIJAY
COMPLEX
N · P · K
24-24-0
MADRAS FERTILIZERS LTD.
మీ హితుడు
స్నేహితుడు
విజయ్
VIJAY
MADRAS FERTILIZERS
మద్రాస్ ఫర్టిలైజర్స్, లిమిటెడ్
మద్రాస్ 600 068
MFL 1050

"పంతొమ్మిది రూపాయలు" అన్నాడు సగర్వంగా.

"నాకు సున్నా చుట్టావ్" సుబ్బయ్య మాటల్లో దిగులు, నిస్సాయత్వం వున్నాయి.

వాడు నవ్వాడు. చారల చొక్కాలోనుంచి బీడీతీసి వెల్గించాడు. పీచుమిఠాయి డబ్బాలు సైకిల్‌కి తగిలించుకుని, "పొద్దుముండాలి." అన్నాడు పొగవదుల్తూ.

వాడిమాటల్లోని నిర్లక్ష్యం, సుబ్బయ్యని చాల బాధపెట్టింది. కోపం పొంగింది. దారి లేక అణచుకుంటూ "నీ పేరేమిటి" అని అడిగాడు.

"సీను..." అంటూ సైకిల్ ఎక్కాడు.

వదిలింది పీడ అనుకున్నాడు సుబ్బయ్య. తిరిగి దుకాణం దగ్గరికి వచ్చాడు. మధ్యాహ్నం యింటర్వెల్‌లో అమ్మగలనని సుబ్బయ్య ధైర్యం చెప్పుకున్నాడు.

హైస్కూలుకి ఎదురుగా పుస్తకాల షాపువుంది. అక్కడే అరుగుమీద సుబ్బయ్య తన దుకాణాన్ని తెరుస్తాడు ప్రొద్దుటనుంచి సాయంత్రం దాకా. మరో వైపున ముంతి సాహేబు బట్టాలు కుడుతూంటాడు. సుబ్బయ్య ఖాళీగావుండటం చూసి దగ్గుతూ దగ్గరికి వచ్చాడు.

"పళ్లాలు నిండుగా వున్నాయ్!"

"ఆ దరిద్రుడు వచ్చాడు కదా..."

"కొత్తవాటికోసం పిల్లలు ఎగబడ్తారు"

సరిగ్గా రెండయ్యేసరికి సీను మళ్లీవచ్చాడు. సుబ్బయ్య గుండెల్లో రాయి పడింది. ఆ గంట లోనూ పావలా రావడం బ్రహ్మాండమయింది.

"వెళ్లినవాడివి మళ్లీ వచ్చావేం?" సుబ్బయ్య కోపంగా దగ్గరికెళ్లాడు.

"ఏం రాకూడదా యేం?"

"ఇక్కడ చాలా కాలం నుంచి నేనే అమ్ముకుంటున్నాను."

"నిన్ను నేను పొమ్మనడం లేదే తాలా ... ఎవరికిష్టమైనవి వారు కొనుక్కుంటారు."

సుబ్బయ్య మాట్లాడలేకపోయాడు.

సాయంత్రం దాకా సినిమాలదగ్గర, పార్కు దగ్గర తిరిగి సగంఅమ్మి అశాంతిగా సుబ్బయ్య గుడిసె చేరుకున్నాడు.

"ఏటయ్యా...సీకటిపడిందేం?" సీతాలు చేపలు అరగతీస్తూ అడిగింది.

సుబ్బయ్య పెట్టె లోపలపెట్టి, లోపల నుంచి నులకమంచం బయట వేసుకుని పడుకున్నాడు. మనసు తిక్కగా వుంది.

సీతాలు నిర్ణయం

"కూంత టీవుంది ... ఎచ్చసేసి యివ్వనేటి?" సీతాలు లోపలనుంచే కేకేసింది. తండి ముభావంగా వుండటం ఆ పిల్లకి అదోలావుంది.

"సెయ్యి."

టీ త్రాగాక సుబ్బయ్యకి శక్తి వచ్చింది. చుట్ట కాలుస్తూ జరిగిందంతా చెప్పాడు. సీనుని బండబూతులు తిట్టాడు, మాటకోసారి. "అన్నేయం సీతా ... నాజాగా కొచ్చి ఆడు ఏపారం సేత్తాడా? ధరమం లేదా ... సి ... జాతిలేని ఎదవ ... సేసిన ఎవ్వారానికి యికిలిత్తాడు సచ్చినోడు. సుబ్బయ్యతో చెలగాటం పెమాదమని తెలియదు సవటకి...రేపు యిదే ఏసం యేస్తే సంపేత్తాను."

శునక కస్టమ్స్ అధికారులు

విమాన ప్రయాణికులు తమ సామాన్లలో ఏవైనా మాదక ద్రవ్యాలు దొంగ రవాణా చేసున్నారేమో కనిపెటడానికి అమెరికా కస్టమ్స్ అధికారులు ఓ 100 కుక్కలకి శిక్షణ యిచ్చారట. ఈ కుక్కలు యింతవరకూ 346 మిలియన్ డాలర్ల విలువచేసే మాదక ద్రవ్యాలని 'వాసన' పట్టేశాయి.

మర్నాడు సుబ్బయ్య వెళ్లేసరికే సీను అక్కడ వున్నాడు.

ప్రక్కలో పాముని చూసినట్లయింది.

"ఏం తాతా లేటయిపోయినాది?" సీను నవ్వుతూ అడిగాడు.

స్నేహంలోని ఎగతాళి వేళాకోళమయితే, విరోధంలోని చమత్కారం కూడా అపహాస్యమవుతుంది. సీనుకి సమాధానం యివ్వలేదు సుబ్బయ్య. దుకాణం తెరిచి సీరియస్‌గా కూర్చున్నాడు. సీను సాహేబు కొట్లో కూర్చుని ఏవో కబుర్లు చెబుతున్నాడు. తన విరోధితో సాహేబు మాట్లాడ్డం సుబ్బయ్యకి కష్టంగానే వుంది. వీడూ వాడి పక్షమే .. రెండు వుండలు పెట్టేసరికి తిరిగిపోయాడు. 'సీ...సన్నాసి' అంటూ సుబ్బయ్య పళ్లు కొరికాడు సాహేబు చాలా దుర్మార్గుడిగా కనిపించాడు.

ఇంటర్వెల్ అయ్యాక సాహేబు వచ్చి సుబ్బయ్య దగ్గర కూర్చున్నాడు. అప్పటికే సీను వెళ్లిపోయాడు. "ఆ కుర్రాడికి ఎవరూ లేరుట సుబ్బయ్యా... ఏలూరు నుంచి వచ్చి ఇక్కడే వుంటున్నాడుట."

"ఎక్కడ సత్తే ఎవరిక్కావాలి?"

సాహేబు యింకా తను తెలుసుకున్న సీను వివరాలు చెబుతున్నాడు. సుబ్బయ్యకి వినాలనిపించలేదు. "నాకేం సెప్పకు..."

సాహేబు నొచ్చుకుంటూ వెళ్లిపోయాడు.

సుబ్బయ్య చాలా అశాంతిగా కూర్చున్నాడు. ఇంతలో మెరుపులాంటి ఆలోచన తట్టింది నెమ్మదిగా స్కూలు లోపలికి నడిచాడు. హెడ్‌మాష్టారు మేడదిగివస్తున్నారు. సుబ్బయ్య రెండు చేతులూ ఎత్తి నమస్కరించాడు.

"ఏం సుబ్బయ్యా......యిలా వచ్చావ్?"

కంగారు పడ్డాడు సుబ్బయ్య. అటు యిటు సాగదీసి చెప్పాడు చివరికి "శానా అన్యాయం జరిగిపోతున్నాది సామీ... ఆడు పడ్సోడు... నాలుగీధులు తిరుగుతాడు నానేం సెయ్యను. ఇస్కూలునే నమ్ముకుని ముద్ద తింటున్నా... ఆడొచ్చి పడగొట్టేసినాడు"

"నేను చెప్తాలే" హామీ యిచ్చారు తన గదిలోకి నడుస్తూ.

గేటు అవతల జరిగే విషయానికి తనేం చెయ్యగలడు? న్యాయం చెప్పడానికి తను సరిపోతాడా? అయినా సీనుని రావద్దని ఎలా చెప్పడం? హెడ్‌మాష్టారికేం తోచలేదు.

ఆయన హామీవల్ల సుబ్బయ్యకి ధైర్యం రాలేదు.

రెండు గంటల యింటర్వెల్‌లో సుబ్బయ్య కొత్త పథకం ఆలోచించాడు. అన్ని రేట్లు తగ్గించేశాడు. అందరికీ తెలిసేలా గట్టిగా అరిచాడు.


అమ్మకం సుమారుగా జరిగింది.


సీను వెళ్లే ముందు వచ్చి "రేట్లుతగ్గిస్తే నష్టపోయేది ఎవరో తెల్సా... నువ్వే ..నాకేం ఫరవాలేదు. రోజా పది ఎలాగూ సంపాదిత్తా నే సెప్పేది యినుకో!" అన్నాడు.

"నువ్వు ఎవడివిరా?" సుబ్బయ్యలో ముసలి పౌరుషం తొంగిచూసింది.

సీను ఏం కోపం తెచ్చుకోలేదు. సైకిలు స్టాండువేసి అరుగు ఎక్కాడు. "ఎందుకు తాతా నామీద కోపం... నేనూ బతుకు తెరువుకోసం యిదవుతున్నా. పొట్టకోసం

మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్న భాగం ఉంది





హనీబీ బ్రాందీ చవిచూడండి. ఒక్కసారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి

హనీ బీ బ్రాంది



మార్కెట్ చేయువారు
హెర్‌బర్ట్‌సన్స్ లిమిటెడ్

dCP/HBB/2 e Tel.

రాసిన ముత్యాలు
శ్రీ సోమసుందర్

ఇల్లు కట్టదలచినవాడు
చేవగల కలపా
ఇటుకరాయీ సున్నమూ వగైరా
సమకూర్చుకోవడం వివేకం
పూర్వకావ్య మహారణ్యాలలో
చేవగల వృక్షాలు బోలెడు!

పాటు సెయ్యద్దా?"

"ఈడ సెయ్యడానికి వీల్లేదు...ఇది నా త్తలం."

"పిల్లకాయల్ని నేనేం నీకాడకి ఎల్లద్దన్నానా ?"

"నా కనవసరం బే...... ఈడకి రాకు అంతే..."

"నా సరకంతా అయిపోయింది... నీది అమ్మిపెట్టమంటే చనంలో అమ్మతా... ఏవంటావ్?" సీను తాత కోపాన్ని మళ్లించటానికి ప్రక్కదారి తొక్కాడు.

"నీ వుప్కారం నాకేం వద్దు ఫో...... నానంత ఎదవను కాను."

సుబ్బయ్య రోజూలాగే దిగులుగా యింటికి చేరుకున్నాడు.

సీను ప్రతిరోజూ క్రమంతప్పకుండా వస్తున్నాడు. రోజుకో కొత్తరకం తెచ్చి వేడివేడిగా అమ్మేస్తున్నాడు. సుబ్బయ్య దుకాణం నిండుగా వుంటోంది. సీను తనని లెక్క చెయ్యకుండా రావడం, పూర్తిగా వోడించి వెయ్యడం చాలా బాధగా వుంది. దీనికిసాయం అమ్మకాలు లేక ఆర్థిక పరిస్థితి కూడా తల్లక్రిందులయిపోయింది. సుబ్బయ్యలో యిదివరకటి ఉత్సాహంలేదు.

"ఇప్పుడేటయిందీ... మనం ఆ ఎదవతో పేచీ దేనికి? ఏదో మరో యాపారం సేసుకుందాం... కట్టపడితే దేనికైనా లాభం వత్తాది..." సీతాలు ధైర్యం చెప్పింది.

"ఇసయం నీకు తెలియదే కూతురా?' తన బాధ ఆమెకి తెలియలేదని భావించాడు.

ఇంతలో షష్ఠి తీర్థం వచ్చింది. ఆ

సీతాలు నిర్ణయం

చుట్టుపక్కల పెద్ద తీర్థం జరుగుతుంది. సుబ్బయ్యకి కొత్త ఆలోచన వచ్చింది. తీర్థంలో దుకాణం వెయ్యడం.

"నువ్వు ఏం సేత్తావే? నేనూ వత్తాలే..." సీతాలు అన్నది.

సుబ్బయ్యకి కొండంత ధైర్యం వచ్చింది. రకరకాల తినుబండారాలతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశాడు. ఈ మధ్య వచ్చిన నష్టం తీర్థంద్వారా తీరిపోవాలని కలలుకన్నాడు.

సుబ్బయ్య ఆలయంలో వళ్లొచ్చి బయటికి వచ్చాడు. తీర్థం హడావిడిగా వుంది. ఎటు చూసినా జనం. రాచుకుంటూ పోతున్నారు. పిల్లల హడావిడి చెప్పేనక్కరలేదు. సుబ్బయ్య ప్రసాదం తింటూ తన దుకాణంకేసి నడుస్తున్నాడు. 'తప్పుకోండి' అని వెనకనుంచి మాట స్వరాన్ని బట్టి వెనక్కి చూసి దిమ్మెరపోయాడు.

సీను! పెద్ద పెట్టె మోసుకు వస్తున్నాడు. గళ్ల చొక్కా... నీలం నిక్కరూ! దూరాన్నుంచి రావటంవల్ల చెమటలు పట్టాయి.

సుబ్బయ్య నాలుగు అడుగుల్లో దుకాణం చేరుకున్నాడు సీతాలుతో చెప్పడానికి. కాని కొట్టు ఎక్కడా ఖాళీలేదు. జనం 'అవియ్యి... యివియ్యి' అంటున్నారు సీతాలుకి ఎక్కడా వూపిరి తిరగటంలేదు. సుబ్బయ్య తనుకూడా సాయం చేశాడు. జనం తగ్గాక చెప్పాడు.

"వాడు తగలడ్డాడేవ్?"

అప్పటికే సీను వచ్చి పూలకొట్ల ప్రక్కన రెండు తడికలు వేసి దుకాణం తయారు చేశాడు సుబ్బయ్య,'సీను' అంటూ చెయ్యెత్తి చూపించాడు. జనంలోనుంచి అస్పష్టంగా చూసింది సీతాలు. "వాడిపని సున్నేలే !" తండ్రికి ధైర్యంచెప్పింది.

మధ్యాన్నం రెండుగంట లయింది. తీర్థం కొస్త పలచబడింది. సీతాలు యింటి దగ్గర నుంచి తెచ్చిన కారీయర్ తీసి తండ్రిని భోంచేయమంది. సుబ్బయ్య దుకాణం వెనకాలకిపోయి కంగారుగా రెండు ముద్దలు తినేశాడు.సరుకులో ఎనిమిదివంతులు అమ్ముడయిపోయింది. వచ్చే లాభాల అంకెలు ఉత్సాహాన్నిస్తున్నాయి.

"తినేసిరావే పిల్లా ... నేకూర్చుంటా" చుట్ట వెలిగించి సుబ్బయ్య వచ్చాడు.

సీతాలు వెళ్ళగానే సీను వచ్చాడు. మనిషి వుత్సాహంగా లేడు. సుబ్బయ్యని అడిగి అగ్గిపెట్టె తీసుకుని బీడీ వెలిగించాడు.

"ఎన్నొందలు అమ్మినావురా?" సుబ్బయ్య ధీమాగా అడిగాడు.

"అంతా నష్టమేతాతా ... పదిరూపాయిలు అమ్మినా... ఇక్కడ పాలకోవా ఎవరూ తినరేమో ?" అది సుబ్బయ్యకి శుభవార్తలా తోచింది. "ఏపారాలంటే గేంబిలింగులు సీనూ !"

సీతాల వచ్చి మరో బల్లమీద కూర్చుంది. సీను పరాజయంవార్త సుబ్బయ్య మహోత్సాహంగా చెప్పాడు. వాడు తండ్రికి విరోధయినా, దిగాలుగా వున్న ముఖాన్ని చూసి ఆ భావాన్ని పెంచుకోలేక పోయింది.

"ఈ బుల్లి ఎవరు ?" సీను పరీక్షగా చూస్తూ అడిగాడు.

"నాకూతురు..."

యిలాంటి పడ్సమ్మాయి దుకాణంలో వుంటే పచ్చగడ్డికూడ అమ్ముడుపోతాది. ఇది తన పెతిబ అనుకుంటాడు సుబ్బయ్య. అయినా ఈపిల్ల తండ్రిలా లేదే...యిసురుగా బడాయిగా ఓమాటయినా చెప్పిందా ? లేదు. ఎందుకు సెబుతాది మంచమ్మాయి?

సీతాలుమీద మంచి అభిప్రాయం పెంచుకుని కదిలాడు సీను.

"కూడుతినలేదేటి నీర్సంగా వున్నావు ?" జాలిపడి అడిగింది సీతాలు.

వెళ్లబోయేవాడు వెనక్కితిరిగి, "సరుకు చేయడంలో అన్నం మర్చిపోయాను. అయినా నాకేంబాదలేదు ... నా లోజులు అన్నం లేకుండ వుంటా. ఇందాకానే రొట్టిముక్కొరిని టీత్రాగా. రాత్రిదాకా పెమాదంలేదు." అని నవ్వాడు.

వాడలా కూతురుతో పబ్లిగ్గా ఛలోక్తిగా మాట్లాడటం సుబ్బయ్యకి రుచించ లేదు "పోరా... దుకాణం వదిలి గంటయింది ... ఇలాగయితే ఏం అమ్ముతావ్ ?" కఠినంగా అన్నాడు

అయిదయ్యేసరికి సీతాలు సరుకునిండా అమ్మేసింది. సుబ్బయ్య సామానులు సర్దుతూ కళ్లుతిరిగి వెనక్కి పడిపోయాడు. సీతాలు నీళ్లు చల్లింది. అయినా సుబ్బయ్య లేవలేదు భయపడి "సీనూ...సీనూ..." అంటూ కేక వేసింది. సీను వచ్చాడు.

"ముసలాడు అయిరానుపడితే యిట్టాగే

ప్రపంచము యొక్క ప్రప్రథమ డెటర్జెంట్ ఉతికే బార్

సూపర్ 777



హెచ్చు తెల్లదనము, తక్కువ ఖర్చులో



సూపర్ 777 ఉతుకు ప్రపంచములో సరిక్రొత్తది!
ఇది క్రొత్త ఫార్ములా. దీనికి ఎక్కువ బట్టలను ఎక్కువ
తెల్లగా, ఎక్కువ శుభ్రముగా ఉతికే సామర్థ్యము
ఉన్నది—ఉప్పు నీళ్లలో కూడ! దీని ధర మామూలు
బార్ సబ్బుల కంటె తక్కువ కూడ!

ఒక క్రొత్త రకపు ఉతికే బార్‌ను వాడడము ప్రారంభించండి—సూపర్ 777 డెటర్జెంట్ ఉతికే బార్!

shilpi hpma 6A/73 TEL

వారఫలం

—మహేష్

31-10-1975 శుక్రవారంమొదలు
6-11-1975 గురువారం వరకు

మేషం :— వ్యాపారంలో సాటివారి పోటీ పెరుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఎవరితోను మాటపట్టింపులు తగవు.

వృషభం :— సాహసిక వ్యవహారాలు బాగుంటాయి నూతన విషయాలను తెల్సుకొంటారు. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. వారం ఆఖరులో ప్రయాణాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అలంకార వస్తువులుకొంటారు.

మిధునం:— మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగించగలదు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

కర్కాటకం:— మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ముస్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం :— మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కన్య :— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల సంభాషణలును జరుపగలరు. రావలసిన డబ్బు

సీతాలు నిర్ణయం

వుంటాది.'' అంటూ సీను కాసిని నీళ్లుకొట్టి బట్టలు వదులు చేశాడు. తన తువ్వాలుతో విసిరాడు.

సుబ్బయ్య కళ్లు తెరిచాడు.

''నడవలేడేమో! బండి తీస్కురానా ?'' సీతాలుని అడిగాడు.

సీతాలు తల ఆడించింది. ''అక్కర్లేదు'' అన్నాడు సుబ్బయ్య లేచి కూర్చుని.

''అదేటయ్యా ... అంతదూరం ఎట్టా నడుత్తావ్ ?''

''ఫరవాలేదేశ్...'' ఖరారుగా అన్నాడు. సీను తమతో యింటికి రావడం సుబ్బయ్యకి సుతారామూ యిష్టంలేదు.

ముఖం ఎరుపు చేసుకుని సీను కదిలాడు.

*　　*　　*

రోజూ స్కూలుదగ్గర సీను మామూలుగానే అమ్ముతున్నాడు. కాని పదిరోజులయినా సుబ్బయ్య కనిపించక పోవడం అతడికి బాధగానేవుంది. ఆరోగ్యం బాగాలేదా లేక కొత్త వ్యాపార మేదయినా చేస్తున్నాడా సీను తేల్చుకోలేకపోయాడు. అక్కడికి నలుగురయిదుగుర్ని అడిగాడు ఎవరూ సరిగ్గా చెప్పలేదు, ఇంతలో సంక్రాంతి సెలవులకి స్కూలు మూసివేశారు.

సీను ఆరోజు సినిమాహాలు దగ్గర వడలు, చేగోడీలు అమ్ముతున్నాడు. రిలీజ్ సినిమా కాబట్టి జనంబాగానే వున్నారు. సీను ఉత్సాహంగా అరుస్తూ తిరుగుతున్నాడు.

''సీనూ!''

సీను వెనక్కితిరిగాడు. సీతాలు వస్తున్నది. సీను ఆమెదగ్గిరికి నడిచాడు. తోటకూరకాడలా వాడిపోయింది ముఖం. ''అలావున్నావేం ?''

''దరమాసుపత్రి నాపేనం పీల్చివేత్తనాది. సీకటితోపోతే యిప్పుడు పారబోస్తున్నారు మందు...సీ...గోరం... ఒకకీదయలేదు. ఎదవ మద్సులు...''సీతాలు ఆవేశం వ్యక్తపరిచింది.

''ఎలావుంది తాతకి!''

''నేను సత్తున్నాను...'' సీతాలు నీర్సంగా ప్రక్కనున్న అరుగుమీద కూర్చుంది.

సీను ఏం ప్రశ్నించలేదు. ఎదురుగా వున్న హోటల్లోనుంచి నాలుగిడ్లీలు, టీ తీసుకు వచ్చాడు. సీతాలు వద్దన్నది. సీను వూర్కోలేదు. టిఫిన్ తిన్నాక సీతాలులో సత్తువ చేరుకున్నది.

''తాతకోసం పదిరోజులనుంచీ సూత్తున్నా ఏడా కనిపింసడే ... మీకొంప తెలీదు వద్దామంటే. సాయంత్రం వత్తాలే!'' అన్నాడు సీను.

సీతాలు లేచి నిలబడింది. మాటలతో కాలక్షేపంచేసి అతడి అమ్మకం పాడుచెయ్యదల్చుకోలేదు. ఇంటివివరాలుచెప్పి, ''ఎగేయకు... రా...'' అని చెప్పి నడిచింది.

సీను వచ్చేటప్పటికి సుబ్బయ్య మంచంమ్మీద పడివున్నాడు. కీళ్లవాతం. సీతాలు శక్తిమేరకి వైద్యం చేయిస్తోంది. అయినా సుబ్బయ్య కోలుకోవడంలేదు. నిలవసొమ్ము అంతా అయిపోయింది. సీతాలు తండ్రికోసం సరిగ్గా పనికిపోవడంలేదు.

''ఎలావుంది యాపారం ?'' సుబ్బయ్య నీర్సంగా అడిగాడు.

సీను మౌనంగా కూర్చున్నాడు. సుబ్బయ్యే తనరోగం గురించి చెబుతున్నాడు. సీతాలు కష్టపడిపోతూందన్నాడు. సంసారం ఈరోగం పేరుచెప్పి గుల్లయి పోతూందన్నాడు.

సీతాలు దిగులుగ గుమ్మంలో కూర్చుని వుంది.

''రేపు డాకటర్నితీసుకొత్తా.ఆయనసెయ్యి చాలమంచిది. ఏరోగమయినా చిటికలో తీసేత్తాడు తాతా!''

సుబ్బయ్య సంతోషించాడు. ఈ అనారోగ్యంవల్ల వ్యాపారమూ పడిపోయింది. ఇల్లు గడవటమూ కష్టంగా వుంది. సీను మిద విరోధం క్రమంగా తగ్గసాగింది.

''నీకెందుకులే కటీనం ?'' అంది సీతాలు.

సీను చిన్నగా నవ్వాడు. కాస్సేపు మౌనంగా కూర్చుని వెళ్లిపోయాడు.

మర్నాడుమధ్యాన్నం సీను వైద్యుష్ని కూడ తీసుకువచ్చాడు. అతడి పేరు రామస్వామి. సుబ్బయ్యని పరీక్షించి, సంచిలో నుంచి రెండు మందులు తీసిచ్చాడు.

''పదిరోజులీటిని మింగు ... నీ రోగం దెబ్బకి జెండా ఎత్తేస్తాది. కాని నువ్వు యిస్రాంతిగా వుండాలి. కట్టపడాలంటే సెరీరం వొప్పుకోదు. దాన్నిబట్టి పోవాల'' అంటూ ఉపన్యాసం యిచ్చాడు.

సీను రెండురూపాయల ఫీజు యిచ్చేశాడు.

''మళ్లీ ఓపాలువచ్చి చూడాల'' సీను బయటకి నడుస్తూ కోరాడు.

''అలాగే...'' సంత వైద్యుడు వెళ్లిపోయాడు.

నెలరోజుల్లో సుబ్బయ్య బాగా కోలుకున్నాడు. సీను రోజూవచ్చి చూసేవాడు. సీను ఆమె కళ్లకి గొప్పగా కనిపించాడు.

అందుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులుకొంటారు.

తుల :— మీ కార్యక్రమాల్లో వ్యతిరేకత యేర్పడుతుంది. వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో ఉద్యోగంలో గౌరవంబాగుంటుంది. మీ ఆలోచనలు ఫలించగలవు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాలోచనలు చేస్తారు.

వృశ్చికం — వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారంఆఖరులోఅన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు:— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభించగలవు. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం :— సంతోషకరమైన వార్తలను వింటారు. రావలసిన డబ్బు అందుతుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

కుంభం:— ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మీనం :— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో నూతన వ్యవహారాలు లాభించగలవు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు చికాకులుఏర్పడతాయి.

నాలుగురోజులుపాటు సీను రా లే దు. సుబ్బయ్య కంటే సీతాలే ఎక్కువ బాధ పడింది. కాలు కాలిన పిల్లిలా తిరిగింది. ఏపనీ తోచలేదు. ఆమె మనసు కూడ పరిపరివిధాలు పోయింది. సీను మామూలుగా తిరిగే ప్రదేశాలు చూసింది. కాని సీను కనిపించలేదు.

"రోగాన పడనేదుగందా!" కీడు శంకించింది మనస్సు.

ఆర్రాత్రి కాస్త పొద్దెక్కాక సీను వచ్చాడు. సుబ్బయ్య బయట పడుకుని మాలదాసరి పాటలు పాడుకుంటున్నాడు. సీతాలు అప్పుడే అన్నానికి కూర్చోబోతూ, స్వరంవిని రెండడుగులు వేసింది.

"సీనూ !"

"నేనే...యింకా కూడు తినలేదేంటి ?"

"నీకోసరం సూత్తన్నా"సీతాలు నవ్వింది.

"నేను తినలేదని ఎట్టా తెల్సు బుల్లీ!"

"లోపలకి నడు సెప్తా"

సీతాలుకి సీను రావడం చాల సంతోషంగావుంది. చేపల పులుసంతా అతడి కంచంలో వంచేసింది తెలియని మైకంలో! ఆమె కళ్లలోకి చూస్తున్న సీను యిది గమనించలేదు.

"ఎవరెసే ఆ మాట్లు ?" సుబ్బయ్య కేక పెట్టాడు.

"సీను...వన్నం బోంసేత్తన్నాడు..."

సుబ్బయ్య నెమ్మదిగా లోపలికి నడిచి వచ్చాడు. కర్రపెట్టె మీద కూర్చుని "ఏంట్రా బుల్లోడా సీతకన్నేశావ్ ?" అనడిగాడు ఆప్యాయంగా.

"కొంచెం పని తగిలినాది ... లైసుమీద తిరగడం లాభమే అయినా, ఆ సంపాదన రైటుకాదు. ఈయాల పదొత్తుంది. రేపు నాలుగే వత్తాది ? సెమ మామూ లే. అందుకే ఓవరుబిడ్జి కాడ చోటు చూసి హోటేలుకి పాక ఏయించాను. ముగ్గురం సేసుకున్నామంటే ఎంతయినా లాబం"

"ఓచోటు వుండి యాపారం సెయ్యడం చాల మంచిది.వంతెనకాడ మంచి టాఫిక్ వుంటుంది రేతిరికూడ లారీలు తిర్గుతాయి." ప్రోత్సాహంగా సుబ్బయ్య మాట్లాడాడు.

సీనుతో కల్సి పని చెయ్యడమంటే సీతాలుకి చాల ఆనందంగా వుంది. కళ్ల ముందు రక రకాల రంగు దృశ్యాలు కనిపించాయి.

"ఎప్పట్నుంచేటి ?" ఓరగా చూస్తూ అడిగింది.

"ఆదార్రం శాన మంచిదంట."

ఇంకా నాలుగురోజులు అనుకుంది సీతాలు.

* * *

ఓవర్ బ్రిడ్జి దగ్గర చిన్నవి పెద్దవి చాల హోటల్లె లేచాయి. తీరా దిగాక చాలా భయం వేసింది సీనుకి. ఇంతమందిని తట్టుకుని తను ఏం లాభంతీస్తాడు. అని కంగారు పడ్డాడు. గల్లాపెట్టె దగ్గర సుబ్బయ్యని తీసేసి సీతాలుని కూర్చోమన్నాడు. రోజల్లా కూర్చోవడం సుబ్బయ్యకీ బాధగా నేవుంది. తనకి విముక్తి రావడంతో సంతోషించాడు.

సీతాలు గల్లాపెట్టె దగ్గరకు రావడంతో అమ్మకాలు పెరిగాయి. రద్దీ ఎక్కువయింది. సీనుకి వూపిరి తిరగటంలేదు. పదార్థాలు రుచిగా లేకపోయినా సీతాలు అందం అందర్నీ లాక్కొస్తోంది. మొదట్లో సీతాలు. 'చూపులకి' చాల భయపడింది. సీను వున్నాడని ధైర్యం చెప్పుకుంది. క్రమంగా అలవాటయిపోయింది. తనూ మాట్లాడటం నేర్చుకుంది.

ఒకరోజున సీను బజారు నుంచి వస్తూ సీతాలుకి చీరె తెచ్చాడు. అదేం చీరో సీతాలుకి తెలియలేదు కాని ఖరీదైనదని తెలిసింది.

పావుగంటలో రాళ్ళగాజులూ, జిగ నీ గొలుసూ వేసుకుని కొత్త చీరతో ముస్తాబయింది. అద్దంలో పతిబింబాన్ని తనివితీరా చూసుకుంది. కాని ఆ చిన్నద్దం పూర్తి అందాన్ని చూపలేకపోయింది.

సాయంత్రం హోటలు పలుచగా వుంది. సీను పెరట్లో సిగరెట్ కాలుస్తూ కూర్చున్నాడు సీతాలు ఛంగున పరుగెత్తింది.

"ఎట్టావున్నా ?"

సీను తేరపార చూశాడు అందానికి ముగ్ధుడై.

"యారోయిన్ నాగున్నావ్ ?"

"అట్టా పోల్చక...సీ..."

సీను నవ్వాడు

"సినిమాకి పోదాం రా సీనూ !" సీతాలుకి రోజులా కాకుండా బయటకిపోయి కాలక్షేపం చేసిరావాలనుంది సీనుతో కల్సి.

"కావలే నువెల్లు ... హోటేలు కట్టేసిపోతే ఎట్టా ? యాపారం పడిపోదూ..."


"ఓరోజుకేటిలెద్దూ."

సీను ఆమెని ఒప్పించడానికి రక రకాలుగా చెప్పాడు. సీతాలు వినలేదు. సీను చెబుతున్న కారణాలు సమంజసంగా తోచలేదు. సీను అయిదురూపాయిలు తీసియిచ్చి : "రిచ్చామీద పోయిరా ?" అన్నాడు.

సీతాలు క్రోధంగా లోపలికి వెళ్లిపోయింది.

40సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు:
రే అండ్ కో రిజిస్టర్డు ఆసుపత్రి
గౌలిగూడ నయబస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైదరాబాద్-12.
ఆఫీస్ ఫోన్: 42870, ఇంటిఫోన్: 38544

ఉ చి త ము
మీ ఇంటి వద్దనే శక్తివంతమైన 4 బ్యాండ్ ఆల్ వరల్డ్ "టెలి - నేషనల్" ట్రాన్సిస్టరును నెలసరి వాయిదా రు. 5/-పై పొందండి. ధర రు. 150/- 2 యేండ్లు గ్యారంటీ. ప్రతి సెట్టుతో ఉచితమైన్సు. ఆర్డరు నేడే పంపండి.



LITZ AGENCIES (A.P.)
Post Box No. 1267,
Delhi-6.

డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశీ యంత్రములతో ప్రత్యేకచికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.
రావూస్ క్లినిక్
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

దైవ దర్శనం
అసలైనదైవరహస్యాలు తెలుసుకోకుండా రోజూ దైవపూజచేస్తే ఫలితం లేకపోగా, మానినరోజున కీడు కలుగుతుంది. దైవాన్ని పొందిన వారెందరో వారిప్రియ శిష్యులకు చెప్పిన అనేక దైవ రహస్యాలు, దైవదర్శిని పుస్తకంలో ఉన్నాయి. అవి తెలుసుకొని మీ భక్తిశ్రమలకు తగ్గ ఫలితాలతో మీబాధల విముక్తిపొందండి. మూర్తిరచన. ధర రూ 10/- పోస్టేజి రూ 2/- దేశసేవ, ఏలూరు-2 అంధ్రకు వ్రాస్తే మీకో పుస్తకం వి.పి. పోస్టులో వచ్చును.

సీతాలు నిర్ణయం

మంచంమీద పడ్డాకా కన్నీళ్లు ఆగలేదు. సీ...ఏమనిషి...ఓ సరదానేదు ... యాపారం ... యాపారం అంటాడు. ఈ డొక్కు డే సేత్తున్నాడు మరి.

సీతాలు బాధపడటం సీనుకి అదోలా వుంది. కాని ఏమీ చెయ్యలేకపోయాడు. రద్దీ టైంలో హోటల్ మూసివేస్తే వచ్చేజనం కూడ రారు. అందులోనూ ప్రక్కన చాలా హోటళ్లు వున్నాయి. నిలబడేదాకా జాగ్రత్తగా వుండక తప్పదు. పోనీ సుబ్బయ్యకి అప్పగించడానికి అతడికి శక్తిలేదు. ఎప్పుడూ నల్లమందు తింటూ పడుకుని వుంటాడు.

నెల రోజులు గడిచాయి.

సీను రెండువందలు నిల్వచెయ్యగలిగాడు. రాబోయేరోజులు మరింత మంచివని సీనుకి తోచాయి. ఇంకా ఏంచేస్తే హోటల్ పెద్దదవుతుందో ప్లాన్‌చేసి సుబ్బయ్యతో చెప్పాడో రోజున.

"బాగుందరబ్బి ... నాదోమాటవినికో!" సుబ్బయ్య మంచం మీద నుంచి లేచి కూర్చున్నాడు. ఆమాట చెప్పాలని చాల రోజుల నుంచి అనిపిస్తోంది.

"సెప్పు..."

"నా వయేసు అయిపోనాది. రునంగాబోల మనం కల్సుకున్నాం. మంచే జరుగుతున్నాది. సీతాలుకి నీకు మనువయిపోతే నాకేయిశారం లేదురా సీనూ...ఏవంటావ్ ?"

సీను ఏమంటాడు ? సీతాలు పెళ్లాం కావాలని అతడెన్నడో నిశ్చయించుకున్నాడు. కాని కాస్త కుదుటపడ్డాక చేసుకుందామని భావించాడు. సీతాలు కూడ తనంటే యిష్టపడుతున్నట్లే భావించాడు.

"అలాగే తాతా !"

సుబ్బయ్య దానితో వూరుకోలేదు. రోజుకి పదిసార్లు చెబుతున్నాడు. సీను యిక దాటివెయ్యలేక ముహూర్తం పెట్టించి తీసుకువచ్చాడు.

ఆరోజు బజారు అంతా బంద్ జరుగుతోంది దుకాణాలు మూసివున్నాయి. సీను వచ్చేసరికి సీతాలు సినిమా పత్రిక తిరగేస్తోంది. సుబ్బయ్య కూర్చునే కునికిపాట్లు పడుతున్నాడు.

"ఎల్లుండి రెడీగా వుండు పిల్లా !" సీను ఆమె ప్రక్కన కూర్చుంటూ అన్నాడు.

విషయం విని సుబ్బయ్య ఆనందించాడు. సీతాలు దిగులుపడింది. "అట్టాగా" అంది నిర్లిప్తంగా.

సీను యివేం గమనించలేదు. పెళ్లికి సంబంధించిన కబుర్లు సుబ్బయ్యతో చెబుతున్నాడు. సీతాలు అక్కడ్నుంచి లేచిపోయింది.

"సిగ్గు కాబోలు" అనుకున్నాడు సీను.

ఆరాత్రి సీతాలు నిద్రపోలేదు — ఆ విషయం ఎలాచెప్పాలో రిహార్సల్ వేసుకుంటోంది. వెంటనే చెప్పెయ్యడానికి నిర్ధారణ చేసుకుంది. కాని అంతలో ధైర్యం జారిపోయింది.

వరండాలో గాఢంగా నిద్రపోతున్నాడు సీను. దీపం వెలుగులో అమాయకమైన ముఖాన్ని చూస్తూ చాలసేపు కూర్చుంది సీతాలు. 'నాకిష్టంలేదు' అనుకుంటూ.

* * *

లారీ ఆగింది. సిగరెట్ పీలుస్తూ ముత్యాలు దిగాడు. గల్లాపెట్టి దగ్గర సీతాలు ఆలోచిస్తూ పడుకుంది. సీను సరుకులుకోసం బజారుకెళ్లాడు.

ముత్యాలు తట్టి 'వేసు' అన్నాడు. సీతాలు ఛంగున లేచి కూర్చుంది. ముత్యాలుని చూడగానే ఆమెకళ్లలో దీపాలు వెలిగై.

"ఏమి టలావున్నావ్?" ముత్యాలు ప్రక్క కుర్చీలో కూర్చున్నాడు.

"మా అయ్య పోయినాడు."

ముత్యాలు విచారం ప్రకటిస్తూ 'నేను వచ్చేసరికి బాగున్నాడే' అన్నాడు.

"ఆడుచావకపోతేనామనువై పోయేదిసీనుతో. పదిరోజులలో వత్తానని నెలకా రావడం?"

ముత్యాలు నల్లగా వుంటాడు. లావుగా వుంటాడు. లారీ డ్రయివరుగా ఆమెకి పరిచయమయాడు. అతని మాటల్లోని గారడీకి సీతాలు పరవశించిపోయింది. ఆమె సరదాలకి తగ్గట్టే ముత్యాలు మాట్లాడేవాడు. సీతాలుకి కొండెక్కినట్లయింది. సీనువల్ల గాయపడిన మనస్సు తేరుకుంది. సీను కేవలం ఒక యంత్రంగా కనిపించాడు. ఒక సరదా లేదు పాడూ లేదు. సీతాలు సినిమాలలోలాగ ప్రేమించుకుంటూ, పార్కులలో పరుగులు తీస్తూ జీవించాలని కన్న కలలు అతడివల్ల తీరవని నిర్ణయించుకుంది. యింతలో ముత్యాలు కనిపించాడు.

ముత్యాలు ఆమెని దగ్గరకు తీసుకున్నాడు. కళ్లలోకి వంగి చూస్తూ "సిటీ రూట్‌కి

మారిపోతున్నా సీతాలూ! అందుకే ఆలస్య మయింది. యిక ఏవూరు తిరగక్కర్లేదు'' చెప్పాడు.

"నిజమా!''

"నిజం.'' సీతాలుని ముద్దు పెట్టుకుని "త్వరగా తెములు మరి......'' అన్నాడు.

తూరీగలా ఎగిరి లోపలకి వెళ్ళింది. బట్టలు సంచీలో పెట్టుకుంది. ముత్యాలు తెచ్చిన చీర కట్టుకుంది. 'ఏమిటి ఆలశ్యం?' అంటూ ముత్యాలు లోపలికి వచ్చాడు. సీతాలు అద్దంలో మొహం చూసుకుంటోంది ముత్యాలు పూలదండని ఆమె కొప్పులో

ఆమె పళ్లకు శాశ్వతమైన ఆధారాన్నివ్వండి.



ప్రపంచ ఆరోగ్య సంస్థ జరిపిన పరిశోధనఫలితాలంగా స్కూలు పిల్లలలో 89% పిల్లలకు చిగుళ్ళ బాధవుందని తెలుస్తోంది. డాక్టరు జె. పి. గ్రీన్ బొంబాయిలో 811 మంది స్కూల్ పిల్లల పళ్ళు పరీక్షించగా, వారిలో 89% పిల్లలకు చిగుళ్ళ బాధవున్నట్లు తేలిందని, యునైటెడ్ నేషన్స్ యొక్క ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా తెలుస్తోంది. ఇదే విధంగా, కలకత్తాలో కూడా, 1424 మంది పిల్లలను పరీక్షించగా ఈ విషయం తిరిగి ధృవపడింది.

అందుచేత ఆమెకు, తన పళ్లను బ్రష్ చేసుకొనే సమయంలో, చిగుళ్ల మాలిష్‌కు ఫోర్‌హాన్స్ టూత్ పేస్టు ఉపయోగించడం నేర్పండి

పళ్ల, చిగుళ్ళ సంరక్షణ కోసం ప్రత్యేకంగా తయారుచేసారు.

మీ అమ్మాయి పాలపళ్లు ఊడిపోవడానికి ముందే, ఆమె పళ్ల, చిగుళ్ళ సంరక్షణకోసం, ఫోర్ హాన్స్ టూత్ పేస్టు ఉపయోగించడం నేర్పండి. ప్రతిరాత్రీ, ఉదయము ఫోర్ హాన్స్‌తో పళ్లను సంరక్షణచేసుకొంటే, ఆమె పళ్లు ఆరోగ్యకరమైన చిగుళ్ళ దిట్టమైన పునాదుల పై లేస్తాయి. గుర్తుంది కదూ, ఫోర్ హాన్స్ టూత్ పేస్టులో గల ఒక ప్రత్యేక 'ఏస్ట్రింజెంట్' పదార్థము, చిగుళ్ళకు గుణకారియని. తరచు అమ్మాయిని, దంతవైద్యుని దగ్గరకు తీసుకెళ్లడం మరచి పోకండి.

ఫోర్ హాన్స్ కుటుంబమంతటికీ మంచిది.

ఉచితం! "పళ్ళ మరియు చిగుళ్ళ సంరక్షణ" అనే పేరుగల పుస్తకం. దయవుంచి పోస్టు ఖర్చులకోసం 25 పైసల స్టాంపుతో ఈ క్రింది చిరునామాకు వ్రాయండి. ఫోర్ హాన్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో డిపార్టుమెంట్ P 100 పోస్టు బ్యాగ్ నెం. 1146, బొంబాయి 400 020 ఏ భాషలో కావాలో వ్రాయండి.



ఫోర్‌హాన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

154-203 TL

సీతాలు నిర్ణయం

పెట్నాడు.

"సీతా..." సరుకులతో సీను అరుస్తూ లోపలికి వచ్చాడు. యిద్దర్నీ చూసి విస్తుపోయాడు. సీతాలు రవ్వంత బెదిరినా, సర్దుకుని సంబాళించుకుని, 'ముత్యాలుని మనువు చేసుకుంటా' అని చెప్పి ముందుకు నడిచింది. ముత్యాలు వెంటపడ్డాడు.

సీను భారంగా గుమ్మంలో నిలబడిపోయాడు.


సీతాలు తిరస్కారం, కొట్టిన దెబ్బ సవాల్ చేస్తోంది.

లారీ కదిలింది సీతాలు గలగల నవ్వింది. ముత్యాలు పరవశించిపోయాడు. వెనక్కి తిరిగి చూశాడు.

సల్లబడిన సీను కనిపించాడు. లారీ రోడ్డు ఎక్కింది.

సైనిక సమాచార్


రక్షణదళాల సచిత్ర వారపత్రిక సైనిక సమాచార్ 1975 వార్షిక సంచిక మా కార్యాలయం చేరింది. మధ్య మధ్య ఎన్నో రంగులతో నున్నని అందమైన బొమ్మలు ఫోటోలుగల ఈ సంచికలో 138 పుటలున్నాయి. పురోగామి దేశం మహిళా శక్తి, స్వతంత్ర రక్షకులు రసమయిలోకం, కదంబం అనే విభాగాల క్రింద వ్యాసాలు, గేయాలు



అవీ ఇవీ అన్నీ

అన్నీ వోర్పుతో నేర్పుతో కూర్చిన సంచికి వెల రెండు రూపాయలు. దీన్ని యింత చక్కగా చేసిన ప్రధాన సంపాదకుడు పి. సి. రాయ్, సంపాదకుడు డా. ఎస్. ఎస్. శశి, ఉప సంపాదకుడు గంటి శ్రీనివాస రావులు అభినందనీయులు. ప్రతులకు సైనిక సమాచార్, తెలుగు, ఎల్–1 బ్లాక్, జార్జ్ రోడ్, న్యూఢిల్లీ 1.

సుమట్సూ బొమ్మల 'కిట్'



సుమట్సూ "హంటర్—ఎం—42" మినీ టాంకు

చిన్న పిల్లలలో నిర్మాణాత్మకమైన శక్తిని పెంపొందించడానికి ఆటవస్తువులు ఎంతో తోడ్పడతాయి. ఈ సూత్రం మీదనే బెంగుళూరులోని సుమన్ సుగియమా ప్లాస్టిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ సంస్థ ఆట బొమ్మల కిట్‌లను తయారు చేస్తున్నది.

బొమ్మ విడిభాగాలు, వాటన్నిటినీ కూర్చిబొమ్మని ఎలా తయారు చేయాలో వివరించే సూచనలు ఈ కిట్‌లో ఉంటాయి. కిట్‌లోని విడిభాగాలన్నిటినీ అతికించి తయారు చేసిన బొమ్మ నిజజీవితంలో మనం చూసే వస్తువులానే ఉండటం సుమట్సూ ప్రత్యేకత. 8—14 మధ్య వయసు పిల్లలతో సూచనల మేరకు వస్తువుని రూపొందించే శక్తిని పెంపొందించడానికిది తోడ్పడుతుంది.

హంటర్ ఎం—42" కిట్‌లోని విడిభాగాలన్నీ కలిపి తయారు చేసిన బొమ్మటాంకు నిజంగా అమెరికా సైన్యంలోని హంటర్—ఎం—42 టాంకుని ముమ్మూర్తులా పోలి అందులో సరిగ్గా 60 వంతు ఉంటుంది. అలాగే అన్ని మినీటాంకులూ ఉంటాయి.

ఈ సంవత్సరాంతంలోగా మోటారు అమర్చిన మినీటాంకులను, రేసుకార్లని ఉత్పత్తి చేస్తుందీసంస్థ. బొంబాయిలోని దే బ్రదర్స్ అండ్ అసోసియేట్స్ వారు ఈ సంస్థకి సంబంధించిన స్వదేశీ, విదేశీ వ్యాపారాన్ని, ఉత్పత్తి, అభివృద్ధి కార్యక్రమాలని నిర్వహిస్తున్నారు.

చర్య

శ్రీ కె. శివారెడ్డి రచించిన కవితా సంపుటి "చర్య" మా కార్యాలయం చేరింది. 96 పేజీలు వెల మూడు రూపాయలు. ప్రతులకు నవయుగ బుక్‌హవుస్ సుల్తాన్‌బజార్ (చౌరస్తా), హైదరాబాద్ — 500 001కి వ్రాయాలి. ●

దీపావళి పండుగ సందర్భముగా ప్రత్యేక రిబేటు

5-10-75 నుండి **3-11-75** వరకు **15% + 5%** రిబేటు ఇవ్వబడును

స్త్రీల సౌందర్యాభివృద్ధికి వలయు అసలైన వెండి జరీతో తయారైన కంచి పట్టుచీరలు, లంగాలు, చోళీలు

కంచి ధరలకే విజయవాడ బ్రాంచిలో లభించును.

ఆదివారములు, పండుగ రోజులలో కూడా షాపు తెరచియుండును.

కంచి కామాక్షమ్మ
పట్టు చేనేత కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్,

హెడ్డాఫీసు: కంచి, 168-ఏ, గాంధీరోడ్డు.

బ్రాంచి: మసీదువీధి, ఏలూరురోడ్డు, (పోకోవిజన్ ప్రక్కవీధి) విజయవాడ-2.

" 27, 2వ, అగ్రహారం, సేలం-1.

కె. ఎస్. పార్థసారథి,
అధ్యక్షులు.

టి. ఇ. జ్ఞానసుందరం, బి. ఏ.,
కార్యదర్శి.

ఫాల్గుణి డైరీ

చేటుతెచ్చే టి. వి.

టెలివిజన్ ఎక్కువగాచూస్తే కళ్ళు గాక, మెదడు కూడా దెబ్బ తింటుందని, టెలివిజను తెగ చూసేవాడు బ్రహ్మాండమానంగా మారిపోతాడని అది ఒక వ్యసనమై, ఆ మనిషిని ఒంటరిగా చేసి వేస్తుందని, మెదడును నాశనం చేసేస్తుందని, అమెరికా, కెనడా, బ్రిటను, యూరప్ దేశాలకు చెందిన శాస్త్రజ్ఞులలో ఒక పదముగ్గురు ఏక కంఠంతో అనడమే గాక, 213 పేజీల పుస్తకం తయారు చేశారట— ఏమ్టో!! విజ్ఞాన శాస్త్రంలో వో భాగం ఏవేవో కనిపెట్టడం— మరో భాగం యిదంతా హాని కరమని కనిపెట్టడం— బోతార్ ప్రోగ్రెసింగ్వెల్!!

బ్రతుకే రోగాలపుట్ట

రక్తపుపోటుకు ఉప్పు తినడానికి సంబంధం వుందని సోవియట్ శాస్త్రజ్ఞులు కనుగొన్నారట. ఆలనాడు మానవుడు రోజుకు ఒక్క గ్రాము సాదా రణ లవణము (సోడియం క్లోరైడుట) తినే వాడని, యిప్పుడు రాను రాను రోజుకు కనీ సం యిరవై గ్రాములైనా తింటున్నారని కూడా వారన్నారట. అంతేగాక, ఒక్క గ్రామ ఉప్పు తింటే దానితో కొంత నీరు కూడా తీస



దృష్టి లోపమా?

వికృతమైన కళ్ళజోడు లేకుండ మంచి చూపు పొందుటకు కాన్‌టాక్ట్ లెన్సులు లేక మెత్తని లెన్సులు అత్యాధునికమైన దిగుమతి చేసుకొన్న పరికరములతో అమర్చు నిపుణులు :

డా. ఆర్. శ్రీనివాసాచార్యులు సంప్రదించండి.

కాన్‌టాక్ట్ లెన్స్ క్లినిక్,

శ్రీనివాస్ అండ్ కో., 7—36—15, మెయిన్ రోడ్, తెనాలి-1.

తేడా గమనించండి
ఫోన్ : **379**



అమృతాంజనం

తలనొప్పి, జలుబు, ఇతర బాధలను నిరపాయంగా చప్పున పోగొడుతుంది

జలుబులు, వళ్లనొప్పి, కండరాల నొప్పి, బెణుకులు, తలనొప్పి—చప్పున తగ్గాలంటే అమృతాంజనం వాడండి. బాధగా వున్నచోట అమృతాంజనం రాయండి. తక్షణం బాధ మాయమవుతుంది. అమృతాంజనం చిన్న సీసాలలోనూ, ఆదాచేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకే లభించే చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. అమృతాంజన్ లిమిటెడ్

AM/7570

గెలుపు నాదే

(32వ పేజీ తరువాయి)

అందుతుందనుకుంటాను. ఇందుకే అంటాను నేను మన పోస్టల్ డిపార్ట్‌మెంట్ వాళ్ళ మీద నా కంత సదభిప్రాయం లేదని. పోతే నేను క్షేమంగానే ఉన్నాను. అనుకున్న దానికంటే త్వరగానే అందర్తో కలిసిపోగలిగాను.

ప్రొద్దున్నే లేచి కాఫీలు కలిపే డ్యూటీ కోరి నా అంతట నేనే తీసుకున్నాను. ఎందుకో తెలుసా ? మొదటిది, ఇక్కడ పని వాళ్లకి కూడా ఆరున్నరకి ముందర లేచే అలవాటు లేదు కాబట్టి. నీరజా, రవీ చిన్నన్నయ్యని మించి పోయారు నిద్రలో. ఎనిమిదిన్నరకి గానీ వాళ్లకి తెల్లారదు. నాకు ఐదింటికి లేచి లేవగానే కాఫీ ఉండాలని నీకు తెలుసుగా! రెండో కారణం — రాజయ్య కలిపిన కాఫీ 'ఇది కాఫీయా, లేక కషాయమా !' అనిపించేట్లు ఉండటమే. నేను మొదటిరోజు కలిపిన కాఫీని 'ఇంత మంచి కాఫీ తాగి ఎన్ని రోజు లయింది ?!' అంటూ మాధవరావుగారూ, రవీ, నీరజా అపురూపంగా త్రాగుతూంటే నిజంగా నవ్వొచ్చింది నాకు. అప్పుడప్పుడూ నీరజతో షెటిల్ ఆడటం, సినిమాలు చూడటంతో బాగానే కాలక్షేపం అవుతోంది. అక్కడంతా కులాసా అనుకుంటాను. ఉత్తరం వ్రాయి. ఉండనా మరి ?

ఇట్లు
సుజా !"

ఉత్తరం కవర్లో పెట్టి అతికించి పోస్టు చేయటానికి బయల్దేరాను. నీరజ ఇంకా యూనివర్శిటీ నుండి ఇంటికి రాలేదు. రవి సరేసరి. అతనెప్పుడొస్తాడో అతనికే తెలియదు. నే నొచ్చిన ఈ వారం రోజుల్లోనూ అతని కోసం మాలగానీ, మరెవరుగానీ రాలేదు. బహుశా మాధవరావుగారికీ, నీరజకీ ఇష్టం ఉండదని రానివ్వటంలేదు కాబోలు. అది నాకూ ఓ విధంగా సంతోషంగానే ఉంది. ఎప్పుడో సమసిపోయి చేదు గుర్తుగా మిగిలిపోయిన మా పరిచయాన్ని తిరిగి పెంపొందించు కోటం నా కిష్టంలేదు.

(ఇంకా ఉంది)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street. Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

కోటం అనివార్యమవుతుందని, దీనివలన ఎక్కువ ఉప్పును విసర్జింపజేసే చర్యలో రక్తం ఎక్కువగా చర్య తీసుకునేటట్లు కిడ్నీలు చేస్తాయని, యీ రక్తపు చర్య వలననే రక్తపుపోటు ఎక్కువవడం సంభవించుతోందని, దీనివలన అల్సరులు, అతి మూత్ర వ్యాధి, రక్తనాళాలు బిరుసెక్కిపోవడాలు శ్వాసకు సంబంధించిన యితర జబ్బులూ వస్తున్నాయని కూడా వారు అన్నారట. అసలీ శాస్త్రజ్ఞులంతా చేరి మనిషి భూమిమీద పుట్టడమే యిన్ని రోగాలకు, చావులకూ కారణం అనేస్తే పోలా!! సింపిల్ అండ్ స్ట్రెయిట్ పాయింట్!

ఇంద్రజాలం

ట్రివాండ్రమునకు కిలో మీటర్ల దూరంలో వున్న పుజక్కల్ అనే వూరిలో డాక్టర్ కాసినో అనే ఇంద్రజాలికుడు వేలాది ప్రజలను తన ఇంద్రజాల విద్యలతో వుర్రూతలూగించేస్తూ, అందులో ఒక భాగంగా వో చిన్న అద్భుతం ప్రదర్శించాడట. ఆయన చేతికి సబ్‌ఇనస్పెక్టరు వేలాది ప్రజలు చూస్తుండగా సంకెళ్ళు వేశారట. ఆనక వో పెద్ద పెట్టెలో ఆయనను పడుకోపెట్టి ఆ పెట్టెకు ఆరు తాళాలు, సీళ్ళు వేశారట జిల్లా మేజిస్ట్రేటుగారు. ఆనక అందరూ చూస్తుండగా ఆ పెట్టెను నీళ్ల మడుగులో ముంచేశారట. పెట్టెను పుజక్కల్‌నుంచి చాలా దూరం మోసుకు వచ్చి నీళ్ళలో ముంచేశారట. తీరా ముంచిన మూడో క్షణంలో పుజక్కల్‌నుంచి అద్భుతమైన వార్త పోలీసు వైర్లెస్‌లోంచి వచ్చిందట. డాక్టర్ కాసినో నెహ్రూ మండపంలో వున్నారట. అక్కడ నుంచి ఆయన పోలీసు బందోబస్తుతో యిరవై నిముషాల కాలంలో తను ఇంద్రజాలం చేస్తున్న స్థలానికి వచ్చారట. నీళ్ళలోంచి ఆ పెట్టె తీసి చూస్తే పెట్టెలో సంకెళ్ళు మాత్రం ఒంటరిగా పడివున్నాయట. నమ్మకపోతే మానండి.

పొగాకు రాక్షసి

ధూమపానం ఎక్కువ చేయడం వల్ల మనిషి నిర్వీర్యుడు అవుతాడని, అతడు లైంగిక సంబంధ సుఖాన్ని యివ్వలేనివాడవుతాడని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు సంబంధించిన డాక్టర్ బి. ఎం. ఎవ్రోల్ గారన్నారట. ఈయన కాన్సరు రోగాన్ని నిశితంగా పరిశీలించి పొగాకును ''రాక్షసి''గా వర్ణించారట. ధూమపానం మానెయ్యడానికి వో పది చిట్కాలు చెప్తూ, తత్సంబంధమైన వన్నీ (అనగా సిగరెట్టు పెట్టె, అగ్గిపెట్టె, పైపు, సిగరెట్టు హోల్డరు వంటివి) పారేసి, కనుపించిన ప్రతి స్నేహితునితో తాను పొగత్రాగడం డాక్టరు హెచ్చరిక వల్ల మానేసినట్లు ప్రకటిస్తూ పోతే చివరికి స్నేహితులు సిగరెట్టు యివ్వడం మానేస్తారని సూచించారట. అసలిప్పుడు సిగరెట్టు ఆఫర్ చేసే స్నేహితులెందరు! ●






దాసరి నారాయణ రావు
బి. రామతారకం సమర్పించు
శ్రీ లక్ష్మీ నరసింహా ఫిలిమ్స్
స్వర్గం
నిర్మాతలు
పి.యస్. భాస్కరరావు
HARAKARAMA.